Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

అనంతపురము ANATHAPURAMU
సంపుటి : 03 | సంచిక : 228 | శనివారం | ఏప్రిల్ 4, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 03 | Issue No : 228 | Saturday | 4 APRIL 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# పడగవిప్పిన మాఫియా

- ఆర్థిక రాజధానిలో అనేక మోసాలు..
- చెట్టు పేరు చెప్పి కాయలమ్మిన చందాన
- భూమి ఒకటి అగ్రిమెంట్ ఇంకొకటి..
- అమాయక మహిళలే టార్గెట్..
- లాభాల ఆశ చూపి అప్పనంగా దోచుకోవడం..
- అడిగితే అన్యాయపు పనులకు పాల్పడటం..
- భక్తి పేరుతో ఒకడు... సారా బుడ్డి పేరుతో ఇంకొకడు..
- ముగ్గురు మొనగాళ్ళు..మోసగాల్లు
- చట్టాన్ని చుట్టం చేసుకుని... ధర్మాన్ని అధర్మం చేస్తూ...
- అబల సొమ్మును అప్పనంగా దోచేసి..
- ఏడాదిన్నెర్ర నిరీక్షణ తరువాత..
- భూ మాయపై పోలీసులను ఆశ్రయించిన బాధితులు..
- కేసు నమోదుతో నకిలీ అగ్రిమెంట్స్ బట్టబయలు..
- దువ్వాడ పోలీసు స్టేషన్ పరిధిలో బోలెడు భూ దందాలు..
- కోట్లల్లో ఆశ చూపడం..లక్షల్లో దోపిడీ..
- విశాఖ భూ మాఫియా పై ఉక్కుపాదం మోపేదెన్నడూ..

(రామమోహన్ రెడ్డి)

తమ రక్తాన్ని చెమట చుక్కగా మార్చి రూపాయి రూపాయి కూడబెట్టి ఏదయిన పెట్టుబడి పెడితే ఆరూపాయికి మరో రూపాయి తోడై తమ జీవితాలలో ఎంతో కొంత వెలుగులు వస్తాయన్న పేదవారి ఆశ అన్న బలహీనత బడా మోసగాళ్లకు వరం గా మారుతుందని చెప్పడం లో పెద్దగా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదని స్పష్టం అవుతోంది. ధనం మూలం ఇదం జగత్" అంటే "ఈ ప్రపంచానికి ధనమే మూలం" అని అర్థం. ఆధునిక కాలంలో, మనుగడకు, గౌరవానికి, మరియు సకల కార్యాల సాధనకు ధనం ఇంధనం లాంటిదని, డబ్బు లేని జీవితం అత్యంత దయనీయంగా ఉంటుందని ఈ నానుడి తెలియజేస్తుంది. ఈ భౌతిక ప్రపంచంలో సంతోషం, బంధుత్వాలు, మరియు వస్తుసామగ్రి ధనంపైనే ఆధారపడి ఉన్నాయని చాలామంది భావించడం పరిపాటిగా మారింది.

ఇలా ఎందుకు అనాల్సి వస్తుందని అంటే దేశంలోనే అత్యుత్తమ నగరాలలో ఒకటిగా పేరుగాంచిన ఏపీ ఆర్థిక రాజధాని విశాఖలో భూమాఫియా పడగ విప్పిపేదవారి కోరిక,ఆశను అడ్డుపెట్టుకుని అప్పనంగా దోచుకుని ఒక నిరుపేద రాలిని ఈ సమాజం సిగ్గుతో తలదించుకునేలా చేసి ఎవరికి చెప్పుకోలేని విదంగా చేసి ఏడాదిన్నర్రా కాలం పాటు న్యాయం కోసం ఖాకీల చుట్టూ కాళ్ళు అరిగి పోయేలా తిరిగితే చివరికి ఆమె జీవితంలో జరిగిన అత్యంత దురదృష్టకర సంఘటన ఆనవాళ్లకు అడ్రెస్ లేని విధంగా విధి ఆమె జీవితం తో ఆడుకుంటున్న తీరు చూస్తే ఇదేనా నవ భారత నిర్మాణం అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే...**

గ్రేటర్ విశాఖ పరిధిలో పెదగంట్యాడ మండలం అప్పికొండ గ్రామ సరిహద్దుల్లో ని సర్వే నెంబర్

2 లో






## తెలంగాణ రైజింగ్లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి

- సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ :

తెలంగాణ రైజింగ్లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. హైదరాబాద్లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్టైల్స్ కాన్ఫరెన్స్ లో సిఎం మాట్లాడుతూ ... ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్కు గొప్ప చరిత్ర ఉందన్నారు. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోందని చెప్పారు.

- మిగతా 2లో..



## వైసిపి నేత పేర్ని నాని పై కేసు నమోదు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :

వైసిపి నేత పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం మచిలీపట్నంలోని కొబ్బరితోట ప్రాంతంలో శ్రీపతి వెంకటాచలం అనే వ్యక్తి అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టిన విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై స్పందించిన అధికారులు ఆ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు.

- మిగతా 2లో..



## రాజధాని విషయంలో వైసీపీది స్పష్టమైన వైఖరి

- చంద్రబాబుకు రాజధాని పూర్తి చేయాలన్న ఉద్దేశ్యమే లేదు,
- వైఎస్సార్సీపీ కీలక నేతలతో సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి :

వైఎస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ రీజనల్ కోఆర్డి నేట ర్లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియో జకవర్గ సమన్వయకర్తలు మరియు ముఖ్య నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు.

- మిగతా 2లో..

## కువైట్ ఆయిల్ శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడి



కువైట్ సిటీ : జాతీయ ఆయిల్ శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ (కెయుఎన్ఎ) శుక్రవారం పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. నేటి ఉదయం మినా అల్-అహ్మదీ రిఫైనరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పోరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది.

2 లో

# జగన్ ది మావిగన్

### ప్రజలే అమోదించే పరిస్థితి కనిపిస్తోంది

- చంద్రబాబుకు డిక్షనరీలో కనిపించడం లేదట
- ఉడా, గుడా, తుడాలు కనిపిస్తున్నాయా ?
- అమరావతి ఇప్పట్లో పూర్తయ్యేది కాదు
- ఇదే మాట ఇవాళ చంద్రబాబు చెప్పారు
- అందుకే ఏడు భవనాలతో సరిపెట్టే ప్రయత్నం
- మరి నవ నగరాలు ఏమయ్యాయో చెప్పాలి
- మావిగన్ తో బాబు, లోకేష్ కు భయం పట్టుకుంది
- ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకే ట్రోలింగ్స్
- ట్రోలింగ్స్ కు వైఎస్సార్సీపీ భయపడదు
- అమరావతిలో పెట్టుబడులు వృథా ప్రయాసే
- మాజీమంత్రి అంబటి రాంబాబు



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి :

అంతులేని కథలా సాగుతున్న అమరావతిని పూర్తి చేయలేనని చంద్రబాబే ఇవాళ ప్రెస్ మీట్ లో అంగీకరించారని, ప్రత్యామ్నాయంగా జగన్మోహన్ రెడ్డి చెప్పిన మావిగన్ ఆలోచనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మంత్రం అవుతుందని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు స్పష్టం చేశారు.అమరావతి కోసం రాష్ట్రాన్ని దివాళా తీయించడం మానుకోవాలని చంద్రబాబుకు ఆయన హితవు పలికారు.

అమరావతికి 2 లక్షల కోట్లు ఖర్చుపెట్టినా పూర్తి కాదని, దానికి బదులు కేవలం 20 వేల కోట్లతో పూర్తయ్యే మావిగన్ ఆలోచనే సరైనదని అంబటి రాంబాబు తెలిపారు. దీనిపై ప్రజలు కూడా ఆమోదించే పరిస్థితికి వస్తున్నారని అన్నారు. ఇది తట్టుకోలేకే ఎల్లో మీడియా, పసుపు పార్టీలు ట్రోలింగ్స్ నడుపుతున్నాయని, త్వరలోనే అవన్నీ పటాపంచలు అవుతాయన్నారు.

2 పేజీలో..

# వారు నాశనం కోరుకున్నారు..

- మేం శాసనం చేసి చూపించాం
- వారిది విధ్వంసం.. మా విధానం మంచి చేయడం..
- దేశమంతా మద్దతిస్తే వైసీపీ ఒక్కటే వ్యతిరేకించింది
- పార్లమెంటులో చేసిన చట్టాన్నీ గౌరవించరా?
- వైసీపీకి రాష్ట్ర ప్రజలు, వారి ప్రయోజనాలంటే లెక్కలేదు
- ఇక అమరావతిని ఎవరూ మార్చలేరు,కదల్చలేరు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ఒక్క వైసీపీ మినహా దేశంలోని అన్ని పార్టీలు ఏపీ రాజధాని అమరావతికి అండగా నిలిచాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో అన్ని రాజకీయ పార్టీలూ, ఎంపీలు అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లుపై మద్దతు పలికితే ఒక్క వైసీపీ ఎంపీలు మాత్రమే వ్యతిరేకించి వాకౌట్ చేశారని వ్యాఖ్యానించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావం, రాజధాని ఏర్పాటు, అమరావతి ఎంపిక, వైసీపీ కుట్రలు, రాజధాని రైతుల ఉద్యమం, అసెంబ్లీ, మండలిలో జరిగిన పరిణామాలు, న్యాయ పోరాటం, రాజధాని పునర్నిర్మాణం వంటి అంశాలను సీఎం వివరించారు.



వివరాలు 2లో..

## మారిన వాతావరణం రాష్ట్రంలో వానలు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాబోయే మూడు గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అత్యవసర హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉండనుందని, ఆయా జిల్లాల యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమైంది.వర్షంతో పాటు గంటకు 40 నుండి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

- మిగతా 2లో..

ప్రజాభూమి

శనివారం, ఏప్రిల్ 4, 2026


## రాజధాని విషయంలో వైసీపీది

# స్పష్టమైన వైఖరి

ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ, పార్టీ వ్యవస్థాపక అంశాలు, ప్రజా సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ' రాజధాని విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీది స్పష్టమైన వైఖరి, చంద్రబాబుకు రాజధాని పూర్తి చేయాలన్న ఉద్దేశమే లేదు, ఆ పేరుతో శాశ్వతంగా ఎలా దోచుకోవాలన్నదే ఆయన ప్లాన్. మనం గతంలో విశాఖను గ్రోత్ కారిడార్‌గా అనుకు న్నాం, అమరావతిని గుదిబండలా మార్చే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారు, జగన్ చెప్పినట్లు మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు రియల్ క్యాపిటల్ గా గ్రోత్ కారిడార్‌గా మెగా సిటీగా మారుతుంది. ఆర్గానిక్ గ్రోత్ ఉంటుంది. ఇది మంచి ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. రాయ్‌పూర్, నోయిడాలు ఎన్ని ఏళ్ళయినా ప్రజా రాజధానిగా లేవు, చంద్రబాబు అమరావతి కోసం చేస్తున్న అప్పు ఎప్పటికి తీరుతుందో తెలీదు, కానీ జగన్ గారు ప్రతిపాదిస్తున్న ప్లాన్ బి అమరావతిలో పదో వంతు ఖర్చు పెడితే చక్కటి రాజధాని సిద్దమవుతోంది, అంతేకాదు అందులో కొంత డబ్బుతో రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో ప్రాజెక్టులు పూర్తిచేయవచ్చు, ఇదంతా జగన్ ఆలోచిస్తుంటే దానిని పక్కదోవ పట్టించడానికి నిన్నంతా టీడీపీ నాయకులు డ్రామాలు నడిపారు. పార్లమెంట్‌లో, ఉద్దండరాయునిపాలెంలో మట్టి కుప్పవద్ద దండాలు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారు. పార్లమెంట్‌లో వైఎస్సార్‌సీపీ ఎంపీలు చక్కగా మాట్లాడి రాష్ట్రం గురించి, రాజధాని గురించి చెప్పారు, జగన్ చెప్పిన ప్రతి మాట గ్రామగ్రామానికి వెళ్ళాలి, రాజధాని పేరుతో చంద్రబాబు చేస్తున్న అప్పులు అంతులేకుండా పోయాయి, ఇక దానికి వడ్డీల సంగతి సరేసరి, కానీ జగన్ ఏది సాధ్యం, ఏది అసాధ్యం అనేది వివరించారు. ఆచరణాత్మకంగా మనం చేయగలిగేది జగన్ స్పష్టంగా చెప్పారు, చంద్రబాబు మాత్రం వేల ఎకరాల భూసమీకరణ, భూసేకరణలపై ప్రజల్లో చర్చ జరగాలి. రాజధాని పేరుతో చంద్రబాబు దింపుతున్న ఊబిలో దిగకుండా ప్లాన్ బి పేరుతో జగన్ గారు చెప్పిన ప్రణాళికపై విస్తృతంగా ప్రజల్లో చర్చ జరగాలి. ఈరోజు కూడా అమరావతి నిరంతర ప్రక్రియ అంటున్నారు చంద్రబాబు, అంటే దానిని కామధేనువులా దోచుకోవాలన్నదే అతని ప్లాన్, ఈ విషయంలో అన్ని ప్రాంతాల ప్రజల మధ్య చర్చ జరగాలి. పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా ఉన్న బి.ఆర్. నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన ఉపయోగిస్తున్న భాష తిరుమల పవిత్రతను రోజురోజుకీ దిగజార్చుతున్నాయి. ఈ అంశంపై చంద్రబాబు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, ఏమి లేనట్లుగా వ్యవహరిస్తూ తిరుమలలో కార్యక్రమాలు నిర్వహించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం కనిపించడం లేదు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, తిరుమల పవిత్రతను కాపాడే దిశగా, బి.ఆర్. నాయుడుని వెంటనే ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ,నేడు మీ నియోజకవర్గ పరిధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కాని లేని యెడల ప్రాచుర్యం కలిగిన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించాల'ని సజ్జల స్పష్టం చేశారు.

## తెలంగాణ రైజింగ్లో పారిశ్రామికవేత్తలు

# భాగస్వాములు కావాలి

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ లక్ష్యం అని తెలిపారు. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తామన్నారు. టెక్ స్టయిల్స్ కేవలం పరిశ్రమే కాదు... చేనేతలకు జీవితం అని చెప్పారు. దక్షిణాసియా టెక్స్టయిల్స్ క్యాపిటల్ గా తెలంగాణను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందన్నారు. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణే తమ తొలి ప్రాధాన్యం అని రేవంత్ రెడ్డి ప్రసంగించారు.

## వైసిపి నేత పేర్ని నాని పై కేసు నమోదు

ఈ ఘటన తర్వాత తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకున్న పేర్ని నాని, అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడున్న అధికారులను, పోలీసులను ఆయన బెదిరించినట్లు ఆరోపణలున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పోలీసు అధికారుల సంఘం చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో పేర్ని నానిపై ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు ప్రారంభించారు.

## కువైట్ ఆయిల్ శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడి

**ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయని బహ్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది.**

# పడగవిప్పిన మాఫియా

18/3,18/4 గల పొలము అక్రమ లే ఔట్ లు వేసి అమ్మకాలు జరిగాయి.అయితే ఈ అక్రమ లే ఔట్ ఏర్పాటు కాక ముందే ఓ బాధిత మహిళ నుండి వివిధ మార్గాల ద్వారా డబ్బులు తీసుకుని ఒక అగ్రిమెంట్ వ్రాసి ఇవ్వడం జరిగింది. అయితే ఈ పొలము ప్లాట్లు గా విభజించి ఎక్కువ లాభం తిరిగి ఇప్పిస్తామంటూ అక్రమ లే ఔట్ వేసిన ముగ్గురు వ్యక్తులు బాధిత మహిళ ద్వారా డబ్బులు తీసుకుని అగ్రిమెంట్ రాసివ్వడం జరిగింది.ఇలా కొంత కాలం జరిగిన తరువాత బాధిత మహిళ తనకు రాసి ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం డబ్బులు తిరిగి ఇవ్వమని కోరగా ఒంటరిగా ఉన్న మహిళ ను తీవ్ర ఇబ్బందులు పెట్టినట్లు గా బాధిత మహిళ వాపోయింది. అయితే సమాజంలో ఉన్న తీరు తెన్నులు సదరు అక్రమ లే ఔట్ దారులు భయభ్రాంతులకు గురిచేస్తున్న తీరుతో ఆ అబల ఒంటరిగా ఉండిపోవాల్సి న పరిస్థితి దాపురించడం ఈ సభ్య సమాజం చేసుకున్న పాపంగా చెప్పాల్సి వస్తోంది. ఇలా కొన్ని నెలలు గడిచినా డబ్బులు ఇవ్వక ఆ ప్లాటు ఇవ్వక పోవడంతో బాధిత మహిళ దువ్వాడ పోలీసులను ఆశ్రయించిన ఆశించిన న్యాయం జరగపోవడం తో నగర సీపీ ని కలిసి సమస్యను విన్నవించుకున్నా ఆయన ఆదేశాలు కూడా బుట్ట దాఖలు అయ్యి చివరికి న్యాయం అన్నది అంగడిలో సరుకులాగా అయ్యే లోపల ఏదో బాధిత మహిళ ద్వారా గతం తాలూకు జరిగిన సంఘటన వివరాలు నిరూపితం కావని కొత్తగా పిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలియవచ్చింది.మరి ఇప్పుడైనా ఆ మహిళ కు జరిగిన అన్యాయం కు న్యాయం జరుగుతుందా లేక అక్రమ లే ఔట్ ద్వారా ఒకడు భక్తి మరొకడు బ్రాందీ విస్కీ మత్తుకు మొత్తం వ్యవవహారమే మారిపోతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా అక్రమ లే ఔట్,లేని భూమిని ఉన్నట్టు చూపించి అటు ప్రజలను ఇటు ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న అక్రమార్కులపై సంబందిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుకుంటున్నారు..ఎవరా బాధితురాలు..నిజంగా ఆమె పట్ల జరగరాని ఘోరం జరిగిందా... ఆ ఆక్రమ లే ఔట్ దారులు అంత నీచంగా వ్యవహర్నించరా..అసలు ఆ లే ఔట్ అక్రమ సక్రమమా... ఈ సంఘటన లో ఏది నిజం... ఏది అబద్ధం.. ఎవరిది న్యాయం.. ఎవరిది అన్యాయం... పోలీసులు మాటేమిటి... రెవెన్యూ,మున్సిపల్ అధికారులు పరిశీలించారా..లేదా

దీనిపై పూర్తి వివరాలు మరో సంచికలో..

## వారు నాశనం

# కోరుకున్నారు..

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఒక్క పార్టీ మినహా దేశంలోని పార్టీలన్నీ రాజధానికి అండగా నిలిచాయి. లోక్ సభ, రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తూ 50 పార్టీలు ఉంటే వాటిల్లో వైసీపీ మినహా అన్ని పార్టీలు అమరావతికి మద్దతు ఇచ్చాయి. రాష్ట్రపతి ఆమోదం తర్వాత దీనికి పూర్తి స్థాయి చట్టబద్దత వస్తుంది. అన్ని విధాలా సహకరించిన ప్రధాని మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు. లోక్ సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్ పార్లమెంటులో ఉండే అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు కృతజ్ఞతలు. రాజకీయ వైరుధ్యాలు, వ్యక్తిగతంగా భిన్నాభిప్రాయాలున్నా అన్ని పార్టీలు సహకారం ఇచ్చాయి. కొందరికి రాష్ట్రం గురించి తెలియదు.. ఈ రాష్ట్రంతో అవసరం కూడా ఉండకపోవచ్చు...కానీ అలాంటి పార్టీలు కూడా రాజధాని చట్ట బద్దత కల్పించే బిల్లుకు సహకరించాయి. అనుకూలంగా ఓటేశాయి. కానీ ఈ రాష్ట్రంలో ఓట్లు పొంది, ఇక్కడి నుంచి ఎంపీలుగా ఎన్నికైన వ్యక్తులు ఈ రాష్ట్రానికే ద్రోహం చేసేలా వ్యవహరించారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించారు. దేశంలోని పార్టీలన్నీ ఓవైపు ఉంటే... వైసీపీ మాత్రం మరోవైపు నిలిచింది. వైసీపీ మాత్రమే రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించింది. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రాంతీయ పార్టీలు సహకరిస్తాయి. కానీ రాష్ట్రం నాశనమైనా పర్వాలేదనే రీతిలో జగన్ సూచనల మేరకు వైసీపీ ఎంపీలు వ్యవహరించారు. అమరావతి నాశనమై పోయినా పర్వాలేదనుకున్నారు. కానీ మనం దానిపై శాసనం చేసుకున్నాం. కేంద్ర ప్రభుత్వ రాజ ముద్రతో 5 కోట్ల ఆంధ్రుల ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేరాయి. అమరావతిని ఇక భవిష్యత్తులో ఎవరూ ఏమీ చేయలేరు."అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

**ప్రతీ ఇటుకా పేర్చుకుంటూ వచ్చాం...** "విభజన సమయంలో రెండు రాష్ట్రాల్లోనూ భావోద్వేగాలు ఉన్నాయి. చాలా అంశాలకు పరిష్కారం చూపకుండానే విభజన జరిగింది. ఆర్థిక కష్టాలు, రాజధాని లేదు, వనరులు లేవు అన్నీ ఇబ్బందులే. అప్పాయింటెడ్ డే జూన్ 2 కంటే ముందే పోలవరం 7 ముంపు మండలాలు ఏపీలో కలపాలని కోరాను. రాజధాని లేకుండా విజయవాడకు వచ్చాం. ఇరిగేషన్ ఎస్ఈ కార్యాలయంలో ఆఫీసు ఏర్పాటు చేసుకుని, బస్సులో బస చేసి కార్యకలాపాలు ప్రారంభించాం. శివరామకృష్ణన్ కమిటీని కేంద్రం ఏర్పాటు చేస్తే 46 శాతం మంది ప్రజలు విజయవాడ- గుంటూరు మధ్య రాజధానికి ఏర్పాటుకు అనుకూలమన్నారు. ఆ సంకల్పంలో భాగమే ఉత్తరాంధ్ర-దక్షిణాంధ్ర, రాయలసీమల మధ్య సమాన దూరంలో ప్రాంతాన్ని ఎంపిక చేశాం. కనెక్టివిటీ పరంగా, భౌగోళికంగా, చారిత్రత్మక ప్రదేశంగా రాజధానిగా ఎంపిక చేసి ప్రణాళికలు చేశాం. అమరావతి ప్రాంతాన్ని రాజధానిగా ఎంపిక, భూ సమీకరణ, సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేశాం. సింగపూర్ ఒక్క పైసా తీసుకోకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చింది. పిలుపు ఇవ్వగానే 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలను ఇచ్చారు. ప్రభుత్వ భూమి కూడా కలిపితే 54 వేల ఎకరాలు అందుబాటులోకి వచ్చింది. అభివృద్ధిలో రైతులను కూడా భాగస్వాములను చేసేలా వినూత్నమైన ల్యాండ్ పూలింగ్ స్కీమ్ తెచ్చాం. తమ భవిష్యత్తు బాగుంటుందని రైతులకూ విశ్వాసం కలిగింది. జరీబు భూములిచ్చిన వారికి 450 కమర్షియల్, 1000 గజాలు రెసిడెన్షియల్ రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చాం. ప్రతీ ఏటా యాన్యుటీ కూడా రైతులకు ఇస్తున్నాం. భూమి లేని రైతులకు కూడా పెన్షన్లు అదనంగా ఇస్తున్నాం. భూములు ఇచ్చిన వారంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతోనే ఇవన్నీ చేశాం. సిటీ రీజియన్ 56 మండలాలు, 8603 చదరపు కిలోమీటర్ల మేర, 117 చదరపు కిలోమీటర్ల క్యాపిటల్ సిటీని నిర్దేశించాం. సింగపూర్ మాస్టర్ ప్లాన్ తో నిర్మాణం ప్రారంభించేందుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. దేశంలో ఉండే పవిత్రమైన దేవాలయాలు, ప్రార్ధనా లయాల నుంచి మట్టిని, నదుల నుంచి నీటిని తెప్పించాం. ప్రధాని కూడా పార్లమెంటు నుంచి మట్టిని, యమునా జలాలను తీసుకువచ్చారు. పార్లమెంటు, యావత్ దేశం అంతా అండగా ఉంటుందనే ఆ మట్టిని, నీటిని తెచ్చినట్టు ప్రధాని చెప్పారు. 11 నెలల్లో సచివాలయం, అసెంబ్లీ భవనాలను నిర్మించాం. 2016 జూన్ నుంచే ప్రభుత్వ కార్యకలాపాలన్నీ అమరావతి నుంచే నిర్వహించాం. 9 నగరాలుగా అమరావతిని నిర్మించాలని ప్రణాళికలు చేశాం. నాలుగు ఆఫీసు భవనాలు నిర్మిస్తే రాజధాని అయిపోదు. భవిష్యత్ తరాలు శాశ్వతంగా రాజధాని ప్రాంతాన్ని వినియోగించుకోవాలి. ప్రపంచ శ్రేణి ఆర్కిటెక్టులను నియమించాం. నార్మన్ ఫోస్టర్స్ ద్వారా బ్లూ గ్రీన్ సిటీగా అమరావతిని అధునాతన నగరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేశాం. స్టాక్ ఎక్స్చేంజిలో అమరావతి బాండ్స్ విడుదల చేస్తే గంటలో రూ. 2 వేల కోట్లు వచ్చాయి. అంతటి క్రెడిబులిటిని అమరావతి నగరం సొంతం చేసుకుంది."అని సీఎం చంద్రబాబు వివరించారు.

**వైసీపీవి కుళ్లు...కుట్రలు..కుతంత్రాలు**

"రాజధాని విషయంలో వైసీపీ చాలా డ్రామాలు ఆడింది. అమరావతిని వ్యతిరేకించినా గత పాలకులు గతిలేని పరిస్థితిలో ఇక్కడి నుంచే పాలన సాగించారు. వాళ్లు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉన్నారు. అమరావతికి అనుకూలంగా అడుగు పడిన సమయంలోనే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారు. అమరావతిపై వ్యతిరేకతతో ప్రపంచబ్యాంకుకు కూడా లేఖలు రాశారు. అరాచకం సృష్టించే ప్రయత్నించారు. అరటి తోటలు తగుల బెట్టారు. తప్పుడు రిపోర్టులు తెప్పించారు. ఎడారి, శ్మశానం అన్నారు. భూకంపాలు వస్తాయన్నారు. ఎన్ని విధాల రాజధానిని నష్టపరచాలో అంతా చేశారు. ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు. సింగపూర్ దేశం పైనా అభాండాలు వేసి ఒప్పందాలు రద్దు చేశారు. అమరావతి బ్రాండ్ దెబ్బతీశారు. విట్,ఎస్ఆర్ఎం లాంటి ప్రతిష్టాత్మక వాటి పేర్ల చివరిలో అమరావతి క్యాంపస్ అని పెడితే దానిని తీసేయమని వారిపై ఒత్తిడి తెచ్చారు. 1,307 ఎకరాలను 113 సంస్థలకు రాజధానిలో భూములు కేటాయించాం. వేల మంది కార్మికులతో ముమ్మరంగా పనులు జరిగే సమయంలో వాటిని ఆపేశారు. మూడు రాజధానుల ప్రకటన చేసి.. మూడు ప్రాంతాల్లో వివాదం సృష్టించేలా ప్రయత్నించారు. హైకోర్టు కూడా దీనిపై వారికి మొట్టి కాయలు వేసింది. అమరావతి రైతుల ఉద్యమానికి కౌంటర్ గా పెయిడ్ ఆర్టిస్టులతో క్యాంపులు పెట్టించారు. ఎస్సీలపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు కేసులు పెట్టించారు. నాపై రాళ్లు వేయించారు. అదేమంటే భావప్రకటన స్వేచ్ఛ అని డీజీపీతో మాట్లాడించారు. పవన్ కల్యాణ్ వస్తే ముళ్లకంచెలు అడ్డం పెట్టారు. రాజధానిపై కుట్రలు చేసిన వ్యక్తిని, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వ్యక్తిని నియంత అనాలా లేక ఏమనాలో తెలీటం లేదు. ఈ కుట్రలను కుతంత్రాలను ప్రజలు విశ్వసించలేదు. మాకు మళ్లీ ప్రజలు పట్టం కట్టారు."అని సీఎం చెప్పారు.

**అమరావతి భవిష్యత్ నగరం :** "భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన తొట్టతొలి రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయింది. అందుకే ఈ తీర్మానం పెట్టి పార్లమెంటుకు పంపితే.. దానికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. విద్య, ఉద్యోగం, విజ్ఞానం లాంటి అంశాలకు నెర్వ్ సెంటర్ గా అమరావతి మారుతుంది. దేశానికి ఒక ఫ్యూచర్ సిటీ కూడా అవసరం.. అదే అమరావతి. అమరావతి అభివృద్ధితో పాటు విశాఖ, తిరుపతి లాంటి ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తున్నాం. రీజియన్లుగా ఆయా ప్రాంతాల్లో వేర్వేరు పరిశ్రమలు వస్తున్నాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి పరిశ్రమలు వస్తున్నాయి. సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి నీటి భద్రత తీసుకువస్తాం. ఒంటిమిట్టలో శ్రీరామ కల్యాణంలో పాల్గొన్న వేళ లోక్ సభలో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందింది. నిన్న రాజ్యసభలో బిల్లు పాస్ అయిన వేళ పోలవరం డయాఫ్రామ్ వాల్ కూడా పూర్తి అయ్యింది. శుభపరిణామాలు వరుసగా జరుగుతున్నాయి. గత పాలకులు నిలిపిన అమరావతి నిర్మాణాల్ని మళ్లీ మేం అధికారంలోకి వచ్చాక ప్రధాని మోదీ చేతుల మీదుగా పునర్నిర్మాణం మొదలు పెట్టాం. స్వాతంత్ర్య భారత దేశంలో మూడు రాజధానుల డ్రామా అడిన వ్యక్తులు ఎవరూ లేరు. అమరావతి దేశానికి ప్రైడ్ గా నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ కు గుండె, ఆత్మ ఇది. ఎవరు ఏమి చేసినా అమరావతి సంకల్పం ఆగదు, ప్రపంచ బ్యాంకు, హడ్కో, ఏడీబీ నుంచి ఫైనాన్షియల్ టై అప్ ఉంది. ప్రస్తుతం రూ.56 వేల కోట్ల విలువైన పనులు రాజధానిలో జరుగుతున్నాయి. 2028 నాటికి రాజధానిలో ప్రధాన మైన పనులన్నీ ఓ కొలిక్కి వస్తాయి. రాజధానికి లక్షల కోట్లు కావాలని కొందరు మాట్లాడుతున్నారు. కానీ నిర్మాణం ఒక్క రోజులో పూర్తి అయ్యేది కాదు. ఇన్నర్ రింగ్ రోడ్, అవుటర్ రింగ్ రోడ్, స్పోర్ట్స్ సిటీ ఇలాంటి వేర్వేరు ప్రాజెక్టులు నిర్మితం అవుతూనే ఉంటాయి. క్రమానుగుణంగా రాజధాని నిర్మాణం, అభివృద్ధి జరుగుతుంది. కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలతోనే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. హైదరాబాద్ ఒక్కటే తెలంగాణాలో గరిష్ట ఆదాయాన్ని ఆర్జించి పెడుతోంది. మౌలిక సదుపాయాల నిర్మాణం పూర్తి అయితే అభివృద్ధి ఆటో పైలట్ గా జరిగిపోతుంది. ప్రపంచంలోని వేర్వేరు ప్రాజెక్టులు ఈ మోడల్ లోనే అభివృద్ధి అయ్యాయి. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం. దానికి చోదకశక్తిగా అమరావతి నిలుస్తుంది. 2029లో ప్రధాని మోదీతో ఈ ప్రాజెక్టులన్నీ ప్రారంభింపచేస్తాం. అమరావతి అజేయం, శాశ్వతం, అన్ స్టాపబుల్. దీనికి అడ్డంకి కలిగించాలని చూస్తే వారివి పగటి కలలుగానే మిగిలిపోతాయి. అమరావతి ప్రజా రాజధాని. రాష్ట్రంలోనూ, రాజధానిలోను ప్రజలు నిత్యం ఆనందంగా ఉండేలా చూడాలని నేను నిత్యం భగవంతుడిని వేడుకుంటూనే ఉంటాను."అని ముఖ్యమంత్రి తెలిపారు.

**బుద్ధి మార్చుకోని వైసీపీ**

"ప్రజలు, దేశం యావత్తూ అమరావతి వైపు ఉంటే... వైసీపీ నేతలు ఇంకా అహంకారం ప్రదర్శిస్తున్నారు. ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందితే ఓర్వలేక పోతున్నారు. ఎక్కడ కూర్చొంటే అక్కడే రాజధాని ఏమిటి...? పార్లమెంటు ఓ చట్టం చేస్తే దానిని అమలు చేయాల్సిన రాజకీయ పార్టీలు నా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తా మంటే ఎలా...? ప్లాన్ ఏ, ప్లాన్ బీ అంటూ మాట్లాడటం ఏమిటి..? ప్లాన్ ఏలో మూడు ముక్కలాటలు, ప్లాన్ బీలో మావిగన్. ఇలాంటి విపరీత మనస్తతత్వం ఏమిటి..? దేశమంతా ఆంధ్రప్రదేశ్ కు మద్దతు పలికి అమరావతి నిర్మాణం కావాలని, దేశాభివృద్ధికి దోహదం చేయాలని సంఘీభావం తెలియచేశారు. వారందరినీ తప్పుపట్టేలా వైసీపీ వింత ప్రవర్తన ఉంది. ఇంత కుట్ర, విధ్వంసం చేసి మళ్లీ ఎదురు దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. తెలుగు జాతి చాలా సమస్యల్ని ఎదుర్కోంటూనే ఉంది. మొన్నటి వరకూ మనకు ఉనికి లేని పరిస్థితి. ఇప్పుడు మన వాళ్లే ఏపీకి ఉనికి లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. బెదిరింపులతో పెట్టుబడిదారులను తరిమి వేయటం నీచాతి నీచం. అప్రజాస్వామికంగా వ్యవహరించే వారిపై చట్టపరంగా కఠినంగా ముందుకు వెళ్తాం. చరిత్ర ఎప్పుడూ సానుకూల, వ్యతిరేక అంశాలను గుర్తుంచుకుంటూనే ఉంటుంది. అలాంటి వారిని చరిత్ర క్షమించదు. ఇలాంటి వ్యక్తుల విధానాల వల్ల ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది. దక్షిణాదిలోనే తలసరి ఆదాయంలో అతితక్కువ స్థాయిలో ఉంది. తుగ్లక్ లు కొత్తగా పాలనలోకి వచ్చి రాజధానిని ప్రతీ సారీ మారుస్తా మంటే ఎలా...? దీనికి అర్థం ఉంటుందా...? శాశ్వత రాజధాని అని పార్లమెంటు చట్టం చేస్తే దానిని కూడా మార్చేస్తామని మాట్లాడతారా...? ఇదేం రాజకీయం...? ఇలాంటి నాయకులు ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యం, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కూడా అవహేళన చేసి మాట్లాడతారా...? ప్రజలకు, ప్రజాధనానికి నష్టం జరిగేలా వ్యవహరిస్తారా...? ప్రజలకు సంక్షేమం, జీవన ప్రమాణాలను కల్పించటంపైనే ఎవరైనా మాట్లాడుకోవాలి. కానీ ఇలాంటి వారిపట్ల మాట్లాడటం కూడా అనవసరం."అని సీఎం అభిప్రాయపడ్డారు.

**కేంద్రం పూర్తిగా సహకరిస్తోంది.** "ప్రపంచం అంతా ఒకవైపు మాట్లాడితే... ఒక పార్టీ, వ్యక్తి మాత్రం వేరే విధంగా మాట్లాడుతున్నారు. అమరావతి అని పలకటం కూడా వారికి ఇష్టం లేదు. అందుకే ఈ తరహాగా వ్యవహరిస్తున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామికి ఘోర అపచారం చేసి సమర్థించుకున్న వాళ్ల ప్రవర్తనను ఇంకేం ఊహిస్తాం. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని అంతా కలిసి నిర్ణయిస్తే.. మళ్లీ ఆ చట్టాన్ని మార్చే ప్రయత్నం చేస్తారా...? అలాంటి అవకాశమే లేదు. గత పాలకులు 5 ఏళ్ల కాలంలో విభజన హామీల్లో ఒక్కటీ సాధించ లేకపోయారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరానికి, అమరావతికి, విశాఖ స్టీల్ ప్లాంట్ కు, రైల్వే జోన్ కు, రాయలసీమ హార్టీ కల్చర్ హబ్ కు నిధులు సాధించగలిగాం. డబుల్ ఇంజన్ సర్కారుగా కేంద్రం, రాష్ట్రం కలసి పనిచేస్తున్నాం. ఏపీకి రావాల్సిన నిధులన్నీ వస్తూనే ఉన్నాయి. విభజన కంటే ఏపీకి జరిగిన నష్టం వైసీపీ హయాంలోనే ఎక్కువ జరిగింది. 30 ఏళ్లు వెనక్కు వెళ్లాం. ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిమరీ అప్పులు తెచ్చారు. మేం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు వేసుకుని పాలన సాగిస్తున్నాం. ఎక్కువ వడ్డీలకు తెచ్చిన అప్పులను రీ షెడ్యూలు చేసుకుని భారం తగ్గించుకుంటున్నాం. ఒక వ్యక్తి వచ్చి పిచ్చి చేష్టలు చేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు."అని ముఖ్యమంత్రి అన్నారు. అంతకు ముందు పార్లమెంటు ఉభయ సభల్లోనూ అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందటంపై ముఖ్యమంత్రికి మీడియా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వారికి మిఠాయిలు పంచి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మారిన వాతావరణం

## - రాష్ట్రంలో వానలు

**మొదటి పేజీ తరువాయి**

పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావొద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ఉత్తమమని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, నదీ పరివాహక ప్రాంతాల వారు స్థానిక అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మరో వైపు తెలంగాణలోనూ రానున్న 3 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉంది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో వర్షం పడే అవకాశముంది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, జనగామ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## జగన్ ది

# మావిగన్

**ప్రెస్ మీట్లో అంబటి రాంబాబు ఇంకేమన్నారంటే..."**

రెండు, మూడు రోజుల నుంచీ రాష్ట్రవ్యాప్తంగా మావిగన్ అనే పదం మీద చర్చ జరుగుతోంది. తెలుగు ప్రజలు ఉన్న ప్రతీ చోటా ఈ చర్చ జరుగుతోంది. అద్భుతమైన చర్చకు ప్రజలు ముందుకొచ్చారు. మావిగన్ అంటే ఏంటి అని ఆలోచిస్తున్నారు. చంద్రబాబుకు డిక్షనరీలో ఈ పదం కనిపించడం లేదంట. ఉడా, తుడా, గుడా అంటే మాత్రం కనిపిస్తున్నాయా ?, మావిగన్ అనే ఓ కొత్త ఆలోచనను మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తెరపైకి తెచ్చారు. ఏ విధంగా ఆయన దీన్ని తెచ్చారో అంతా చూశారు. చంద్రబాబు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నాడు. అది తెలియక చేస్తున్నాడో, మితిమీరిన తెలివితేటల వల్ల చేస్తున్నాడో అర్ధం కాదు. ఓ సాధ్యం కాని ప్రతిపాదన పెట్టి అంతులేని కథలా లాగుతున్నాడు. ఇదే విషయం జగన్మోహన్ రెడ్డి కూడా చెప్పారు. చంద్రబాబు మభ్యపెట్టే కార్యక్రమం చేస్తున్నాడు. ముందు 50 వేల ఎకరాలు అన్నాడు, ఇప్పుడు లక్ష ఎకరాలు అంటున్నాడు. తన బంధుమిత్రులకు అమరావతిని దోచిపెట్టే కార్యక్రమం తప్ప రాజధానిని అభివృద్ధి చేసి గ్రోత్ ఇంజన్ గా తయారు చేయాలనే ఆలోచన చంద్రబాబుకు లేదు. ఇవాళ చంద్రబాబు ప్రెస్ మీట్ చూస్తే ఆ విషయం ఇట్టే అర్ధమవుతోంది. 2028-29కి రాజధాని అమరావతి పూర్తి కాదనే విషయాన్ని చంద్రబాబు ఇవాళ ఒప్పుకున్నారు. గతంలోనూ ఇలాగే పూర్తి చేయకుండా అన్నీ తాత్కాలికం చేశారు. ఈ 2028-29కి కూడా ఆ ఏడు భవనాలు పూర్తి చేస్తే చేస్తాడు, లేకపోతే అవీ చేయడు. టీడీపీ వాళ్లు కూడా చంద్రబాబు ప్రెస్ మీట్ ను ఓసారి పరిశీలిస్తే ఇదే అర్థమవుతుంది. 2028-29కి ఈ ఏడు బిల్డింగ్ కు పూర్తి చేస్తామన్నారు. నవనగరాలు మాత్రం గాలికి పోయాయి. ఈ ఏడు బిల్డింగ్ లు పూర్తి చేస్తే చాలన్న ప్రయత్నం చంద్రబాబు చేస్తున్న నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి గారు మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు కలిపి మావిగన్ గా తయారవుతుందని చెప్పే ప్రయత్నం చేశారు. ప్రజలు కూడా దాన్ని ఆమోదించే దశకు వస్తున్నారు. ఎందుకంటే చంద్రబాబు అమరావతిని పూర్తి చేయలేదన్న విషయం అందరికీ అర్థమైంది. ఆయన చెప్పిన తరహాలో చేయాలంటే 2 లక్షల కోట్లు కావాలి. ఈ డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి? రాష్ట్ర ఆర్దిక పరిస్జితి ఎలా ఉంది ? ప్రభుత్వం చేయాల్సిన పనులకే డబ్బులు లేవు, ఇక రాజధాని ఎలా పూర్తవుతుంది ? కాబట్టి 2 లక్షల కోట్లు పెట్టి అమరావతి పూర్తి చేస్తానన్న మాట బూటకంలా ఉంది తప్ప వాస్తవంగా పూర్తి చేసే పరిస్థితి లేదన్నది అర్దమవుతోంది. చంద్రబాబు ఏడు బిల్డింగ్ లు పూర్తి చేస్తాను అన్నాడు తప్ప మొత్తం రాజధాని పూర్తి చేస్తానన్న ధైర్యం చేయలేకపోతున్నాడు. అంటే అప్పులు తెస్తారు, కాంట్రాక్టులు ఇస్తాడు, కమిషన్లు తీసుకుంటాడు, కోట్లు కోట్లు తీసుకుంటాడు తప్ప రాజధాని మాత్రం పూర్తి చేయడు. ఇప్పటికీ ఏడు బిల్డింగ్ లు పూర్తి చేసి చేతులు దులుపుకునే పరిస్థితుల్లో ఉన్నాడు. ఎందుకంటే భగవంతుడు దిగివచ్చినా దాన్ని పూర్తి చేయలేడు, చంద్రబాబు అంత పెద్ద ప్లాన్ వేశాడు మరి. 2 లక్షల కోట్లు ఖర్చుపెడితే నీళ్లు, కరెంటు, డ్రైనేజీ, రోడ్లు వస్తాయి తప్ప నగరం ఏర్పడదు. నగరం నిదానంగా ఏర్పడితే అప్పటికి చంద్రబాబూ ఉండదు, ఎవరూ ఉండరు. అమరావతి తీర్మానం అసెంబ్లీలో తప్ప మండలిలో పెట్టలేదు. లోక్ సభ, రాజ్యసభలో బిల్లు తెచ్చారు. అమరావతి రాజధానిని మార్చే అవకాశమే లేదంటున్నారు. ఎందుకు లేదు ?, రాజ్యాంగాన్నే సవరిస్తుంటే, అసెంబ్లీలో ఒక చట్టం చేస్తే సవరించలేరా ?, ఇది కూడా డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే. ఆ క్రమంలోనే జగన్మోహన్ రెడ్డి మావిగన్ ఆలోచనను తెరపైకి తెచ్చారు. దీంతో తండ్రీ కొడుకులకు భయం పట్టుకుంది. ఈ చర్చలోకి జనం వస్తున్నారు కాబట్టి ఏదో విధంగా గందరగోళం చేద్దామని వెయ్యి, రెండు వేల సోషల్ మీడియా పేజీల్ని, యుట్యూబ్ ఛానల్స్ కొనేసి ట్రోల్ చేస్తున్నారు. ఈ ట్రోలింగ్స్ కు మేం భయపడతామా ?, అందులో వాస్తవం ఉంటే ఈ ట్రోలింగ్స్ అన్నీ పటాపంచలైపోతాయి. మావిగన్ ఆలోచన తెచ్చాక ఆంధ్ర రాష్ట్రంలో బృహత్తర చర్చ జరుగుతోంది. అమరావతి ఎలాగో పూర్తి కాదు, అందులో పెట్టుబడులు పెట్టినా వృథా అనే నిర్ణయానికి చాలా మంది వచ్చేశారు. అందుకే ఏంటీ మావిగన్, అమరావతి ఏంటనే చర్చ జరుగుతోంది. గుంటూరు బస్టాండ్ లో బస్సెక్కి అమరావతికి టికెట్ తీసుకుంటే అమరావతి గుడికి తీసుకెళ్తారు తప్ప ఎక్కడికి తీసుకెళ్లాలో తెలియదు. ఈ మావిగన్ అనేది మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి 9536 చదరపు కిలోమీటర్ల మెగా విస్తీర్ణం. అమరావతి విస్తీర్ణం చూస్తే 217 చదరపు కిలోమీటర్లు మాత్రమే. కేవలం 20 వేల కోట్లతో మావిగన్ ను పూర్తి చేయొచ్చు. ఎందుకంటే ఇప్పటికే మౌలిక సదుపాయాలు, భవనాలు, రోడ్లు ఉన్నాయి. కొత్తగా ఏదో చేయాల్సిన అవసరం లేదు. కానీ అమరావతిలో మాత్రం విద్యుత్, డ్రైనేజీ, మౌలిక సదుపాయాల కోసం భారీ ఖర్చు పెట్టాల్సిందే. మావిగన్ అనేది కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు మూడు జిల్లాలతో కూడుకున్నది. డైనమిక్ పవర్ హౌస్ లాంటిది. అమరావతి అనేది ఓ చిన్న ప్రాంతం. ఇప్పుడే అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. మావిగన్ 60 లక్షల జనాభా ఉన్న విస్తృతమైన కారిడార్. అమరావతిలో ఉన్నదీ పరిమితమైన ప్రజలు. మావిగాన్ విస్తరించిన అభివృద్ధి మోడల్. అమరావతి మాత్రం కేంద్రీకృతమైన మోడల్. తక్కువ రిస్క్ తో అభివృద్ధి చేసే ఎకో సిస్టమ్ మావిగాన్ పరిధిలో ఉంది. ఎక్కువ ఖర్చు లేకుండా అభివృద్ధి చెందుతుంది. అమరావతి మాత్రం ఖరీదైన రిస్క్ ప్రాజెక్ట్. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పట్టణంలో నీళ్లు తోడి నదిలో పోసే పరిస్థితి అమరావతిలో ఉంది. అంత లోతట్టు ప్రాంతాన్ని చంద్రబాబు ఎంచుకోవడం వెనుక ఆయన స్వార్ధ ప్రయోజనాలే ఉన్నాయి. కానీ మావిగాన్ అనేది భవిష్యత్తు వాగ్దానం. అనేక రకాల ఆదాయాన్ని అందించే మోడల్. అమరావతి కేవలం ఆ ఒక్క నగరంపైనే ఆధారపడిన మోడల్. మావిగాన్ లో మూడు నగరాల ఆదాయం ఉంది. అమరావతి పరిమిత పాలనా కేంద్రం మాత్రమే. కాబట్టి మావిగాన్

**అనేది అద్భుతమైన ఆలోచన.** 2014లో రాష్ట్రం విడిపోతే ఇప్పటికీ పరిపూర్ణమైన రాజధాని లేని పరిస్థితి వచ్చిందంటే అందుకు కారణం చంద్రబాబే. గ్రీన్ ఫీల్డ్ రాజధాని కడతామని చెప్పి, రెండోసారి అధికారం ఇచ్చినా పూర్తి చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఇవాళ చంద్రబాబు ప్రెస్ మీట్లో కొత్తగా ఏమీ లేదు. ఈనాడులో ఆరేడు, పేజీల్లో ఉండే మ్యాటరే. అమరావతికి కులం రంగు పూశారంటున్న చంద్రబాబు.. నిన్న రేణుకా చౌదరి రాజ్యసభలో చెప్పిన మాటలు ఓసారి గమనించాలి. కులం రంగు పులుముకుంది మీరే, మేము కాదు. ఈనాడులో కిరణ్ జగన్మోహన్ రెడ్డి గారి గురించి నయవంచన, ఊసరవెల్లి అని రాశారు. ఈ రాష్ట్రంలో ఊసరవెల్లి అంటే గుర్తుకొచ్చేది చంద్రబాబే. గతంలో ఎన్నో ఊసరవెల్లి వేషాలు వేశారు. బీజేపీతో సయోధ్య చేస్తారు, తిరిగి బీజేపీని వ్యతిరేస్తారు. మళ్లీ కాంగ్రెస్ తో సయోధ్య చేస్తారు, తిరిగి అదే కాంగ్రెస్ ను వ్యతిరేకిస్తారు. జగన్మోహన్ రెడ్డి మాట మీద నిలబడే వ్యక్తి అనేది గుర్తుంచుకోవాలి. ఈనాడు కిరణ్ మనుషులు, చంద్రబాబు ముఠాతో కలిసి అమరావతిలో దోపిడీ చేస్తున్నారు. అందుకే జగన్మోహన్ రెడ్డి మీద బురద జల్లుతున్నారు. కానీ అమరావతిలో రెండు లక్షల కోట్లు పెట్టే శక్తీ లేదు, కనుచూపు మేరలో రాదు. కాబట్టి అమరావతి పూర్తయ్యే పరిస్తితి లేదు. అందుకే మావిగన్ మాత్రమే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మంత్రంగా మారుతుందని" అంబటి రాంబాబు తేల్చిచెప్పారు.

# స్వచ్ఛాయుధం, స్వచ్ఛ యోధులుతో ప్లాస్టిక్ రహిత నగర నిర్మాణానికి శ్రీకారం

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం నగరాన్ని ప్లాస్టిక్ వ్యర్థాల రహితంగా, శుభ్రంగా, పచ్చదనంతో నింపిన ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు.మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధిఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛాం ధ్ర' కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ శుక్రవారం వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. నగరంలోని రహదారులు భవనాలు శాఖ అతిథి గృహం సమీపంలోని ఎన్జీఓస్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని, 'స్వచ్ఛాయుధం' అనే సాధనం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన, పచ్చద నంతో నిండిన నగరాన్ని




నిర్మించగలమని అన్నా రు. మచిలీపట్నం నగరా న్ని ప్లాస్టిక్ వ్యర్థాల రహితంగా మార్చేం దుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థా లను సులభంగా ఏరేందు కు ప్రత్యేకంగా రూపొం దించిన ఒక సాధనాన్ని పరిచయం చేశారు. కింద భాగంలో చిన్న మేకు అమర్చిన కర్రను స్వచ్ఛాయుధంగా పిలుస్తు న్నట్లు తెలిపారు. దీని ద్వారా రోడ్లు, వీధులు, ప్రజా ప్రదేశాల్లో పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను సుల భంగా సేకరించవచ్చని పేర్కొన్నారు. అలాగే, తమ ప్రాంతంలో ప్రతిరో జూ 15 నుంచి 30 నిమిషాల పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వారిని 'స్వచ్ఛ యోధులు'గా గుర్తించనున్నట్లు తెలిపారు. సమాజం కోసం సేవా దృక్ప థంతో ముందుకు వచ్చే యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవకులు ఈ కార్యక్రమంలో భాగ స్వాములు కావాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం మచిలీపట్నంలో ప్లాస్టిక్ లిట్టరింగ్‌ను తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, అలాగే మున్సిపల్ సిబ్బంది డ్రైన్ క్లీనింగ్, కమర్షియల్ శానిటేషన్ వంటి ఇతర కీలక పనులపై మరింత సమయం కేటాయించేలా చేయడం అని జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రజల సహకారంతో నగరాన్ని అందరూ గర్వించేలా క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దవచ్చని ఆయన అన్నారు. "మన నగరం – మన బాధ్యత" అనే భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గల వారు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకుని 'స్వచ్ఛ యోధులు'గా సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు.కార్యక్రమంలో నగర కమిషనర్ బాపిరాజు, సహా య కమిషనర్ గోపాలరావు, ఎన్నారై డాక్టర్ వడ్లమూడి రాజేంద్ర, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ పి శ్రీరామ్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చల్లపల్లిలో భక్తిశ్రద్ధలతో 'గుడ్ ఫ్రైడే' వేడుకలు

అవనిగడ్డ / చల్లపల్లి ప్రజా భూమి ప్రతినిధి



సిలువ మరణంలోనే మానవాళికి రక్షణ. చల్లపల్లి విచారణ గురువులు ఫాదర్ రవి కుమార్చల్లపల్లి ప్రజా కాంక్ష ప్రతినిధి శ్రీనివాసరావు: లోక పా పాన్ని పరిహరించడానికి దేవుడు తన ఏకైక కుమారుడిని బలిగా అర్పించిన పవిత్ర దినం 'గుడ్ ఫ్రైడే' ను పురస్కరించుకుని, చల్లపల్లి మండలం, సాలిపేట క్యాథ లిక్ చర్చి ఆధ్వర్యంలో సిలువ యాత్ర మరియు ప్రత్యేక ప్రార్థనలు అత్యంత భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. విచారణ గురువులు ఫాదర్ బిరుదుగడ్డ రవి కుమార్ గారి నేతృత్వంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఉదయం గ్రామ పురవీధుల్లో నిర్వహించిన బహిరంగ సిలువ యాత్రలో క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్రీస్తు అనుభవించిన శ్రమలను ధ్యానించారు. ఈ సందర్భంగా ఫాదర్ రవి కుమార్ విశ్వాసులకు క్రీస్తు సందేశాన్ని ఇస్తూ దేవుడు ప్రపంచాన్ని ఒక మాటతో సృష్టించినా, మానవుడిని మాత్రం తన చేతులతో అత్యంత ప్రేమతో సృష్టించారు. మానవుడు దేవుని రాజ్యాన్ని చేరాలన్నదే ఆయన సంకల్పం. లోకము పాపములోనూ, క్షణికమైన ఆనందాలలోనూ



సంతోషాన్ని వెతుక్కుంటుంటే, దేవుడు మాత్రం మానవాళిని రక్షించాలనే తపనతో ఆ భయంకరమైన సిలువ మరణంలో తన సంతోషాన్ని వెతుక్కున్నారు. కొరడా దెబ్బలు, ముళ్ల కిరీటం, అవమానాలు ఎదురైనా తనను తాను సజీవ యాగంగా సమర్పించుకుని, మరణం ద్వారా పతనమైపోతున్న మానవజాతికి జీవాన్ని ప్రసాదిం చారు. ప్రతి ఒక్కరూ తమ సంతోషాన్ని ఎక్కడ వెతుక్కుంటున్నారో ఆలోచన చేయాలని, లోక ఆశలను విడిచి క్రీస్తు చూపిన త్యాగ మార్గంలో నడవాలని కోరారు. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను (యోహాను 3:16) అనే వాక్యానికి కట్టుబడి క్రీస్తు ఈ శ్రమలను సంతోషంగా స్వీకరించారని, అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ప్రార్థనా పూర్వక జీవితాన్ని గడపాలని ఫాదర్ రవి కుమార్ విశ్వాసులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే .. మచిలీపట్నంలో ఘనంగా శిలువ యాత్ర

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



పట్టణంలోని ఆర్‌సీఎం చర్చ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ యాత్రలో క్రైస్తవ సోదరులు, సోదరీమణులు, యువత, చిన్నారులు పెద్ద సం ఖ్య లో పాల్గొన్నారు. చర్చ్ ప్రాం గ ణం నుంచి ప్రారంభమైన శిలువ యాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగి భక్తిమయ వాతావరణాన్ని సృష్టించింది.



యేసుక్రీస్తు భూలోకంలో పాపుల రక్షణ కోసం అనుభవించిన శ్రమలు, ఆయన శిలువ మార్గం, మానవాళి విమోచన కోసం చేసిన మహాత్యాగాన్ని స్మరించుకుంటూ భక్తులు శిలువను మోస్తూ ప్రార్థనలు చేశారు. మార్గమధ్యంలో చర్చ్ పెద్దలు, ఆధ్యాత్మిక నాయకులు యేసుక్రీస్తు శిలువ వేయబడిన ఘటన, అనంతరం మూడవ రోజు పునరుత్థానమైన మహిమను ప్రసంగాల ద్వారా వివరించారు. భక్తులు పాటలు, స్తోత్ర గీతాలతో యాత్రలో పాల్గొని శాంతి, ప్రేమ, త్యాగ సందేశాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్షలు నిర్వహించగా, ఈ దీక్షలు ఆదివారం ఈస్టర్ వేడుకలతో ముగియనున్నట్లు చర్చ్ నిర్వాహకులు తెలిపారు.

## మచిలీపట్నంలో మిన్నంటిన క్రీస్తు స్మరణ

**-భక్తిశ్రద్ధలతో శిలువ యాత్ర**
**- లోకరక్షణ కోసం ఏసుక్రీస్తు చేసిన త్యాగాన్ని చాటిచెప్పిన క్రైస్తవ సోదరులు**
**- ఆర్‌సీఎం చర్చ్ ఆధ్వర్యంలో 'వే ఆఫ్ ది క్రాస్' ఘనం**
**- కన్నీటి ప్రార్థనలు, ఉపవాస దీక్షలతో గుడ్ ఫ్రైడే వేడుకలు**



కృష్ణాజిల్లా మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో)

మానవాళి విమోచన కోసం, పాపుల రక్షణ కోసం ఏసుక్రీస్తు కల్వరి గిరిపై చేసిన ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ మచిలీపట్నం పట్టణంలో 'గుడ్ ఫ్రైడే' వేడుకలను క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని చారిత్రాత్మక ఆర్‌సీఎం చర్చ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన భారీ 'శిలువ యాత్ర' (వే ఆఫ్ ది క్రాస్) ఆధ్యాత్మిక శోభతో సాగింది.భక్తిమయంగా మారిన బందరు వీధులుఆర్సీఎం చర్చ్ ప్రాంగణం నుండి ప్రారంభమైన ఈ శిలువ యాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. క్రైస్తవ సోదరులు, సోదరీమణులు, యువత మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఏసుక్రీస్తు పడిన శ్రమలను స్మరిస్తూ భక్తిగీతాలు, స్తోత్రాలతో యాత్రను కొనసాగించారు. భక్తులు భారీ శిలువను భుజాన మోస్తూ, క్రీస్తు అనుభవించిన శ్రమలను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు.క్రీస్తు ప్రేమ.. శాంతి సందేశంయాత్ర మార్గమధ్యంలో ఆధ్యాత్మిక నాయకులు, చర్చ్ పెద్దలు ఏసుక్రీస్తు శిలువ వేయబడిన ఘట్టాలను వివరించారు.

క్రీస్తు అందించిన ప్రేమ, శాంతి మరియు క్షమాగుణం అనే సందేశాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. శత్రువులను కూడా ప్రేమించమని చెప్పిన క్రీస్తు గొప్పతనాన్ని ప్రసంగాల ద్వారా కొనియాడారు. యాత్ర పొడవునా భక్తుల కీర్తనలతో బందరు వీధులన్నీ ఆధ్యాత్మిక మార్మోగాయి.ఆదివారంతో ముగియనున్న దీక్షలుగుడ్ ఫ్రైడే సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు, కఠిన ఉపవాస దీక్షలు నిర్వహించారు. 40 రోజుల పాటు కొనసాగిన ఈ శ్రమ దినాల దీక్షలు, ఆదివారం జరుపుకోబోయే 'ఈస్టర్' (పునరుత్థాన పండుగ) వేడుకలతో ముగియనున్నట్లు చర్చ్ నిర్వాహకులు తెలిపారు. యాత్ర పొడవునా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాలంటీర్లు, చర్చ్ కమిటీ సభ్యులు పటిష్ట ఏర్పాట్లు చేశారు.





# అవినీతి పోలీసుల తాట తీస్తాం.. ప్రజల పక్షాన పోరాటం ఆపేది లేదు

**- సీఐ అనుచిత వ్యాఖ్యలపై కృష్ణా జిల్లా వైయస్సార్సీపీ ధ్వజం**
**- 'పీక్కోండి' అన్న అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి**
**- రిక్విజిషన్ లెటర్లు లేవు.. అక్రమ కూల్చివేతలే లక్ష్యం పేర్ని నాని నిప్పులు**

మచిలీపట్నం (ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో)

అధికార పార్టీకి తొత్తులుగా మారి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసుల తీరుపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ప్రజల పక్షాన నిలబడ్డ నాయకులపై అసభ్య పదజాలంతో విర్రవీగిన సీఐని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. మచిలీపట్నంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో కృష్ణా జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ప్రధానంగా పోలీసుల వైఖరిని ఎండగట్టారు.పోలీసు నీతి ఎటు పోయింది? - పేర్ని నానిమీడియా సమావేశంలో పేర్ని నాని మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థలోని లోపాలను, కొంతమంది అధికారుల అత్యుత్సాహాన్ని ఉతికి ఆరేశారు. ఆయన మాటల్లోనే...జైపాల్‌కు నీతులు ఎందుకు?: "పోలీసు హక్కుల సంఘం నాయకుడిగా జైపాల్ మాకు నీతులు



చెబుతున్నారు. మరి నీతి తప్పి ప్రవర్తించిన సీఐ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారు? మా నాయకుడు పేర్ని కిట్టుని ఉద్దేశించి 'పీక్కోండి' అని సీఐ మాట్లాడటం మీ దృష్టిలో తప్పా? ఒప్పా?" అని ప్రశ్నించారు.రాజకీయ నాయకుల్లా పోలీస్ అధికారి హోదాలో ఉండి, 'మీ ప్రభుత్వంలో ఇళ్లు కొట్టేశారని' అనడం ఏంటని నాని నిలదీశారు. పోలీసులా లేక కూటమి పార్టీ కార్యకర్తలా మాట్లాడుతున్నారా అని ధ్వజమెత్తారు.రిక్విజిషన్ లెటర్లు ఏవీ మున్సిపల్ అధికారులు ఇళ్లు కూల్చేటప్పుడు పోలీసు బందోబస్తుకు సంబంధించి కమిషనర్ సంతకం ఉన్న రిక్విజిషన్ లెటర్లు చూపాలని డిమాండ్ చేశారు. "కుమ్మరిగూడెంలో 200 ఇళ్లు, బందరులో 600 బడ్డీ కొట్లు కూల్చేశారు. వీటికి అనుమతులు ఎక్కడ ఉన్నాయి?" అని నిలదీశారు.భయం లేదు.. తగ్గేదే లేదు: ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, జైలుకు పంపినా ప్రజల కోసం చేసే పోరాటం ఆపే ప్రసక్తే లేదని, టీడీపీ నాయకుల దోపిడీ నుంచి ప్రజలను కాపాడటమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఆటవిక రాజ్యాన్ని అడ్డుకుంటాం మాజీ ఎమ్మెల్యేలుమాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ, సీఐ పరమేశ్వరరావు గతంలో అవినీతి ఆరోపణలపై సస్పెండ్ అయిన విషయాన్ని గుర్తు చేశారు. అక్రమంగా ఇళ్లు కూల్చుతుంటే అడ్డుకున్న పేర్ని కిట్టు పట్ల సీఐ వ్యవహరించిన తీరు అత్యంత హేయమని మండిపడ్డారు. మరో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ మాట్లాడుతూ, ఎస్పీ అబద్ధాలను నిజం చేసే ప్రయత్నం చేయకుండా, తప్పు చేసిన సీఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.పెడన, పెనమలూరు నియోజకవర్గాల సమన్వయకర్తలు ఉప్పాల రమేష్ (రాము), చక్రవర్తి మాట్లాడుతూ, నోటీసులు ఇవ్వకుండా ఇళ్లు కూల్చడం చట్టవిరుద్ధమని, దీనిపై ప్రశ్నిస్తే దౌర్జన్యం చేయడం సిగ్గుచేటని అన్నారు. పోలీసు వ్యవస్థ గౌరవాన్ని కాపాడాల్సిన వారే భక్షకులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లాలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుల రాజకీయాలు చేస్తే మచిలీపట్నం ప్రజలు బుద్ధి చెబుతారు

బండి రామకృష్ణ

## పేర్ని నానిపై జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిప్పులు

మచిలీపట్నం,( ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ మాజీ మంత్రి పేర్ని నానిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొబ్బరితోటలో జనసైనికుడి కట్టడం కూల్చివేత అంశాన్ని పేర్ని నాని అనవసరంగా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ.. "మా కుటుంబ సమస్యను మేం పరిష్కరించుకుంటాం, మధ్యలో మీకేం పని?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు.వివాదానికి కారకుడు పేర్ని నానినే..సదరు వివాదాస్పద స్థలంలో సమస్య తలెత్తడానికి ప్రధాన కారకుడు పేర్ని నానియేనని రామకృష్ణ ఆరోపించారు. గతంలో నాని అధికారంలో ఉన్న సమయంలో, కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో తన అనుచరుడితో లే-అవుట్ వేయించి అమ్మడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆ వివాదాస్పద లే-అవుట్‌లో ఒక ప్లాట్ కొనుగోలు చేయడం వల్లే నేడు మా జనసైనికుడు ఇన్ని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారుల చర్యలు – మా మద్దతు:నిబంధనలకు వ్యతిరేకంగా భవన నిర్మాణం జరుగుతుండటంతో మున్సిపల్ అధికారులు కట్టడాన్ని కూల్చివేశారని, దీనివల్ల మా జనసైనికుడికి జరిగిన నష్టానికి మేం కూడా బాధపడుతున్నామని తెలిపారు. బాధితుడిని ఎలా ఆదుకోవాలనే అంశంపై పార్టీ పరంగా తాము ఆలోచిస్తుంటే, పేర్ని నాని పరామర్శ పేరుతో అక్కడికి వెళ్లి రాజకీయాలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు.కుల రాజకీయాలపై ఆగ్రహం:"ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు నీకు కాపులు గుర్తుకు రాలేదా? పవన్ కళ్యాణ్ గారిని ఇష్టమొచ్చినట్లు తిట్టినప్పుడు ఆయన కాపు బిడ్డ అని తెలియదా?" అని రామకృష్ణ నిలదీశారు. ఇప్పుడు కాపులకు అన్యాయం జరిగిపోతుందంటూ గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. జనసేన పార్టీపై, పవన్ కళ్యాణ్ గారిపై కుల విమర్శలు చేస్తే మచిలీపట్నం ప్రజలు ఎవరూ నమ్మరని, మీ కుల రాజకీయాలకు కాలం చెల్లిందని ఆయన హితవు పలికారు.




# భీమ్ దీక్షలకు దిశా నిర్దేశం చేసిన మోకా సత్తిబాబు IPS



అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి

చదువు చదివించు విజ్ఞానం అందించు అనే రాజ్యాంగ నిర్మాత స్ఫూర్తిని ముందుకు నడిపించటమే అంబేద్కరియుల ప్రథమ కర్తవ్యంగా భీమ్ దీక్షలు ముందుకు కొనసాగించాలని ఎఐజి, మోక సత్తిబాబు పిలుపునిచ్చారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సమాజిక స్ఫూర్తి కలిగించే విధంగా మాత్రమే నిర్వహించాలని సూచించారు.అవనిగడ్డ ఏప్రిల్ 2 గురువారం సాయంత్రం ఎంబికె ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన భీమ్ దీక్షల సమావేశంలో మోకా సత్తిబాబు ఐపీఎస్. అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ పోలీస్ ట్రైనింగ్, వారి చేతుల మీదుగా 100 మందితో భీమ్ దీక్షల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.దోవా గోవర్ధన్ కృష్ణాజిల్లా మాల మహానాడు అధ్యక్షులు, బిఎస్ఐ ఉపాధ్యక్షులు అధ్య క్షతన జరిగిన కార్యక్రమంలో.ముఖ్య అతిథులు గా వై హరిబాబు. ద బుద్ధి సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు నేషనల్ ట్రస్టీ. బేతాళ శరత్



బాబు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పాల్గొన్నారు.తొలుత సీతాలంక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వేదిక వరకు ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా భీమ్ దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చదువు, శీలం ద్వారానే అత్యున్నత శిఖ రాలకు ఎదగడం జరిగిందని తద్వారా ఈ సమాజంలో ఉన్న కుల మతాల రుగ్మతలను తొల గించి స్వేచ్ఛ సమానత్వాలను అందించడం జరిగిందని, ఆ మహనీయుడి త్యాగాల ఫలితంగానే మను షుల్లో అసమానతలు స్త్రీ పురుషుల లింగ వివక్ష తొలగించబడ్డాయని అన్నారు.భీమ్ దీక్షా దారులు ప్రతిరోజు బిఆర్ అంబేద్కర్ రచనలు చదవాలని ఆ రచనలు ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని మంచి క్రమశిక్షణతో సేవాభావంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మువ్వల అన్వేష్, ప్రజా పోరాట సమితి అధ్యక్షులు, ఎంద్ర పా టి అశోక్, బి ఎస్ ఐ రాష్ట్ర కార్యదర్శి, భీమ్ దీక్ష దారి దాసి సీతారామరాజు, అంబేద్కర్ సిద్ధాంత ప్రచారకులు, చింతా ప్రసాద్, కోటే రామ్నాథ్, పల్లెం శాలేమ్ రాజు, మాల సంఘాల జేఏసీ జిల్లా నేత పంతగాని సురేష్. బత్తుల రాజు, వివిధ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా యేసుక్రీస్తు చేసిన త్యాగాలను స్మరించుకుందాం:మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

అవనిగడ్డ, ప్రజాభూమి ప్రతినిధి




అవనిగడ్డలో గుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువ మోసిన మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు గారు.అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని కోటగిరిలంక RCM చర్చి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు, గుడ్ ఫ్రైడే సందర్భంగా RCM చర్చి సంఘస్థులతో కలసి సిలువ మోస్తూ క్రీస్తుయేసు చూపించిన ప్రేమ, శాంతి, క్షమా గుణాలను మన జీవితాల్లో ఆచరిస్తూ, సమాజంలో మంచి విలువలను వ్యాప్తి చేయాలని ఈ పవిత్ర దినాన క్రీస్తు మార్గంలో నడుస్తూ, ధర్మం మరియు మానవత్వాన్ని కాపాడుదాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల లోని ప్రజా ప్రతినిధులు మరియు వివిధ హోదాలలోని పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, RCM చర్చి సంఘస్థులుపాల్గొన్నారు.

# దేశానికే తలమానికంగా అమరావతి నిలవనుంది

అవనిగడ్డ / ఘంటసాల ప్రజా భూమి ప్రతినిధి



దేశానికే తలమానికంగా రాజధాని అమరావతి నిలవనుందని ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గ కొనియాడారు.లోక్ సభ, రాజ్యసభలలో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా గురువారం సాయంత్రం చల్లపల్లిలో పడమర వీధిలో గల మండల జనసేన పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు చేసుకున్నారు. జనసేన పార్టీ ఆదేశాల మేరకు తోట కనకదుర్గ ఆధ్వర్యంలో పిఎసిఎస్ చైర్మన్, జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు పర్యవేక్షణలో దీపాలు వెలిగించి సంబరాలు చేశారు.ప్రమిదలలో దీపాలు వెలిగించి, సంతోషం వ్యక్తం చేయడంతో పాటు జై అమరావతి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయం ఎదుట టపాసులు పేలుస్తూ, హర్షం వ్యక్తం చేశారు. చైర్మన్ తోట కనక దుర్గ, బొందలపాటి వీరబాబు, బుల్లా కిషోర్ లు ఎన్డిఏ కూటమి ప్రభుత్వ విజయంగా అమరావతి బిల్లు ఆమోదాన్ని అభివర్ణించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో పార్లమెంటు సభ్యుల సహకారంతో రాజధాని బిల్లు ఆమోదం పొందిందని ఆనందం వ్యక్తం చేశారు. అమరావతి బిల్లు ఆమో దానికి సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా తోట కనకదుర్గ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో యువనేత మడమల రంజిత్ కుమార్, సీనియర్ నేత అనుమకొండ పూర్ణ చంద్రశేఖరరావు, పసుపులేటి రవికుమార్, బొందలపాటి సాంబశివరావు, పెనుమత్స కృష్ణారావు, మట్టా శ్రీనివాసరావు, యండగిరి త్రిమూర్తి బాబు, మట్టా నాగు లతో పాటు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులకు ఫ్రూట్స్ పంపిణీ

అవనిగడ్డ / కోడూరు ప్రజా భూమి ప్రతినిధి



గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని క్రైస్తవులు యేసు క్రీస్తు సిలువ యాత్రను నిర్వహించగా యాత్రగా వెళుతున్న క్రైస్తవులకు కోడూరు మండల వైఎస్ఆ ర్సిపి నేతలు ఫ్రూట్స్ ని అందజేశారు. స్థానిక వంతె న సెంటర్ వద్ద ప్రత్యేకంగా షామియానా ఏర్పాటు చేసి శిలువ యాత్రలో పాల్గొన్న క్రైస్తవులు అందరూ కూడా ఫ్రూట్స్ను పంపిణీ చేశారు. జడ్పిటిసి యాద వ రెడ్డి వెంకట సత్యనారాయణ, వైసీపీ మండల కన్వీనర్ పరిశే మాధవ రావు,నియోజవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న ప్రసాద్ , తిమ్మన వెంకట నాంచారయ్య, బండే నాగరాజు, మాలే నరేష్, తిమ్మన శివకుమార్, పోతుల నరేష్, పోతన పవన్ కళ్యాణ్ , యార్లగడ్డ ఓంకార్, కాగిత సువర్ణరాజు, తోట చంద్రశేఖర్, బొప్పన సోమేశ్వరరావు,మెండు అర్జున్ రావు తో పాటు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## అమరావతి గెలుపు సంబరాలు
# తాడిచర్ల గ్రామంలో ఘనంగా నిర్వహణ



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

కామవరపుకోట మండలం తాడిచర్ల గ్రామంలో పార్లమెంట్ మరియు రాజ్యసభలో అమరావతికి చట్టబద్ధత కల్పించిన సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమరావతి సాధన పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అబ్బూరి సూర్యప్రకాశరావు, అబ్బూరి లక్ష్మీనారాయణ, అబ్బూరి శ్రీధర్ అబ్బూరి నాగేశ్వరరావు, అబ్బూరి శ్రీను, వడ్లపూడి దుర్గాప్రసాద్, ఆరుమల్ల రాంబాబు,మనుకొండ బజార్, నల్లమోతుల శివ, బొర్రా రామకృష్ణ, గుళ్ళ సుబ్బారావు, కొప్పుల జయరాజు, యిమ్మడి బాను, పరసా రామకృష్ణ జుత్తుగా పండు మాధవరావు ఈ సందర్భంగా గ్రామంలో "జై అమరావతి జై తెలుగుదేశం జై చంద్రబాబు జై లోకేష్ జై పవన్ జై రోషన్ జై మహేషన్ జై బడేటి అంటూ నినాదాలతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. అమరావతి అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు అండగా ఉంటాం:మాజీ జెడ్పీటీసీ భరోసా



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి గ్రామం కాపుల బజారులో నాలుగు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన మురారి రాజు కుటుంబాన్ని మాజీ జెడ్పీటీసీ, జనసేన జిల్లా అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ శుక్రవారం పరామర్శించారు. రాజు మృతితో తీవ్ర విషాదంలో ఉన్న ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు.

**కుటుంబ పరిస్థితిపై ఆవేదన**

ప్రమాదంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందులను చూసి రవికుమార్ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఒక సాధారణ బైక్ యాక్సిడెంట్ నిండు ప్రాణాన్ని బలితీసుకోవడం, ఆ కుటుంబం వీధిన పడటం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గడ్డమణుగు రవికుమార్ మాట్లాడుతూ మురారి రాజు కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉండి, భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శిలువ యాగంతో గుడ్ ఫ్రైడే ఆచరణ



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో చర్చిలలో ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. గుడ్ ఫ్రైడే అనేది యేసుక్రీస్తు మానవాళి పాప విమోచనార్థం శిలువపై ప్రాణత్యాగం చేసిన రోజుగా గుర్తించబడుతుంది. ఈ రోజు క్రైస్తవులు ఉపవాసం ఉండి ప్రార్థనలు చేయడం, శిలువ యాగం నిర్వహించడం ద్వారా ప్రభువుపై తమ విశ్వాసాన్ని వ్యక్తపరుస్తారు. మండలంలోని రాజవరం గ్రామంలోని ఆర్సీఎం చర్చిలో విచారణ సహాయక గురువు సతీష్ యేసుక్రీస్తు జీవితం, త్యాగం గురించి సందేశం ఇచ్చారు. అనంతరం విశ్వాసులు శిలువ యాగం, శిలువ ముద్దు కార్యక్రమాలలో పాల్గొన్నారు. రాజవరం కొండపై ప్రారంభమైన శిలువ యాత్ర పిన్నమరెడ్డిపల్లి, నూగొండపల్లి, ఆగిరిపల్లి మీదుగా ఎస్ఎఫ్ఎస్ చర్చి వరకు సాగింది. సుమారు 200 మంది భక్తులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువు అల్లం ప్రతాపరెడ్డి, సహాయక గురువు ఎస్. సతీష్ కుమార్, కన్యస్త్రీలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నాసాలో రికార్డులో ప్రపంచవ్యాప్తంగా 2వ స్థానంలో నిలిచిన బాలాజీ నగర్ శ్రీ చైతన్య.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా




స్థానిక బాలాజీ నగర్ శ్రీ చైతన్య పాఠశాల అమెరికన్స్ నాసా లో (నేషనల్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్)31 దేశాలలో 29 వేల విద్యార్థులు పాల్గొనగా ప్రపంచవ్యాప్తంగా రెండవ స్థానాన్ని శ్రీ చైతన్య సాధించిందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మంత్రి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నాసా పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించేందుకు ఒక అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య పాఠశాల ల ఏ జీ ఎం పార్థసారథి, పాఠశాలల ఆర్.ఐ. ఉదయ భాస్కర్, ఉన్నత పాఠశాలలో కో ఆర్డినేటర్ వెంకటే శ్వరరావు, పాఠశాల డీన్ సుధాకర్, ఫిజిక్స్ హెచ్. ఓ. డి .వంశి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. శ్రీ చైతన్య విద్యార్థు లు మేధా సంపత్తి ఒక్క పాఠశాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రపంచ స్థాయిలో రికార్డుల ను సాధించడంలో ఎంతగానో తోడ్పడుతుందని ఈ నాసా రికార్డు చెప్పకనే చెప్పింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రి సత్యనారాయణ అన్నారు.

# రాజధానిగా అమరావతి చట్టబద్ధత లభించడంపై వర్షం వ్యక్తం

**భారతీయ జనతా పార్టీ.**



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి చట్టబద్ధత లభించడంపై ఏలూరు జిల్లా భారతీయ జనతా పార్టీ సభ్యులు ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు. ఏలూరు అశోక్ నగర్ లో గల పార్టీ కార్యాలయం వద్ద ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ 2014లో రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఇప్పటివరకు రాష్ట్రానికి లేని సందర్భంలో అమరావతికి శాశ్వత చట్టబద్ధత లభించడం పార్లమెంట్లో ఆనందాయకమని. పార్లమెంట్లో బిల్లు పెట్టి చట్టబద్ధతకు కృషిచేసిన నరేంద్ర మోడీ అమిత్యాలకు బిజెపి జాతీయ అధ్యక్షులకు అలాగే రాష్ట్రంలోని కూటమి నాయకులకు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలియజేశారు. అమరావతి రాష్ట్రానికి రాజధానిగా ఉండడం నచ్చని జగన్మోహన్ రెడ్డి మేము అధికారంలోకి వచ్చాక ఏదైతే అసెంబ్లీలో బిల్లు పెట్టారో అక్కడ మేము అసెంబ్లీలో అమరావతి బిల్లును రద్దు చేస్తామని మాట్లాడడం హాస్యాస్పదమని అజ్ఞానమని ఘాటుగా విమర్శించారు. అమరావతిని అవుట్ చేస్తానని జగన్ చెప్పడం చాలా దారుణమని, అమరావతిని కాదు అవుట్ చేసేది జగన్ని ఫేట్ అవుట్ చేయాలని ప్రజలను కోరుతున్నానని విక్రమ్ కిషోర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శులు నగరపాటి సత్యనారాయణ,గాది రాంబాబు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కట్నేని కృష్ణ ప్రసాద్,బాడిత నారాయణరావు,చేకూరి గణపతి, మండల అధ్యక్షులు బత్తిన గణేష్, కాలేశ్వర రావు, మోర్చాల జిల్లా అధ్యక్షులు అదబాక నాగ సురేష్,కుసుమ కుమారి,తోట వరప్రసాద్, లక్కోజు అనిల్ ఆచార్య, సర్వేశ్వరా వు సీనియర్ నాయకులు పసుపులేటి మనోహ ర్ ప్రసాద్, నడపన దాన భాస్కర్, నున్న శ్రీనివా స్,మరక రామకృష్ణ, ముద్దాని జ్యోతి, శ్రీకృష్ణ దేవరాయలు,మండల జిల్లా రాష్ట్ర వివిధ బాధ్యతలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతి బిల్లు ఆమోదం.. జీలుగుమిల్లిలో బీజేపీ ఘన సంబరాలు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన సందర్భంగా మండలంలో బీజేపీ నాయకులు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా సంబరాలు నిర్వహించారు. చాత్రాతి ప్రసాద్ నివాసం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు కార్యకర్తలకు పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ బిల్లుకు పూర్తి మద్దతు ఇచ్చి ఆమోదానికి కీలక పాత్ర పోషించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి దూరదృష్టి నాయకత్వం వల్లే రాష్ట్రానికి స్థిరమైన రాజధాని దిశగా ముందడుగు పడిందని పేర్కొన్నారు. అమరావతి రాజధాని నిర్ణయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజల దీర్ఘకాల ఆశలు నెరవేరే దిశగా ఇది కీలక నిర్ణయమని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ముందుకు సాగుతున్నాయని భవిష్యత్తులో మరణి అభివృద్ధి కార్యక్రమాలకు అమలు చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కరిబండ్ల నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొర్రగం వెంకటలక్ష్మి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ కొండేపాటి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు గుడ్ల రాంబాబు, జిల్లా సీనియర్ నాయకులు చాత్రాతి ప్రసాద్, ఎస్టీ మోర్చా నాయకురాలు వంక కాంచనమాల, సీనియర్ నాయకులు కొండపల్లి ప్రసాద్, గడ్డం మణు గు సత్యనారాయణ( దత్తుడు) కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, పులగం సుబ్బారెడ్డి, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతి రాజధాని బిల్లు ఆమోదం - పోలవరంలో ఘనంగా సంబరాలు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో ఆనందోత్సాహాల మధ్య సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు దీపాలు వెలిగించి హర్షం వ్యక్తం చేస్తూ ఈ చారిత్రాత్మక విజయాన్ని స్వాగతించారు. ఈ బిల్లుకు పూర్తి మద్దతు ఇచ్చి ఆమోదానికి కీలక పాత్ర పోషించిన నరేంద్ర మోదీ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్య



మంత్రి పవన్ కళ్యాణ్ కి ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమరావతి రాజధాని బిల్లు ఆమోదం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ నిర్ణయం రాష్ట్రానికి స్థిరమైన పరిపాలనకు పునాది వేస్తుందని, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ప్రజల దీర్ఘకాల ఆశలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, ఉపాధ్యక్షుడు కొప్పుల శ్రీకాంత్, కూటమి నాయకులు తమ్మన సాంబ శివరావు, సరియం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాల రక్షణకు నూజివీడు రూరల్ పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ కె.వి.వి. ఎన్.వి. ప్రసాద్ పర్యవేక్షణలో నూజివీడు రూరల్ పోలీసులు విగ్రహాల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామీణ సీఐ కె. రామ కృష్ణ, ఎస్ఐలు లక్ష్మణ్ బాబు, జ్యోతిబాసు సిబ్బందితో కలిసి గొల్లపల్లి, మోర్సపూడి, జంగాగూడెం, మీర్జాపురం గ్రామాల్లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలను పరిశీలించారు.



ఈ సందర్భంగా విగ్రహాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, రాత్రి వేళల్లో సరిపడ వెలుతురు కల్పన, పరిసరాల పరిశుభ్రతపై కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని, విగ్రహాలకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## రావులపాలెం మండలంలో ప్రత్యేక అధికారుల నియామకం

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎంఎస్ నెం.47 పీఆర్ఆర్‌డీ (ఈఆర్) శాఖ తేది 11.03.2026 ప్రకారం పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ నేపథ్యంలో డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రావులపాలెం మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఆర్సీ నెం.25813/26–ఙా2, తేది 02.04.2026 ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆ ఉత్తర్వుల మేరకు నియమితులైన అధికారులు శుక్రవారం ఉదయం తమ తమ గ్రామాల్లో బాధ్యతలు స్వీకరించారు. రావులపాడు, ముమ్మిడివరప్పాడు గ్రామాలకు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, రావులపాలెంకు ఎంఆర్ఓ ముక్తేశ్వరరావు, ఈతకోట, దేవరపల్లి గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో వీరేష్, గోపాలపురం, ఎల్.పోలవరంకు డిప్యూటీ ఎంపీడీవో అమరనాథ్ బాధ్యతలు చేపట్టారు. అలాగే ఊబలంక, పొడగట్లపల్లి గ్రామాలకు ఏఓ మంగతాయారు, కేతరాజుపల్లి, కొమరాజులంక గ్రామాలకు డీటీ శ్రీనివాస్, వెదిరేశ్వరం గ్రామానికి ఏఓ (ఏజీ) లావణ్య నియమితులై విధుల్లో చేరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ పరిపాలనలో అంతరాయం లేకుండా చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## నూతన ముత్యాలమ్మ తల్లి ఆలయానికి శంకుస్థాపన

ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామంలో ప్రధాన రహదారి పక్కన నూతన ముత్యాలమ్మ తల్లి ఆలయానికి ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్పరాజు మరియు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు హాజరై అమ్మవారికి పసుపు కుంకుమ మరియు నవ ధాన్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్నాయిగూడెం ఆలయ కమిటీ సభ్యులు అతిథులను పుష్పగుచ్ఛం మరియు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ యూనివర్సిటీలో ప్రో వైస్ ఛాన్సలర్ల బాధ్యతలు స్వీకారం



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ప్రో వైస్ ఛాన్సలర్లుగా డా. గుత్తా సాంబశివ రావు, డా. సి.హెచ్ నాగ భాస్కర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. వీరు ఇంతకుముందు పలు ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రిన్సిపాల్లుగా పనిచేసి విశేష అనుభవం సంపాదించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ డా. రావి వెంకట రావు, వైస్ ఛాన్సలర్ డా. కే.ఆర్.ఎస్ సాంబశివ రావు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పంచాయతి పాలక వర్గానికి ఘనంగా వీడ్కోలు సభ



ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

ఎటపాక పంచాయతీ లోని గత ఐదు సంవత్సరాలుగా పనిచేసిన సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు ఈరోజు రాష్ట్ర నాయకులు ముమ్వ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎటపాక మేజర్ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ గా నియమించబడిన మండల యం పిడివోను పుష్పగుచ్ఛంతో సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరరావు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, ఐటీడీపీ చాంపియన్ బాచినేని శ్రీకాంత్, పసుపులేటి రాంబాబు , వార్డ్ మెంబర్లు అలవాల వెంకట్రావు , ఊకె రవి, సీసం వెంకటేశ్వర్లు , కొండిపాటి శ్రీనివాసరావు ,పెద్దినేని వరలక్ష్మి, కాక. చిన్నక్క ,మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉసులుమర్రులో మంత్రి కందుల దుర్గేష్ విస్తృత పర్యటన

- వివిధ అభివృద్ధి పనుల పరిశీలన.. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం
- నిడదవోలు విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఘన స్వాగతం పలికిన మంత్రి దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ శుక్రవారం నిడదవోలు నియోజకవర్గంలోని పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆరోగ్య కేంద్రం పనుల పరిశీలన:నేషనల్



హెల్త్ మిషన్ నిధులు రూ. 36 లక్షలతో నిర్మిస్తున్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరువ కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. గోదావరి తీరంలో సౌకర్యాల కల్పన: ఉసులుమర్రు వద్ద గోదావరి నది రేవు



మెట్లపై భక్తులు, స్థానికుల సౌకర్యార్థం నిర్మిస్తున్న షెడ్ పనులను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. ఎండ, వానల నుండి రక్షణ పొందేలా ఈ షెడ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రహదారి వెడల్పుపై హామీ: ఉసులుమర్రు గ్రామంలోని ప్రధాన రహదారికి సంబంధించి 18 ఫీట్ల వెడల్పుకు బదులుగా ప్రస్తుతం 12 ఫీట్ల రహదారి మాత్రమే మంజూరైన విషయాన్ని స్థానికులు మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి దుర్గేష్ భవిష్యత్ లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, నిబంధనల ప్రకారం పూర్తిస్థాయి వెడల్పుతో కూడిన 18 ఫీట్ల ప్రధాన రహదారి మంజూరుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌కు స్వాగతం:అంతకుముందు నిడదవోలు విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు మంత్రి కందుల దుర్గేష్ ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ కూటమి నాయకులతో కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పలు ప్రాంతీయ అంశాలపై చర్చించారు. ఈ పర్యటనలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లొల్ల లాకుల ఆధునీకరణకు రూ.74.20 కోట్ల మంజూరు

## కోనసీమ రైతులకు శుభవార్త

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న లొల్ల లాకుల ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గోదావరి సెంట్రల్ డెల్టా వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా ఆత్రేయపురం గ్రామం సమీపంలోని జీసీ ప్రధాన కాలువ కెఎమ్.13.200 వద్ద ఉన్న లొల్ల, రాలి వేర్, లాక్స్ మరియు వంతెనల దిగువ భాగంలో డిఎల్ఆర్బి పునర్నిర్మాణానికి రూ.74.20 కోట్ల పరిపాలనా అనుమతిని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధుల మంజూరుపై కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిధుల మంజూరులో విశేష కృషి చేసిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును స్వయంగా కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి లొల్ల లాకుల ఆధునీకరణపై ప్రత్యేక దృష్టి సారించారని, ఆయన చేసిన నిరంతర ప్రయత్నాలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ అమలుతో



లొల్ల లాకుల నుంచి మూడు పంట కాలువలను పునర్నిర్మించడంతో సుమారు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. అదేవిధంగా అమలాపురం - బొబ్బర్లంక రహదారిలో లొల్ల లాకుల సమీపంలో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి కూడా ఈ నిధులు వినియోగించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా అమలాపురం పార్లమెంట్ పరిధిలోని కోనసీమ ప్రాంతానికి చెందిన ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 16 మండలాల రైతులకు పెద్ద ఎత్తున లాభం చేకూరనుంది. సాగునీటి సదుపాయాలు మెరుగుపడటంతో వ్యవసాయోత్పత్తి పెరగడంతో పాటు రైతుల ఆర్థిక స్థితి కూడా బలోపేతం కానుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. లొల్ల లాకుల ఆధునీకరణతో కోనసీమలో వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి అందుతుందని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నెల్లిపాక పంచాయతి పాలక వర్గానికి ఘనంగా వీడ్కోలు



ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక

మండల పరిధిలోని నెల్లిపాక పంచాయతీ లోని గత ఐదు సంవత్సరాలుగా పనిచేసిన సర్పంచ్ కొర్స భద్రమ్మ మరియు వార్డు మెంబర్లకు ఈరోజు నెల్లిపాక గ్రామస్తులు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమును ఉద్దేశించి వార్డ్ సభ్యులు పుట్టి రమేష్ బాబు మాట్లాడుతూ సర్పంచ్ గా భాధ్యతలు తీసుకున్నదగ్గరనుండి రోడ్లు వేపించడం , త్రాగునీరు ఏర్పాటు , స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు మరియు అనేక పంచాయతి అభివృద్ధి పనులు చేసారని తెలియజేసారు. పూల మాలలతో, పుష్పగుచ్చాలతో గ్రామస్తులు పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్స భద్రమ్మ, వార్డ్ మెంబర్లు పుట్టి రమేష్ బాబు , ముదిగొండ సునీత, వుకే వెంకటలక్ష్మి ,మానికల వీరస్వామి గ్రామస్తులు ఏలూరి వెంకన్న మరియు బొల్లా రమేష్ పాల్గొన్నారు.

## సరిపల్లిలో బహిరంగ సిలువ మార్గం



ప్రజా భూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం సరిపల్లిలో శుక్రవారం గుడ్ ఫ్రైడ్ సందర్భంగా సరిపల్లి గ్రామంలో బహిరంగ సిలువ మార్గం శాంతి నగర్ విచారణ ఫాదర్ రెవ. పాల్ నత్త ఆధ్వర్యంలో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో యేసుక్రీస్తు వారు పడిన సిలువ పాటులను వివరించారు, ఈ కార్యక్రమం లో జి. సురేష్ బాబు, పాస్టర్ బి. ఫ్రాన్స్ , పాస్టర్ యం. విజయరాజు, పాస్టర్ పి రాజు, జి. శ్రీను,నల్లా ధర్మరాజు, జంగా రమేష్, బి. సాగర్, పి బాబులు, జి. సుబ్బారావు మరియు విశ్వాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా రత్న ప్రవీణ్ ను సత్కరించిన పలువురు ప్రముఖులు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఉపాధ్యాయ జె.ఎ.సి రాష్ట్ర కార్యదర్శి, డొక్క సీతమ్మ జాతీయ పురస్కార గృహీత ఆంధ్ర సేవా రత్న కరాటం ప్రవీణ్ ను రాష్ట్ర సర్పంచ్ ల సమైఖ్య కార్యదర్శి పి.సునీత, ఏడుకొండలు,గంగుమల్ల ఏసుబాబు, పి.శ్యామ్,ఎస్. ప్రవీణ్ కుమార్,రాయుడు శ్రీరామచంద్ర మూర్తి,వై.వరప్రసాద్, సి.హెచ్.జాన్‌పాల్, సి.హెచ్.శంకరమూర్తి,సమ్సోను,మనోహర్ తదితరులు అభినందనలు తెలియజేసి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతు రాజకీయ(సర్పంచ్)ఉద్యోగ అసోసియేషన్ లో ఉంటూ హక్కుల కోసం పాటుపపడ్డారని అన్నారు.భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు.

## లోక క్షేమం కోరుతూ తాళ్లపూడిలో సిలువ యాత్ర

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ప్రేమ త్యాగంతో శిలువ వేయబడిన యేసయ్యను లోక క్షేమం కోసం స్మరించుకుంటూ తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం నిత్యాసహాయ గోదావరి మేరీమాత పుణ్య క్షేత్రం ఫాథర్ జాన్ అద్వర్యం లో గుడ్ ఫ్రై డే సందర్భన్గా సిలువ యాత్ర చేపట్టారు. తాళ్లపూడి లోని పాత శ్రీదేవి థియేటర్ వద్ద నుండి వేగేశ్వరపురం లోని గోధావరి నది తీరం లో గల గోధావరి మేరీ మాత ఆలయం వరకు సిలువ యాత్ర సాగింది. క్రీస్తు భక్తులు పాటలతో, ప్రార్ధనలు చేసుకుంటూ తాళ్లపూడి నుండి వేగేశ్వరపురం మీదుగా సాగింది.

# డయాలసిస్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

- కిడ్నీ బాధితులకు తీరనున్న కష్టాలు.
- మంత్రి వాసంశెట్టి సుభాష్.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రామచంద్రపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆరు పడకల డయాలసిస్ సెంటర్ భవన నిర్మాణానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణానికి రూ.16 లక్షల సిఆర్ఎస్ నిధులు ద్వారా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన



వైద్య సేవలు అందించడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని తెలిపారు. డయాలసిస్ వంటి అత్యవసర చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులను ఈ సెంటర్ తొలగిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆరోగ్య రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నారా లోకేష్ , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతమవుతోందని అన్నారు. ఈ డయాలసిస్ సెంటర్ ద్వారా కిడ్నీ రోగులకు తక్కువ ఖర్చుతో, సులభంగా చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రవీణ్,స్థానిక, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఏలేరు జలాశయాన్ని పరిశీలించిన

# కాకినాడ జిల్లానూతన కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి..

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం కాకినాడ జిల్లాను అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఏలేశ్వరం లోని ఏలేరు జలాశయాన్ని కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జలాశయంలోని ప్రస్తుత నీటి సామర్థ్యం, ఏలేరు జలాశయం నుంచి తాగునీటి సరఫరా, పోలవరం ఎల్ఎంసి ద్వారా వచ్చే నీళ్లు, పంటకు దిగువకు విడుదల చేస్తున్న నీరు, రోజువారి మెయింటినెన్స్ వంటి వివరాలను ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న పవర్ హౌస్ ను పరిశీలించి, పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా ఏలేరు జలాశయానికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఉపాధి హామీ పని ద్వారా శుభ్రం చేయించాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవో వర్మ కు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నేడు ఏలేరు జలాశయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఏలేరు జలాశయం నీటి సామర్థ్యం, తాగునీటి సరఫరా, పోలవరం ఎల్ఎంసీ ద్వారా వస్తున్న నీటి వివరాలు, దిగువకు విడుదల చేస్తున్న సాగు నీటి వివరాలను స్థానిక ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రతియేటా దిగువకు 60 వేల హెక్టార్లకు అవసరమైన నీటిని విడుదల చేయడం జరుగుతుందని రోజువారి మైఇంటినెన్స్ కు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలకు సంబంధించి చర్యలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాను అభివృద్ధి దశగా నడిపించే చర్యలో భాగంగా నేడు క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు ఆయన వివరించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఏలేశ్వరం తహసీల్దార్ కె.కుస రాజు, ఎంపీడీవో వర్మ; ఏలేరు జలాశయం ఈఈ కాశీ వెంకటేశ్వరరావు, డీఈలు డి. శ్యాంప్రసాద్, తమ్మయ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ జి నాగ వెంకటేశ్వరరావు ఇతర అధికారి తదితరులు పాల్గొన్నారు.

# భూహక్కులకు భరోసా - రైతులకు రాజముద్రతో పాసుపుస్తకాల పంపిణీ

### "మీ భూమి-మీ హక్కు" కార్యక్రమంతో వివాదాలకు చెక్, రైతుల్లో ఆనందం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

భూసంబంధిత సమస్యలు లేకుండా పారదర్శకంగా పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. రీసర్వే పూర్తైన గ్రామాల్లో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ వేగంగా కొనసాగుతోందని, రైతుల హక్కులను కాపాడుతూ తప్పులేని పాసుపుస్తకాలు అందించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలని ఆదేశించారు. చిన్న పొరపాట్లు





ఉన్నా సరిచేసి అందిస్తామని భరోసా ఇస్తూ, ప్రతి నెలా "మీ భూమి-మీ హక్కు" కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆగిరిపల్లి మండలం కలటూరు గ్రామంలో నిర్వహించిన "మీ భూమి-మీ హక్కు" కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని 453 మంది రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. మిగతా పుస్తకాలను కూడా త్వరితగతిన అందించేందుకు అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# పశ్చిమ లో 20 మండలాల్లో 409 పంచాయతీలకు ప్రత్యేక అధికారులు నియామకం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా లోని 20 మండలాల లో గల 409 గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారులు నియామకం జరిగినట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వెలువడిన ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ 2వ తేదీతో సర్పంచుల పాలన ముగియడంతో మూడో తేదీ నుంచి ప్రత్యేక అధికారుల పాలన మొదలైనట్లే లెక్క. మండలంలోని మండల స్థాయి అధికారులైన తాసిల్దార్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఇటీవల సచివాలయాలకు పదోన్నతి పై నియమితులైన డిప్యూటీ ఎంపీడీవోలు, పశు వైద్యాధికారులు, వ్యవసాయ శాఖ మండల ఏవోలు, ట్రాన్స్కో ఏఈలు, ఎంఈఓ లు, ఏఈలు, ఐసిడిఎస్ అధికారులు, సి ఎస్ డి టి లు, ఎంపీడీవో ఆఫీస్ ఏవోలు, హౌసింగ్ అధికారులు ప్రత్యేక అధికారులుగా నియమితులైనట్లు తెలిసింది.

సర్పంచులకు ఉండే చెక్ పవర్ అధికారాలు ఈ ప్రత్యేక అధికారులకు సంక్రమిస్తాయి. ఈ ప్రత్యేక అధికారుల పాలన మళ్లీ సర్పంచులు ఎన్నికలు జరిగి పాలకవర్గం బాధ్యతలు చేపట్టే వరకు ఉంటుందని ప్రభుత్వ అధికారులు చెప్పారు.

## విద్యుత్ ఘాతంలో పశువులు మృతి

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు



మండలంలోని శివకాశి పురం సబ్ స్టేషన్కు ఎదురులో శుక్రవారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఐదు పశువులు మృతి చెందాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సాయంత్రం ఐదు గంటల సమయంలో ఒక్కసారిగా భారీ ఎత్తున ఎగిసపడిన గాలి దుమారంతో విద్యుత్ తీగలు తెగిపడటంతో సమీపంలోని వేల్పుల శ్రీనుకు చెందిన ఐదు పశువులు మృతి చెందాయి. అనుకోకుండా జరిగిన విద్యుత్ ఘాతంలో తన ఐదు పశువులు మృతి చెందటంతో శ్రీను నష్టపోవడం జరిగింది. ఇదేవిధంగా ఈ గాలి దుమారం తిరు మలపురం, కన్నాయి గుట్ట ప్రాంతాలలో భారీ వృక్షాలు నేలకొరిగాయి. కళ్ళల్లో ఆరబెట్టిన మిర్చి, మొక్కజొన్న ,కందు లు వంటి పంటలన్నీ తడిసి ముద్దయి రైతాంగానికి తీరని నష్టం జరిగింది.

## శబరి నదిలో యువకుడి గల్లంతు

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం



శబరి నదిలో స్నానానికి వెళ్లి యువకుడి గల్లంతు అయిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాల్లోకెళ్తే రాజుపేట కాలనీ గ్రామానికి చెందిన బుర్ర శివరామకృష్ణ (19) అనే యువకుడు ఆ యువకుడికి బామ్మర్ది వరస అయ్యే గూటాల రాహుల్ అనే యువకుడు, ఇరువురు శబరి బ్రిడ్జి వద్ద స్నానానికి వెళ్లారు. స్నానం చేస్తున్న క్రమంలో శివరామకృష్ణ లోతులోకి వెళ్లిపోయి మునిగిపోయాడు, దీంతో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక మత్స్యకారుల పడవల సాయంతో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ గల్లంతు అయిన యువకుడు బాడీ లభ్యం కాలేదు.

## రావులపాలెంలో ప్రజాదర్బార్ ప్రజా సమస్యల పరిష్కారానికి సంజీవ్ కృషి



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

కొత్తపేట నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి మరో ముందడుగు పడింది. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు, తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు బండారు సంజీవ్ శుక్రవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అందుబాటులో లేని సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినిపించారు. మొత్తం 32 వినతులు అందగా, వాటిని సంజీవ్ శ్రద్ధగా పరిశీలించారు. వాటిలో కొన్నింటిని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వెంటనే తెలియజేసి తక్షణ పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. మిగిలిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ, "ఎమ్మెల్యేకు చేదోడువాదోడుగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. వారి సమస్యలు పరిష్కారం కావడం నా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నందుకు స్థానికులు సంజీవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఆరు గ్రామాలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో బాధ్యతలు.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.

సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు, కాజులూరు మండల అభివృద్ధి అధికారి జాగరపు రాంబాబు శుక్రవారం మండల పరిధిలో ఆరు గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. మండలానికి చెందిన ఆర్యవటం, గొల్లపాలెం, కాజులూరు, కుయ్యేరు, మంజేరు, పెనుమళ్ళ గ్రామాలకు రాంబాబుని ప్రత్యేక అధికారిగా నియమించారు. ఐదు సంవత్సరాలు పాటు కాజులూరు మండలంలో గ్రామ సర్పంచులు గా పదవి బాధ్యతలు నెరవేర్చిన వారి పదవీకాలం గురువారంతో ముగియడంతో ఎంపీడీవో రాంబాబు ఆయా గ్రామాల్లో శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. దీంతో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన రాంబాబుకి ఆయా గ్రామాల అధికారులతో పాటు కూటమి ప్రభుత్వానికి చెందిన పలువురు శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రేమతాత్వానికి నిదర్శనం ఏసుక్రీస్తు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ప్రేమతాత్వాన్ని ప్రపంచానికి చాటిన ఏసు చరిత్రను గుడ్ ఫ్రైడే సందర్భంగా స్మరించుకుంటూ అన్నదేవరపేటలో క్రీస్తు సోదరులుకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద యువగళం ఆధ్వర్యంలో శీతలపానియాలు అందించారు. ఆర్.సి.ఎం చర్చ్ ఫాదర్ ఎలిషియా అద్వర్యం లో శిలువ మోసే కార్యక్రమాన్ని చేపట్టారు. క్రీస్తు సోదరి సోదరిమణులు అందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలను కాకర్ల సత్యేంద్ర తెలిపారు. కూచిపూడి గణేష్, ఐనలా గోపి, బొట్టా నరేంద్ర, బొట్టా శ్రీను తదితరులు క్రీస్తు భక్తులతో పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే - ప్రభుత్వ లక్ష్యం

### సేవా సంస్థలు తోడ్పాటు సమాజంలో మార్పుకు నాంది.

### మంత్రి వాసంశెట్టి సుభాష్



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.

కాజులూరు మండలం జగన్నాథగిరిలో పేద ప్రజలకు చేయూతగా, అనాధలకు రక్షకంగా నిలుస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. పి-4 కార్యక్రమంలో భాగంగా "మార్గదర్శి బంగారు కుటుంబం"లో భాగంగా ఒక పేద కుటుంబానికి నూతన గృహ నిర్మాణానికి ఫౌండేషన్ అందించిన సహాయం ప్రశంసనీయమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్మించిన నూతన గృహం గృహప్రవేశ కార్యక్రమానికి మంత్రి హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, నారా లోకేష్ మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగవంతంగా అమలవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాజులూరు ఎంపీడీవో రాంబాబు , సొసైటీ పర్సన్ నల్లా వసంత హరిణి ,పి. రాజా,తెలుగుదేశం పార్టీ నాయకులు ధవులూరు సురేష్, యాళ్ళ సత్తిబాబు,అమలకంటి సత్తిబాబు,చిక్కాల దొరబాబు,బోండా వెంకన్న,గొప్పన లక్ష్మి, సొసైటీ అధ్యక్షులు కొండమూరి సత్యనారాయణ,సంపతి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## "ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహణ"

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం





అనంతపురంలోని రామ్‌నగర్‌లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన "ప్రజాదర్బార్" కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు తమ సమస్యలను మంత్రికి తెలియజేశారు. మంత్రి స్వయంగా వారి సమస్యలను శ్రద్ధగా విని వినతిపత్రాలను స్వీకరించారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, వజ్రకరూర్ గ్రామ మాజీ సర్పంచ్ దస్తగిరి మంత్రికి అర్జీలను సమర్పించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ముఖ్యమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పయావుల పేర్కొన్నారు.

## 6 నుండి పాలీసెట్ కు ఉచిత శిక్షణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పదో తరగతి పరీక్షలకు హాజరై పాలిటెక్నిక్ లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ హరినాథ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలీసెట్ -2026లో అర్హత సాధించేందుకు వీలుగా ఈ నెల 6వ తేదీ నుండి 24వ తేదీ వరకు స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు ఉచిత శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. అలాగే శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. పాలీసెట్ లో అధిక మార్కులు సాధించడానికి అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే పాలీసెట్ పరీక్ష దరఖాస్తు చేసుకొనే విద్యార్థులకు కళాశాలలో హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. పాలీసెట్ -2026 దరఖాస్తునకు చేసుకోవడానికి ఏప్రిల్ 9 ఆఖరి తేదీ కాగా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ 10వ తరగతి హాల్ టికెట్టు, ఆధార్ కార్డు , మొబైల్ ఫోన్ తీసుకుని కళాశాలలోని హెల్ప్ లైన్ సెంటర్ కు రావాలని సూచించారు. ఈ నెల 25వ తేదీన పాలీసెట్ -2026 ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. స్థానిక హిందూపురం మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్, ఈసీఈ చేరు విద్యార్థులకు సంవత్సరానికి 20,000/- విప్రో వింగ్స్ స్కాలర్ షిప్ సౌకర్యం ఉందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలను సంప్రదించాలని ఆయన సూచించారు.

## త్రీటౌన్ పోలీసులు డాగ్ స్క్వాడ్ ద్వారా బస్టాండు, రైల్వేస్టేషన్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ పార్సిల్ కార్యాలయంలో డాగ్ స్క్వాడ్ ద్వారా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. నార్కోటిక్స్ కనుక్కోవడంలో తర్ఫీదు పొందిన జాగిలంతో విస్తృత తనిఖీలు, అనుమానితులు, వారి బ్యాగులు, లగేజీలను క్షుణ్ణంగా చెకింగులు చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ పార్సిల్ కార్యాలయంలో డాగ్ స్క్వాడ్ ద్వారా స్థానిక త్రీటౌన్ పోలీసులు విస్తృతంగా తనిఖీ లు చేపట్టారు. సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం నుండీ తనిఖీలు చేపట్టారు. డ్రగ్స్ నియంత్రణే లక్ష్యం గా తనిఖీలు కొనసాగాయి అన్నారు. నార్కోటిక్స్ పసిగట్టడంలో తర్ఫీదు పొందిన టైగర్ జాగిలం ద్వారా విస్తృత తనిఖీలు చేశారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కల్గకుండా ఈ తనిఖీలు కొనసాగాయి. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా లోతుగా చెక్ చేశా రు. అనుమానాస్పదులు, వారి లగేజీలను టైగర్ జాగిలం ద్వారా లోతుగా తనిఖీ చేశారు. ఏదైనా మాదక ద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 లేదా 112 కు సమాచారం అందించాలని ప్రజలకు మూడవ పట్టణ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## చర్చిల్లో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ, పరిసర ప్రాంతాల్లో శుక్రవారం చర్చిల్లో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని సిఅండ్ ఐజి మిషన్ కాంపౌండ్ చర్చిలో శిలువలో యేసుక్రీస్తు చేసిన త్యాగాన్ని, గుడ్ ఫ్రైడే విశిష్టతను పాస్టర్ రవి కిరణ్ తెలిపారు. అలాగే యేసు ప్రభువు మానవాళికి అందించిన సేవలు, మానవ నడవడిక తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చి కార్యదర్శి డాక్టర్ నాగేంద్ర కుమార్, అరుణ్ కుమార్, సాల్మాన్ రాజ్, దేవరాజ్, ఆంజనేయులు, రూబెన్ పాల్, జార్జ్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## అనంతపురం పాతూరులో నూతన మోడల్ పోస్టాఫీస్ భవనం నిర్మాణానికి కేంద్రానికి ఎంపీ అంబికా విజ్ఞప్తి

### కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కి వినతిపత్రం అందజేసిన ఎంపీ అంబికా

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం పాతూరులో 1905 సంవత్సరంలో నిర్మించబడి ఉన్న పోస్టాఫీస్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో అక్కడ నూతన మోడల్ పోస్టాఫీస్ భవనం నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అనంతపురం లోక్‌సభ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ కి అధికారికంగా లేఖను అందజేశారు. అనంతపురం పాతూరులో ఉన్న పోస్టాఫీస్ అక్కడి ప్రజలకు మాత్రమే కాకుండా సమీపంలోని బుక్కరాయ సముద్రం మండల ప్రజలకు కూడా పోస్టల్ సేవలను అందించే ప్రధాన కేంద్రంగా పనిచేస్తోందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న పోస్టాఫీస్ భవనం పూర్తిగా పాడైపోయి వినియోగానికి అనుకూలంగా లేకపోవడంతో ప్రజలకు సరైన సేవలు అందించడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక సౌకర్యాలతో నూతన మోడల్ పోస్టాఫీస్ భవనం నిర్మాణం అత్యవసరమని ఆయన కేంద్ర మంత్రికి వివరించారు. కాబట్టి అనంతపురం పాత ఊరులో నూతన మోడల్ పోస్టాఫీస్ భవనం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని కలిసి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మెరుగైన పోస్టల్ సేవలు అందేలా, నేటి బ్యాంకింగ్ వ్యవస్థకు తగ్గట్లుగా ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదం తెలపాలని ఎంపీ అంబికా కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని కోరారు.

## తునిలో జిల్లా కలెక్టర్ పర్యటన

తుని, ప్రజాభూమి ప్రతినిధి :



జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం తుని పట్టణానికి సంబంధించి డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదించిన ఎస్ అన్నవరం రామకృష్ణ నగర్ కాలనీ వెనుక ఉన్న కొండ పోరంబోకు స్థలాన్ని పరిశీలించారు. స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మురుగునీటి శుద్ధి కర్మాగారం (ఎస్.టీ.పీ) ఏర్పాట్లు భాగంగా అవసరమైన స్థల సేకరణకు సంబంధించి తుని పట్టణం పరిధిలో ఉప్పరావు కాలనీ వెనుక ఉన్న స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, అధికారులు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మురుగునీటి శుద్ధి కర్మాగారం (ఎస్.టీ.పీ) ద్వారా నివాస, వాణిజ్య, పారిశ్రామిక వనరుల నుంచి వచ్చే మురుగునీటిని శుద్ధి చేసే లక్ష్యంతో ఏర్పాటు చేయనున్న ప్రాజెక్టు అవసరమైన భూసేకరణ సేకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఇందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట తుని తహసీల్దార్ జీ.వి.ఎస్.ప్రసాద్, తుని కమిషనర్ --- ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈలతో యువతకు ఉపాధి

### -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ప్రజాభూమి ప్రతినిధి,పెనుకొండ/శ్రీసత్యసాయి

రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఆసక్తి కలిగిన యువత ముందుకొస్తే సబ్సిడీ రుణాలు అందజేసి, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటుకు వెన్నుదన్నుగా ఉంటామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మండలంలోని కొండంపల్లి గ్రామంలో ఫెర్టిలైజర్స్, పౌల్ట్రీ ఫీడ్ విక్రయ శాలలను మంత్రి సవిత శుక్రవారం ప్రారంభించారు. అనంతరం తనను కలిసి విలేకరులతో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటి నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన యువతతో చిన్న, మధ్యతరహా పరిశ్రమ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందజేసి, వారికి వెన్నుదన్నుగా నిలువనుందని మంత్రి సవిత వెల్లడించారు.

### కూటమి రాకతో పంచాయతీలకు పూర్వవైభవం

వైసీపీ పాలనలో నిధుల లేమితో పంచాయతీల్లో పాలన పడకేసిందని మంత్రి సవిత మండిపడ్డారు. పాడైపోయిన వీధి బల్బులను సైతం మార్చడానికి కూడా వీలుండేది కాదన్నారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో ఎందరో వైసీపీ సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మరెందరో చేసిన అప్పులు తీర్చడానికి కూలీలుగా మారిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను ఆనాటి జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టించారన్నారు. పంచాయతీలను దౌర్జన్యంగా గెలిపించుకోవడంలో ఉన్న శ్రద్ధ నిధులివ్వడంపై లేదని జగన్ నుద్దేశించి విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాకతో పంచాయతీలకు పూర్వవైభవం ప్రారంభమైందన్నారు. కేంద ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు నేరుగా పంచాయతీలకే అందజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 22 నెలల కాలంలో గ్రామాల్లో గతంలో ఎన్నడూ జరగలేనంత అభివృద్ధి చోటుచేసుకుందన్నారు. 2025-26కు సంబంధించి గ్రామాల్లో జరిగిన అభివృద్ధికి గానూ ప్రతిష్టాత్మక అయిదు కేంద్ర ప్రభుత్వ అవార్డులను ఏపీ పంచాయతీరాజ్ శాఖ గెలుచుకుందన్నారు. ఇదీ కూటమి ప్రభుత్వం పాలనకు మచ్చుతునక అని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించినట్లు ఎంపీడీఓ దామోదరమ్మ తెలిపారు. గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం 2వ తేదీ సాయంత్రం ముగియడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి మండల వ్యాప్తంగా ఉన్న 14 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు వివరించారు. చౌళూరు పంచాయితీ ప్రత్యేక అధికారిగా మండల తహసిల్దార్ వెంకటేష్, మణేసముద్రంకు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, బేవినహళ్లికి డిప్యూటీ ఎంపీడీఓ నారాయణ, మలగూరు, గోళ్లాపురంలకు ప్రత్యేక అధికారిగా డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సుబ్బరాయుడు, కిరికెర, తూముకుంట పంచాయతీలకు ఎంపీడీఓ దామోదరమ్మ, చలివెందల పంచాయితీకి మండల శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏవో సుధీంద్ర కుమార్, కగల్లు పంచాయతీకి డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్, పూలకుంట పంచాయితీకి మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్, బాలంపల్లి పంచాయతీకి హార్టికల్చర్ అధికారి మహేష్ నాయక్, సంతేబిదనూరు పంచాయతీకి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ నీరజ, బీరేపల్లి పంచాయితీకి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాధిక రాయల్ లను గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడినట్లు ఎంపీడీఓ వివరించారు.

## అనారోగ్యంతో పాత్రికేయుడు మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణ సమీపంలో ఉన్న వీవర్స్ కాలనీలో నివాసముంటున్న పాత్రికేయుడు రాజగోపాల్ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈయన కొంతకాలం పేపర్ బాయ్ గా పనిచేయడంతో పాటు వామపక్ష పత్రికలో రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తూ ఉండేవారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవారు. వైద్య సేవల కోసం హిందూపురం ప్రెస్ క్లబ్ తో పాటు దాతలు కూడా సహకారం అందించారు. అయితే వైద్య సేవలు పొందుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పాత్రికేయులు అందరూ మృతుని ఇంటికి వెళ్లి సంతాపాన్ని వ్యక్తం చేయడంతో పాటు కుటుంబ సభ్యులకు భరోసాను ఇచ్చారు. అదేవిధంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు రాజగోపాల్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నారాయణవనం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పి గిరిబాబు

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



నారాయణవనం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పి గిరిబాబు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తిరుపతి టిడిపి జిల్లా అధ్యక్షులు పనబాక లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు పి గిరిబాబు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు, ఈ పదవి రావడానికి కృషిచేసిన సత్యవేడు టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న టిడిపి నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని, తన సాయి శక్తుల పార్టీ కోసం కార్యకర్తల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు.

## ఏలేరు జలాశయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్

### - ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి

కాకినాడ, ప్రజాభూమి ప్రతినిధి:



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం కాకినాడ జిల్లాను అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఏలేశ్వరం లోని ఏలేరు జలాశయాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జలాశయంలోని ప్రస్తుత నీటి సామర్థ్యం, ఏలేరు జలాశయం నుంచి తాగునీటి సరఫరా, పోలవరం ఎల్ఎంసి ద్వారా వచ్చే నీళ్లు, పంటకు దిగువకు విడుదల చేస్తున్న నీరు, రోజువారి మెయింటినెన్స్ వంటి వివరాలను ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న పవర్ హౌస్ ను పరిశీలించి, పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏలేరు జలాశయానికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఉపాధి హామీ పని ద్వారా శుభ్రం చేయించాలని జిల్లా కలెక్టర్.. ఎంపీడీవోకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. కాకినాడ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నేడు ఏలేరు జలాశయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఏలేరు జలాశయం నీటి సామర్థ్యం, తాగునీటి సరఫరా, పోలవరం ఎల్ఎంసీ ద్వారా వస్తున్న నీటి వివరాలు, దిగువకు విడుదల చేస్తున్న సాగునీటి వివరాలను స్థానిక ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రతియేటా దిగువకు 60 వేల హెక్టార్లకు అవసరమైన నీటిని విడుదల చేయడం జరుగుతుందని రోజువారి మైఇంటినెన్స్ కు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలకు సంబంధించి చర్యలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది ఆయన తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాను అభివృద్ధి దశగా నడిపించే చర్యలో భాగంగా నేడు క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు ఆయన వివరించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఏలేశ్వరం తహసీల్దార్ కె.కుసరాజు, ఎంపీడీవో వర్మ; ఏలేరు జలాశయం ఈఈ కాశీ వెంకటేశ్వరరావు, డీఈలు డి. శ్యాంప్రసాద్, తమ్మయనాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ జి నాగ వెంకటేశ్వరరావు ఇతర అధికారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కలిసిన చిన్ననాటి మిత్రబృందం

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం.



అనంతపురం నగరంలోని రాంనగర్ రాష్ట్ర ఆర్థిక శాఖ, ప్రణాళిక, వాణిజ్య పన్నుల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నివాసంలో చిన్ననాటి మిత్రులు చర్చి స్కూల్లో ఒకటో తరగతి నుంచి ఏడవ తరగతి వరకు (1969-76) కలసి చదువుకున్న మిత్రులు కలిసి తో పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. మార్చి 8 వ తారీకు చర్చి స్కూల్ నందు గెట్ టుగెదర్ ప్రోగ్రాంకు రాలేకపోయినందున శుక్రవారం తన మంత్రి పయ్యావుల కార్యాలయంలో కలసి తోటి మిత్రులతో పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. పాత మిత్రులు అందరూ కలిసి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని ఘనంగా సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో బిఎస్ కృష్ణమూర్తి (కిట్టు) రిటైర్డ్ మున్సిపల్ కార్పొరేషన్, సుధాకర్ బాబు డి ఈ ఎలక్ట్రిసిటీ ఆఫీస్, రాధాకృష్ణ ఎలక్ట్రిసిటీ ఆఫీస్, మురళి టీచర్, రామాంజనేయులు ఎస్సై, నాగేంద్ర ఆర్టీసీ రిటైర్డ్, శివానంద వ్యాపారం, వెంకటేష్ మెడికల్ స్టోర్, తదితరులు పాల్గొన్నారు.

# స్మైల్ పాఠశాల లో మోగిత్ రెడ్డి, మేధాన్ రెడ్డిల జన్మదిన వేడుకలు

## -- విద్యార్థులకు ఉచితంగా విద్యాసామాగ్రి వితరణ



మదనపల్లె, ప్రజాభూమి :- తంబళ్లపల్లి మల్లయ్యకొండ శ్రీమల్లికార్జున స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్, రెడ్డి సంఘం అధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి మనువళ్లు మోగిత్ రెడ్డి, మేదాన్ రెడ్డిల పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఉచిత విద్యను అందిస్తున్న స్మైల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను వితరణగా అందజేశారు. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా మద్దిరెడ్డి, మాజీ సర్పంచ్ చలపతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోను తమవంతు సహాయ, సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పిలి, కురవంక యూత్, బహుజన యువసేన అధ్యక్షులు పునీత్, గోపినాథ్, రమేష్, నాగరాజు, సాయి, హనుమంతు,రాజు, హరి, శ్రీధర్, ఇమ్మన్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు ఆత్మార్పణే గుడ్ ఫ్రైడే

## -- సిఎస్ఐ జెసిఎం చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు



మదనపల్లె, ప్రజా భూమి :- లోక రక్షకుడు యేసుక్రీస్తు మానవాళి పాపాల కోసం తన ప్రాణాలను ఆత్మార్పణ చేసుకుని, శిలువ మరణం పొందాడని, ఆ రోజునే గుడ్ ఫ్రైడే గా సమస్త మానవాళి జరుపు కుంటున్నారని మదనపల్లె సిఎస్ఐ జెసిఎం చర్చ్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ సి. ఆనంద్ రావు తెలిపారు. గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకుని సిఎస్ఐ జేసిఎం చర్చలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను ప్రత్యేకంగా ధ్యానించారు. బైబిల్ పఠనానంతరం పాస్టర్ ప్రసంగిస్తూ ప్రతి విశ్వాసి గుండెలో కరుణ, త్యాగం, క్షమాగుణం కలిగి ఉండాలన్నారు. ప్రపంచం చీకటిగా మారిన వేళ యేసు శిలువ మరణాన్ని గుర్తు చేసుకుంటూ, భక్తితో చేసే ప్రార్థనలు ఆధ్యాత్మిక ప్రయాణంలో ఒక మైలురాయిలా నిలిచిపోతాయన్నారు. సమస్త మానవాళి పాప జీవితాలను మార్చేందుకు యేసు శిలువ పై ఏడు మాటలు పలికి తన ప్రాణాలను అర్పించాడన్నారు. ఈ సందర్భంగా సంజయ్ దేవిడ్ కొయర్ బృందం ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఎక్కువ శాతం భక్తులు ఉపవాసాలతో ప్రార్థనలకు రావడంతో వారికి మజ్జిగ, పళ్ల రసాలు, ఫ్రూట్ సకాడ్ లను పంపిణీ చేశారు. మదనపల్లె పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని చర్చ్ లు, ప్రార్థనా మందిరాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించారు.

# అక్రమ రేషన్ తరలిస్తే చర్యలు తప్పవు

## - ఎస్సై హారిక హెచ్చరిక



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలించే వారిపై ఉక్కుపాదం మోపుతామని సిద్ధవటం ఎస్సై హారిక హెచ్చరించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఆమె మాట్లాడుతూ.. పల్లెల్లో పిడిఎఫ్ బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా రవాణా చేసే వ్యక్తులపై నిఘా ఉంచామని తెలిపారు.కోడి పందేలు, జూదం, రేషన్ బియ్యం దందా వంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే 9121100581, 9121100584 నంబర్లకు తెలపాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై స్పష్టం చేశారు.

# దళితులు వర్ధంతులు, జయంతులు జరుపుకోకూడదా!

## అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ను స్పీకర్ పదవి నుంచి తొలగించాలి



ప్రజాభూమి,పులివెందుల డప్పు కళాకారుని చెంపపై కొట్టిన అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడును స్పీకర్ పదవి నుంచి తొలగించాలని వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ కోళ్ళభాస్కర్, జిల్లా సెక్రటరీ,కృష్ణమూర్తి, పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులు అగ్రహారం రవి, వైస్సార్సీపీ పులివెందుల తాలూకా దివ్యాంగు ల అధ్యక్షులు చాలేటి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సీపట్నం పండగలో ఉత్సాహంగా డప్పు కొడుతున్న దళితుల్ని బూతులు తిడుతూ పోలీసుల సమక్షంలోనే భాస్కర్ రావు పై చేయి చేసుకున్న అయ్యన్న పాత్రుడి మీద ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి స్పీకర్ పదవి నుండి బహిష్క రించి క్షమాపణ చెప్పాలి అని వారు డిమాండ్ చేశారు.దళితుల మీద దాడి చేయడం పనికి మాలిన చర్య అన్నారు.ఒక గౌరవ ప్రధమమైన పదవిలో ఉండి ఇలాంటి దాడులుచేయడం ఈ కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నా రు.దళితులు అంటే చిన్న చూపా ఉదాహరణకు చిలకలూరిపేట నియోజకవర్గం తుబాడు తన స్వగ్రామంలో వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షు లు టీజేఆర్ సుధాకర్ బాబు తల్లి అన్నమ్మ ద్వితీయ వర్ధంతిలో కూటమి ప్రభుత్వం పోలీస్ లను పంపించి అడ్డుకోవడం హేయమైన చర్య దళితులు వర్ధంతులు, జయంతులు జరుపుకోకూ డదా అని వారన్నారు. ఈ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని,పోలీస్ వ్యవస్థ పొలిటికల్ సేవకులు కాదని,ప్రజల సేవకులని అన్నారు.ఒక పార్టీ కి కొమ్ము కాయడం సమంజసం కాదు అన్నారు.అవసరమైతే భారీగా నిరసన ర్యాలీ చేసి కూటమి ప్రభుత్వాన్ని ఎండగడతాం అని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశాలకు ఉచిత కోచింగ్ అడ్మిషన్ లు ప్రారంభం



ప్రజాభూమి,పులివెందుల టౌన్ పట్టణం లోని పాత రమణప్ప సత్రం పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా తరగతులకు శుక్రవారం అడ్మిషన్ లు ప్రారంభం అయినట్లు ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఈ ఏడాది 10 వ తరగతి పరీక్షలు రాసి పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశ పరీక్షలకు హాజరు అయ్యే గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం వెంకటనారాయణ,రామ కృష్ణయ్య,క్రిష్ణారెడ్డి,మహేశ్వర్ రెడ్డి,అమర్ నాథ్ రెడ్డి, శ్రీదేవి, విజయానందన్ రెడ్డి,శివ గంగాధర్ రెడ్డి,రెడ్డి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ధర్మదీక్షకు రాష్ట్రవ్యాప్తంగా మద్దతు




మదనపల్లె, ప్రజాభూమి :- బీసీల హక్కుల సాధన కోసం భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఏప్రిల్ 11 నుండి చేపట్టనున్న "బీసీ ధర్మదీక్ష"కు రాష్ట్రవ్యాప్తంగా మద్దతు లభిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పాల రమేష్ యాదవ్, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఉత్తన్న తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మదనపల్లె ప్రెస్ క్లబ్‌లో బీసి ధర్మదీక్ష పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బీసీల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన బీసి ధర్మదీక్ష చారిత్రాత్మక ఉద్యమంగా నిలవనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బీసీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, బీసీ సోదరులు, యువత ఈ ధర్మదీక్షకు మద్దతుగా ముందుకొచ్చి బీసీల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం కథం తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సెక్రటరీ సాంబమూర్తి, హరిబాబు యాదవ్, గిరిబాబు, వెంకటేష్, శంకర్, జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మదనపల్లె, ప్రజాభూమి :- అన్నమయ్య జిల్లా, మదనపల్లె సరిహద్దులోని కర్ణాటక రాష్ట్రం, రాయల్పాడు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కడప పట్టణానికి చెందిన యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ఈ ప్రమాదంలో మరో యువకుడు తీవ్రంగా గాయపడగా బాధితున్ని వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై రాయల్పాడు ఎస్ఐ కథనం మేరకు... కడప సబ్ జైలు వీధికి చెందిన దీవన (24), అతని స్నేహితుడు రాజారెడ్డివీధికి చెందిన ఉమామహేష్ (25) లు ఉద్యోగ అన్వేషణకు ద్విచక్రవాహనంలో బెంగళూరు కు బయల్దేరారు. మార్గ మధ్యంలోని రాయలపాడు వద్ద ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇవ్వబోయే క్రమంలో వాహనం అదుపు తప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో దీవన అక్కడి కక్కడే మృతి చెందాడు. మరో యువకుడు ఉమమహేష్ తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు బాధితున్ని వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రి కి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. రాయల్ పాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరి

## -ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల సింహాద్రిపురం మండల కేంద్రంలోని మోడల్ ప్రైమరీ స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాగిరెడ్డి రామసుబ్బారెడ్డి శుక్రవారం 42 ఏళ్ల సుదీర్ఘ విద్యా సేవ అనంతరం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పులివెందుల పట్టణం, విజయ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రామసుబ్బారెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల పాటు విరామం లేకుండా భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో రామసుబ్బారెడ్డి చేసిన కృషి ఎంతో అభినందనీయం అని కొనియాడారు. ఆయన నిబద్ధత యువ ఉపాధ్యాయులకు స్ఫూర్తి దాయకం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిపోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధానిగా ప్రకటన చారిత్రాత్మకం- మేడిశెట్టి శేషగిరి



ప్రజాభూమి, విజయవాడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మక ఘట్టమని కాపు తల్లి రాజ్యాధికార సమితి నాయకులు మేడిశెట్టి శేషగిరి పేర్కొన్నారు. రాష్ట్రానికి రాజధాని లేదని గతంలో వివిధ రకాలుగా విమర్శలు చేసిన వారికి ఇది సముచిత సమాధానమని ఆయన తెలిపారు. చట్టసభల్లో అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా కొనసాగించేందుకు పూర్తి మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు, నాయకులకు కాపు తల్లి రాజ్యాధికార సమితి కృతజ్ఞతలు తెలిపిందని మేడిశెట్టి శేషగిరి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అమరావతి కేంద్రంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా, ప్రతి ఏడాది ఏప్రిల్ 2ను 'అమరావతి అవతరణ దినోత్సవం'గా అధికారికంగా ప్రకటించి ప్రభుత్వం నిర్వహించాలని సమితి కోరిందని మేడిశెట్టి శేషగిరి తెలిపారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

## మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో అన్నదానం





ప్రజాభూమి,పులివెందుల టౌన్ పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వ హించారు . ఈ సందర్భంగా లోక రక్షకుడు ఏసుప్రభు మానవుల పాప విముక్తి కోసం శిలువపై ప్రాణ త్యాగం చేసిన రోజున గుడ్ ఫ్రైడే గా పిలుస్తారని, క్రైస్త వ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం సిఎస్ఐ చర్చి వద్ద నుంచి పట్టణంలోని పురవీధుల గుండా క్రైస్తవ సోదరులు భారీ శిలువను మోస్తూ ఏసుప్రభు ను స్మరిస్తూ, కీర్తనలు పాడుతూ ర్యాలీ నిర్వహించా రు.ఈ సందర్భంగా పాస్టర్లు క్రీస్తు త్యాగ నిరతిని, ఆయన బోధించిన ప్రేమ, కరుణ సందేశాలను వివరించారు. ఈ ర్యాలీలో క్రైస్తవ సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మధ్యాహ్నం గుడ్ ఫ్రైడే సందర్భంగా సెయింట్ జోసెఫ్ రోమన్ క్యాథలిక్ చర్చిలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ ఆరోగ్య స్వామి, ఉపదేశు లు, సంఘ పెద్దలు, మత విశ్వాసులు, సెయింట్ ఆన్స్ కాన్వెంట్ సిస్టర్స్, లయోలా ఫాదర్స్, సిస్టర్స్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి మృతి



ప్రజాభూమి,పులివెందుల పులివెందుల మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ బోర్డు చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లు మల్లారెడ్డి మృతదేహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి , ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. నివాళుల ర్పించిన వారిలో ఎంపీటీసీ విశ్వనాథరెడ్డి తదితరులు ఉన్నారు.

# కె.వి పల్లి మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులపై డీఆర్ఓ తనిఖీ -- లోపాలపై రికవరీకి ఆదేశాలు



ప్రజభూమి :కంభంవారిపల్లి కె.వి పల్లి మండలం పరిధిలో (ఎన్ఆర్ఈజీఎస్) కింద వంద రోజుల ఉపాధి హామీ పనులు 19 గ్రామాల్లో నిర్వహించారు. ఈ పనుల అమలు తీరు పై జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) ప్రత్యేక తనిఖీ చేపట్టారు. తనిఖీ అనంతరం నిర్వహించిన బహిరంగ సమావేశంలో డీఆర్ఓ గమనిం చిన లోటుపాట్లను పీడీ వెంకటరత్నం దృష్టికి తీసుకెళ్లారు. పనుల అమలులో నమోదైన లోపాలను సరిదిద్దడంతో పాటు, బాధ్యులపై రికవరీ చర్యలు చేపట్టాలని అధికారులను పీడీ వెంకటరత్నం ఆదేశించారు. అర్హులైన కార్మికులకు పూర్తి హక్కులు చేరేలా, పనుల నాణ్యత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల స్థాయి అధికారులకు పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలని హెచ్చరించారు.

# విద్యార్థుల వ్యక్తిత్వ వికాస కార్యక్రమం



ప్రజభూమి :పీలేరు జేఎన్‌టీయుఏ కళాశాల, కలికిరి ప్రాంగణంలో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, కెరీర్ మార్గదర్శనం మరియు లక్ష్య సాధనకు దోహదపడే ఉద్దేశంతో ఒక ప్రేరణాత్మక ఉపన్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కె.వి. ప్రదీప్ కొండిపర్తి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచం వేగంగా సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో విద్యార్థులు కూడా అదే వేగంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. నూతన సాంకేతికతలపై అవగాహన, నైపుణ్యాల అభివృద్ధి, సమయ నిర్వహణ మరియు లక్ష్యసాధనపై ఆయన విలువైన సూచనలు అందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఉపన్యాసం సందర్భంగా విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో మరియు వారి భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టత కల్పించడంలో ముఖ్య పాత్ర పోషించిందని కళాశాల వర్గాలు పేర్కొన్నారు.

# కాళీయమర్ధన అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన కోదండరాముడు



ప్రజాభూమి, ఒంటిమిట్ట: శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన శుక్రవారం ఉదయం స్వామివారు కాళీయమర్దన అలంకారంలో భక్తులకు కనువిందు చేశారు. భజనలు, కోలాటాల నడుమ పురవీధుల్లో ఊరేగిన స్వామివారిని దర్శించుకుని భక్తులు తరించారు. వాహనసేవ అనంతరం ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనెతో వైభవంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి స్వామివారు అశ్వవాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఏప్రిల్ 4 శనివారం ఉదయం 10.30 గంటలకు చక్రస్నానం, రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఏప్రిల్ 5 ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి ఆలయంలో పుష్పయాగం వైభవంగా జరగనుంది.

# అతికారి కృష్ణ సహకారంతో బయన్నకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి

## చెంచులక్ష్మి కాలనీలో సంబరాలు



ప్రజాభూమి, సిద్ధవటం: పేద, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాజంపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ పేర్కొన్నారు. ఆయన సిఫార్సుతో సిద్ధవటంలోని చెంచులక్ష్మి ఎస్టీ కాలనీకి చెందిన బయన్నకు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పదవి దక్కింది. తమ కాలనీ వ్యక్తికి తొలిసారి ఇలాంటి గౌరవం దక్కడంపై కాలనీవాసులు శుక్రవారం ఘనంగా సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా బయన్న మాట్లాడుతూ.. గతంలో ఏ పార్టీ తమను గుర్తించలేదని, కూటమి ప్రభుత్వం పేదలకు సముచిత స్థానం కల్పిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు అతికారి కృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేస్తామని కాలనీవాసులు ఈ సందర్భంగా ప్రతినబూనారు.

# నిష్కలంక మాత చర్చిలో మిన్నంటిన ఆధ్యాత్మిక శోభ..

## ఘనంగా గుడ్ ఫ్రైడే ప్రార్థనలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని కడప-చెన్నై జాతీయ రహదారి బాకరాపేట సమీపాన వెలిసిన నిష్కలంక మాత దేవాలయంలో శుక్రవారం నాడు గుడ్ ఫ్రైడే వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. లోకరక్షకుడైన ఏసుప్రభువు మానవాళి పాపాల విముక్తి కోసం సిలువపై ప్రాణత్యాగం చేసిన ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. ఉదయం నుంచే భక్తులు చర్చికి చేరుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను ధ్యానిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ సుప్రియ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఏసుప్రభువు ప్రేమకు, సహనానికి నిదర్శనమని, ఆయనను రక్షకునిగా నమ్మిన వారికి ఆయన ఎల్లప్పుడూ తోడుగా ఉంటారని పేర్కొన్నారు. శాంతి, కరుణతో కూడిన జీవనాన్ని సాగించాలని పిలుపునిచ్చారు. బాకరాపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు, ముఖ్యంగా మహిళలు మరియు యువత అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం చర్చి కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ వేడుకల కోసం ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరించగా, జాతీయ రహదారిపై ప్రయాణించే వారు కూడా నిష్కలంక మాతను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల నాయకులు, పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# రోటరీ హ్యూమన్ మిల్క్ బ్యాంక్ ద్వారా చిన్నారులకు తల్లిపాలు లేని కొరత తీరుస్తున్నారు

## ప్యాశ్చురైజేషన్ చేపట్టి నిల్వ ఉంచిన తల్లి పాలను డాక్టర్ల సూచన మేరకు చిన్నారులు అందిస్తున్నారు

## తల్లిపాలు స్వీకరించడం ఇవ్వడం రెండు ఉచితమే :జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల నందు రోటరీ క్లబ్ తిరుపతి వారి ద్వారా తల్లిపాల నిధి ఏర్పాటు చేసి తల్లిపాలు లేని చిన్నారులకు ఆరోగ్యవంతమైన తల్లిపాలను అందించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి నందు ఏర్పాటుచేసిన రోటరీ హ్యూమన్ మిల్క్ బ్యాంక్ రెండు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మిల్క్ బ్యాంకు ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోటరీ హ్యూమన్ మిల్క్ క్లబ్ ఏర్పాటు చేసి తల్లిపాలు లేని పిల్లలకు తల్లిపాలన అందించి ఆ కొరతను తీరుస్తున్నారని పేర్కొన్నారు. సేకరించిన తల్లిపాలను పాశ్చురైజషన్ చేసి నిల్వ ఉంచి శిశువులకు అందించడం జరుగుతుందన్నారు. తల్లిపాలను సేకరించి శిశువులకు అందించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. హ్యూమన్ మిల్క్ బ్యాంక్ సేవలు విస్తృతపరచి మధ్యతరగతి తల్లులు కూడా ఇచ్చే విధంగా, ప్రోత్సహం చేయాలని సలహా సూచనలు ఇచ్చారు. ఈ హ్యూమన్ మిల్క్ బ్యాంకు కఠిన మైన భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నందుకు, హ్యూమన్ మిల్క్ బ్యాంకు నందు గత సంవత్సరశీ కంటే ఈ సంవత్సరశీ లో ఎక్కువ సేవలు అందించినందులకు రోటరీ క్లబ్ అధికారులను,హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ తో పాటు వైద్యధికారులను, నర్సింగ్ సిబ్బందికి అభినందనలు తెలియచేసారు. బ్లడ్ డొనేషన్ బ్యాంక్ నిర్వహించడానికి 20 సం" క్రితం చాలా అపోహలు ఉఒడేవని, ప్రస్తుతం బ్లడ్ డొనేషన్ కూడా చాలా వరకు 70% నుండి 80% వరకు డిమాండ్ వున్నదన్నారు. అలాగే ప్రస్తుతం భారతదేశంలో 10 సం "నుంచి హ్యూమన్ మిల్క్ బ్యాంక్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గత 5 -6 సంవత్సరాల నుండి ఈ హ్యూమన్ మిల్క్ బ్యాంక్ లు వివిధ రాష్ట్రాలైన తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ మొదలగు రాష్ట్రాలలో విస్తరణ చెందాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యంగా వైజాక్, కాకినాడ, విజయవాడ, అనంతపురం, తిరుపతి లో ఉన్నాయని, తిరుపతి లో ఎనలైజర్ తో కూడిన హ్యూమన్ మిల్క్ బ్యాంక్ ఉన్నందున, తల్లి పాలను కలెక్షన్ చేయుట, నిల్వ చేయుట, శుద్ధి చేయుట మరియు శిశువులకు తల్లి పాలు ఇవ్వుట జరుగుతున్నదన్నారు. తల్లికి పాలు పడక పోతే, అకాలశీగా పుట్టిన పసి బిడ్డలకు, బరువు తక్కువ బిడ్డలకు ఈ పాలు ఇస్తారన్నారు. అన్ని పరీక్షలు నిర్వహించిన తరువాతనే పిల్లలకు పాలను అందిస్తారు కాబట్టి శిశువులకు ఇన్ఫెక్షన్ రాదన్నారు. శిశువులకు మంచి పోషణ, అభివృద్ధి, వ్యాధులు నుండి రక్షణ కలుగుతుందన్నారు. తల్లిపాలు శిశువుకు తగిన శక్తి, వేడి, బిడ్డకు కావలసిన తగిన నీరు అందించడంతో పాటు సులభంగా జీర్ణం అవుతాయన్నారు. కావున ప్రతి తల్లి, పుట్టిన శిశువుల కు తల్లి పాలనే ఇవ్వాలని, మరియు తల్లి పాలనే 6 నెలలు వరకు కొనసాగించాలని, తద్వారా కూడా బిడ్డ కు అనుబంధ ఆహారం తో పాటు తల్లి పాలు కొనసాగిశీచ వచ్చని తెలియచేశా రు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు ద్వారా ఈ హ్యూమన్ మిల్క్ బ్యాంకు ద్వారా చాలా మంది 8,288 శిశువులకు పాలు అందించడం జరిగిందని, లబ్ది పొందారని వీటి వలన 50% వరకు నవజాత శిశువు మరియు సంవత్సర"లోపు శిశు మరణాలను తగ్గించి, శిశువుల ఆరోగ్యాన్ని పెంపొందించినట్లు తెలిపారు. పాశ్చత్య దేశాల్లో మహిళలు ఉద్యోగ రీత్యా శిశువులకు అందుబాటులో లేకపోవుట వలన ముందుగా ఈ హ్యూమన్ మిల్క్ బ్యాంకులు నిర్వహించడం జరిగిందని మరియు ప్రీ టర్మ్ బేబీస్, లో బర్త్ బేబీస్, తీవ్రఅనారోగ్యశీ తో వున్న శిశువులకు పాశ్చరైజ్ చేసిన దాతల పాలు అందించడం లో చాలా కీలకం. ఈ పాలు నెక్రో టైజింగ్ ఏంటరోకోలైటీస్ (ఎం ఇ సి ) వంటి వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్థాయి. తల్లి పాలు అందుబాటులో లేనప్పుడు నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్స్ కు ఇవి సహాయపడుతాయి. ప్రతి రోజు తిరుపతి లో ఒకటి /రెండు వీధులలో హ్యూమన్ మిల్క్ బ్యాంకు గురించి అవగాహన కల్పించాలని, హ్యూమన్ మిల్క్ ని సేకరించుట కొరకు అవసరమైన తగిన సదుపాయాలు కల్పించుట కొరకు అవసరం మేరకు స్టేట్ హెల్త్ ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ వారితో మాట్లాడి కావలసిన వసతులు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డా. ప్రమీలదేవి మాట్లాడు హ్యూమన్ మిల్క్ బ్యాంకు ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల, తిరుపతి నందు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. తిరుపతి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రాజేంద్ర శెట్టి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో మొట్ట మొదటగా ఎనలైజర్ తో కూడిన రోటరీ తల్లి పాల నిధి 3వ తేదీ ఏప్రిల్ 2024 సం. లో ఈ వైద్యశాలలో 35 లక్షల రూ. తో రోటరీ గ్లోబల్ గ్రాంట్ మరియు రోటరీ క్లబ్ తిరుపతి మరియు రోటరీ క్లబ్ అఫ్ గ్రీన్ టిన్ మలేషియా సంయుక్తముగా నిర్వహించడం మరియు సేవలు అందిచడం చాలా సంతోషం అని తెలిపారు. అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా రమాదేవి మాట్లాడుతూ తల్లి పాలు దానం చేసిన ప్రతి తల్లికి అభినందనలు తెలిపారు. రోటరీ మిల్క్ బ్యాంక్ చైర్మన్ దామోదరమ్ గత 2 సం.. రాలుగా సేకరించిన తల్లి పాలు, అందించిన శిశువు వివరాలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డా శ్రీహరి, డి ఎం అండ్ హెచ్ ఓ డా బాలకృష్ణ నాయక్, రుయా మెడికల్ సూపరింటెండెంట్ డా. మనోహర్, ఎస్వీ మెడికల్ కాలేజ్ పీజీ అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డా కిరీటి వైస్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సివిల్ సర్జన్ ఆర్ఎంఓ, తదితరులు పాల్గొన్నారు. తల్లి పాలు దానం చేసిన తల్లులు వారి కుటుంబ సభ్యుల కు రోటరీ క్లబ్, తిరుపతి వారి తరపున ప్రతి ఒక్కరికీ శాలువా, మెమెంటో, సర్టిఫికెట్స్ ను కలెక్టర్ వారి చేతుల మీదుగా అందచేశారు మరియు హ్యూమన్ మిల్క్ బ్యాంకు లో పని చేసిన స్టాఫ్ నర్సస్ కు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.

# సోషియల్ మీడియా కన్వీనర్ ఎస్.సెంథిల్ కుమార్‌కు ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం





చంద్రగిరి నియోజకవర్గం సోషియల్ మీడియా కన్వీనర్ ఎస్. సెంథిల్ కుమార్ ను శుక్రవారం ఘన సన్మానం సన్మానించారు. రామచంద్రాపురం మండలం సి.రామాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కె.సుబ్రమణ్యం రెడ్డి తన ఐదేళ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.పవన్ కుమార్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించి, ఏర్పాట్లను సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామంలో ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ వేడుక ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పడిన వార్డు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.అలాగే పార్టీ బలోపేతానికి, సోషల్ మీడియాలో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న చంద్రగిరి నియోజకవర్గం సోషియల్ మీడియా కన్వీనర్ ఎస్.సెంథిల్ కుమార్‌ను సర్పంచ్ కె.సుబ్రమణ్యం రెడ్డి, కె.పవన్ కుమార్ రెడ్డి కలిసి ఘనంగా సన్మానించారు.శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆయన సేవలను కొనియాడారు.సెంథిల్ కుమార్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడంలో,నాయకత్వ నిర్ణయాలను కార్యకర్తలకు చేరవేయడంలో,పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని పలువురు నాయకులు ప్రశంసించారు. ముఖ్యంగా యువతను పార్టీ వైపు ఆకర్షించడంలో ఆయన సేవలు విశేషమని కొనియాడారు.సర్పంచ్ కె. సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం సోషియల్ మీడియాలో కృషి చేస్తున్న సెంథిల్ కుమార్ వంటి నాయకులు పార్టీకి బలమని అన్నారు. కె. పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా కీలక సాధనంగా మారిందన్నారు.ఆ వేదికను సమర్థంగా వినియోగిస్తూ పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న ఎస్.సెంథిల్ కుమార్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.భవిష్యత్తులో కూడా యువతను మరింతగా చైతన్యపరుస్తూ పార్టీకి బలమైన వేదికను నిర్మించాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన సెంథిల్ కుమార్, తనపై చూపిన అభిమానానికి సర్పంచ్ కె. సుబ్రమణ్యం రెడ్డి, కె. పవన్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వర్తిస్తూ, నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి కొనసాగిస్తానని తెలిపారు.

# సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు




ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలంవెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాగాలలో గురువారం నాడు కేరీర్ గైడెన్స్, ప్లేస్ మెంట్ -ట్రైనింగ్ సెల్ ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన లయనిక్స్ ఎల్.ఎల్. పి సంస్థ ప్రాంగణ ఎంపికల నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో లయనిక్స్ సంస్థ తరపున హెచ్ ఆర్ మేనేజర్ విజయ్ కుమార్, హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ సతీష్ పాల్గొని గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ మరియు హెచ్ ఆర్ ఇంటర్వ్యూ రౌండ్లు చేపట్టారు. ఉద్యోగాలకు ఎంపికైన మంది . 65 విద్యార్థులకు నియామక పత్రిలను అందజేశారు. ఎంపికైన అభ్యర్థులకు వార్షిక వేతనంగా రూ.2.5 లక్షలు వేతనంగా అందజేయ నున్నట్లు ఫార్మా డ చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లయకిన్స్ సంస్థ పరీక్షల నియంత్రణాధికారి సతీష్ కుమార్ పాల్గన్నారు. ఈ ప్రాంగణ ఎంపికల్లో 140 మంది



ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ 'ఉద్యోగాలకు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికల్లో బి. ఫార్మసీ, ప్రతినిధులు , కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రసన్నరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తొట్టంబేడు సర్పంచుల పదవీకాలం ముగింపు: ఘనంగా వీడ్కోలు పలికిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు



శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని తొట్టంబేడు మండల సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో,వారిని గౌరవిస్తూ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 'సర్పంచుల అభినందన సభ' ను పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొట్టంబేడు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన పొయ్య కోగిల సక్కుబాయమ్మ,తటిపర్తి కోగిలి నాగేంద్ర,శివనాధపాళెం ఎం. ఆర్. జయంతి,బోనుపల్లె వెలుగు సిద్దయ్య,సాంబయ్యపాళెం దగ్గోలు సుజాత,ఇలగనూరు బొట్టా సుబ్రహ్మణ్యం నాయుడు,తొట్టంబేడు కాపులూరు సుబ్రహ్మణ్యం,చోడవరం నాగోలు వెంకటరమణ రెడ్డి(మాజీ సర్పంచ్ సంఘాల అధ్యక్షుడు),కారకొల్లు కదిరి లత,పెన్నాళపాడు పోచినేని రేవతి,బసవయ్యపాళెం తోటకూర నాగమణి,చిత్తత్తూరు రాపూరు కృష్ణమూర్తి,చియ్యవరం కాశీ సుబ్రహ్మణ్యం సర్పంచులు అందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ, గత ఐదేళ్ల కాలంలో తనపై నమ్మకంతో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పార్టీలకు అతీతంగా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల పంపిణీలో వారు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.అంతకుముందు, తమపై పూర్తి విశ్వాసంతో తమకు సర్పంచ్ పదవులను కట్టబెట్టి, గ్రామాల అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారికి సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మధుసూదన్ రెడ్డి గారిని గజమాలతో సత్కరించి తమ ఆత్మీయతను చాటుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ తమకు సర్పంచులుగా పనిచేసే అవకాశం కల్పించి, నిరంతరం అండగా నిలిచిన మధుసూదన్ రెడ్డి గారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని సర్పంచులు ఉద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,ఎంపీపీ నిర్మలమ్మ,మండల ప్రెసిడెంట్ కొగిలి సుబ్రహ్మణ్యం,కోవి చంద్రయ్య నాయుడు,భాస్కర్ ముదిరాజ్,మని నాయుడు,అల్లయ్య,వెంకీ,గంగాధరం,ముని రాజారెడ్డి,సుబ్బరాయుల్ రెడ్డి,ఉన్నం సునీల్ నాయుడు, కొప్పల మురళి,రాజు ప్రకాష్,గిరి, శ్రీను,ఎం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సన్‌రైజ్ హాస్పిటల్స్' గ్రాండ్ ఓపెనింగ్ -- ముఖ్య అతిథిగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, రేణిగుంట



రేణిగుంట పట్టణంలోని ఓల్డ్ చెక్ పోస్ట్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "సన్‌రైజ్ హాస్పిటల్స్" ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర రెడ్డి గారు విచ్చేసి, ఆసుపత్రిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సామాన్య ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని అన్నారు. ఆధునిక హంగులతో, అత్యాధునిక వైద్య పరికరాలతో రేణిగుంట ప్రాంత ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన సన్‌రైజ్ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించి పేదల మన్ననలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సందీప్ రెడ్డి, ఇతర వైద్య బృందం, సిబ్బంది మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.





# "మన ఊరు మన జెండా" ను విజయవంతం చేయండి

## వాడవాడలా పార్టీ జెండాను ఎగురవేయండీ

## -కోలా ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పోకల వంశీ నాగేంద్ర మాధవ్ సూచనలతో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పార్టీ జెండాలు ఎగురవేయడం జరుగుతుంది. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 6వ తేదీన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ ఆవిర్భావం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ కోలా ఆనంద్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కోలా ఆనంద్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో జెండా దిమ్మెను ఏర్పాటు చేసి మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజ, మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞాశ్రీ, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు బాగీతి వెంకటేష్, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, తిరుమలశెట్టి నరేష్, సీనియర్ నేతలు జీవి అమర్నాథ్, కుప్ప ప్రసాద్, శ్రీపురం సుధాకర్, కన్నా వెంకటేశ్వర్లు, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, మద్దు వాసు యాదవ్, జనంకోసం వేణు, మునస్వామీ, నరసింహ రెడ్డి, రాజనాల, ఆముదాల మునిరాజా, యతీష్, ఫ్లెక్సీ కృష్ణారెడ్డి, భరత్ నాయుడు, ఈమ్మిడిశెట్టి మోహన్, యాతీంద్ర రెడ్డి, అశోక్, శ్రీకాంత్, పులుసు బాలు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి యే శాశ్వత రాజధాని

## -బీజేపీ జిల్లా కార్యదర్శి కాయం హరినాధ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



ఆంధ్రప్రదేశ్ రాష్ట విభజన తరువాత రాజధాని పై వున్న అపోహలు అన్నిటికీ స్వస్తి పలుకుతూ పార్లమెంట్ మరియు రాజసభ లొ అమరావతి రాజధానిగా గుర్తిస్తూ విభజన చట్టాన్ని సవరించిన బిల్లు ఆమోదం పొంది రాష్ట్రపతి పంపడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష ని నెరవేర్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ఆమోదం తెలిపిన 40 రాజకీయ పార్టీలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్డీఏ నాయకులకు ఐదుకోట్ల ఆంధ్రులు ధన్యవాదములు తెలుపుతున్నారు. ఇదీ స్ఫూర్తి తో 1947 కి వికసిత భారత్ వికసిత ఆంధ్రప్రదేశ్ కలను సాకారం చేసుకుందాం అని బీజేపీ తిరుపతి జిల్లా కార్యదర్శి హరినాధరెడ్డి అన్నారు.

# యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం చిందేపల్లి ఎస్టీ కాలనీ పిల్లలకు కొత్త బట్టలు యువనేస్తం అసోసి యేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్, యువనేస్తం ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ ,వినోద్ లు మాట్లాడుతూ గిరిజన పిల్లలు బాగా చదువుకుంటేనే ఎస్టీ కాలనీలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి యువనేస్తం అసోసియేషన్ దాతల సహాయంతో కృషి చేస్తుందని తెలిపారు.గిరిజన పిల్లలకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాలంట్రీలు మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి చట్టబద్ధత.. తెలుగు తమ్ముళ్లు సంబరాలు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



పార్లమెంట్ లో అమరావతి బిల్లుకు ఆమోదం లభించడంపై శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు అంబరాన్నంటాయి. పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, కాసారం రమేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఆంధ్రుడు గర్వించదగ్గ మంచిరోజు అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు.2014లో రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామన్నారు. ఒక్కొక్కటీ అధిగమిస్తూ నేడు శాశ్వత రాజధానిగా అమరావతిని సాకారం చేసుకోగలిగామన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మావిగన్ పేరుతో అమరావతి మీద పగతో కుట్ర పన్నుతున్నారని వాటిని ప్రజలు ఆమోదించే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో 70 కోట్ల పెట్టుబడితో రాక్‌వర్త్ పరిశ్రమ విస్తరణ

## - సి ఎస్ ఆర్ ద్వారా 100 మంది పిల్లలకు విద్యాలిసాయం




ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం

ఆఫీస్ ఫర్నిచర్ తయారీ అగ్రగామి సంస్థ రాక్‌వర్త్ సిస్టమ్స్ ఫర్నీచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సుమారు ?70 కోట్ల పెట్టుబడితో తమ శ్రీసిటీ తయారీ యూనిట్‌ను విస్తరించనుంది. నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభం సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శైలేష్ కుమార్ సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి కంపెనీ ఆవరణలో సంప్రదాయ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ విస్తరణ ప్రణాళికను ప్రకటించారు. అలాగే, కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా తన తల్లి జ్ఞాపకార్థం మీనాదేవి మెమోరియల్ ఫౌండేషన్ పేరిట ఆర్థికంగా వెనుకబడిన కంపెనీ కార్మికుల కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్యా సహాయం అందిస్తున్నట్లు శైలేష్ కుమార్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2026--27 విద్యా సంవత్సరానికి 37 మంది కొత్త లబ్ధిదారులకు సుమారు ?67 లక్షల విలువైన విద్యా సహాయం చెక్కులను పంపిణీ చేసిన ఆయన, దీనితో కలిపి ఇప్పటివరకు 100 మంది పిల్లలకు ఈ సాయం అందించామని తెలిపారు. తమ సంస్థ సామాజిక బాధ్యత పట్ల కట్టుబడి ఉందని, విద్యారంగ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ, మరెంతో మంది విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.దీనిపై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ప్లాంట్ విస్తరణతో శ్రీసిటీ పారిశ్రామిక వృద్ధికి తోడ్పడటమే కాకుండా, సంస్థ చేపట్టిన విద్యా చేయూత కార్యక్రమాలు ఆదర్శనీయమంటూ రాక్‌వర్త్ యాజమాన్యాన్ని అభినందించారు.2011లో శ్రీ సిటీలో స్థాపించబడిన రాక్‌వర్ధ్ సంస్థ ఆధునిక తయారీ సాంకేతికతలతో ఆఫీస్ ఫర్నిచర్ ఉత్పత్తిలో ప్రముఖ స్థానం సంపాదించింది. సుమారు 400 మందికి ఉపాధి కల్పిస్తూ, అందులో 90 శాతం స్థానిక ఉపాధికి పెద్దపీట వేసింది. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఏపీ రాజధానిగా అమరావతి ఏర్పాటు రాష్ట్రానికి శుభ సూచికం

## ఇకపై ప్రోటోకాల్ ఉల్లంఘనను సహించేది లేదు - విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి (పిచ్చాటూరు) కేవీబీపురం

ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతి ఏర్పాటు చేయడం రాష్ట్రానికి శుభ సూచికమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శుక్రవారం పిచ్చాటూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ అమరావతి రాజధానిగా మార్చి 28న ఏపీ శాసన సభలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేసిన సంగతిని గుర్తు చేశారు. వెంటనే ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపి ఎప్రిల్ ఒకటిన లోక్ సభలో.. రెండవ తేదీన రాజ్యసభలో.. మూజువాణి ఓటు తో ఆమోదం పొందేలా చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ కి, మంత్రి నారా లోకేష్‌కి, ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ అమరావతి బిల్లుకు ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ సహా అన్నీ పార్టీలు మద్దతు తెలపడం శుభ పరిణామం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తదుపరి ప్రక్రియలో భాగంగా రాష్ట్రపతి ఆమోదం కోసం బిల్లును పంపారని, ఒకటి రెండు రోజుల్లో రాష్ట్రపతి ఆమోదం పొంది ఏపీ రాజధాని అమరావతి అనే అధికారిక




ప్రకటన వెలువడనుందని ఆదిమూలం వివరించారు. ప్రజా రాజధాని అమరావతి ఏర్పాటు పై రాష్ట్రంతో అన్నీ వర్గాల ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారన్నారని, త్వరలో పండుగ వాతావరణంలో ప్రభుత్వం కూడా అధికారికంగా సంబరాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రోటోకాల్ ఉల్లంఘనను సహించేది లేదు : ఇకపై ప్రోటోకాల్ ఉల్లంఘనను సహించేది లేదని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి అధికారి భారత రాజ్యాంగ బద్ధంగా ప్రోటోకాల్ ను విధిగా పాటించాలని ఎమ్మెల్యే ఆదిమూలం సూచించారు. అనంతరం బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రెప్పాల పట్టు గిరిజనులకు పక్కా ఇల్లు మంజూరు చేయండి: సిపిఎం



ప్రజాభూమి ప్రతినిధి (పిచ్చాటూరు) కేవీబీపురం

పిచ్చాటూరు మండలం రెప్పాలపట్టు గిరిజనులకు పక్కా ఇల్లు లేక పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్నారని తక్షణమే వారికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు రెప్పా లపాటు గిరిజన కాలనీ సందర్శించిన సిపిఎం పార్టీ బృందం అక్కడ కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న గిరిజనులతో నాగరాజు మాట్లాడుతూ రెప్పాలపట్టు గిరిజనులు గత ప్రభుత్వాలు మంజూరు చేసిన పక్కా ఇల్లు అసంపూర్తిగా కాంట్రాక్టర్ వదిలేశారని ఆవేదన చెందారు . ఇల్లు లేనందువలన పూరి గుడిసెల్లోనే కాపురం ఉంటున్నారని నాగరాజు తెలిపారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నిర్మించిన పక్కా గృహాలు కూడా శిథిలావస్థకు చేరుకుని వర్షాకాలంలో నీరు కారుతూ అదే పాత బడిన ఇండ్లలో నివాసం అంటూ కూలీనాలీ చేసుకుని బతుకుతున్నారని నాగరాజు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రెప్పాలపట్టు గిరిజనులకు శిథిలావస్థలో ఉన్న పక్కా గృహాల స్థానంలో నూతనంగా పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, శిథిలావస్థలో ఉన్న గృహాలు కూడా పడగొట్టి వాటి స్థానంలో నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేని వారికి తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# 'బోరు'మంటున్నా పట్టించుకోరా..! సీపీఎం

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్




ప్రజల దాహార్తిని తీర్చేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చేతి బోర్లను పట్టించుకునే వారు లేక బోరుమంటున్నాయని సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి విమర్శించారు. శుక్రవారం సిపిఎం నాయకులు శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని పెంకులపాడు గ్రామంలో పర్యటించారు. వేసవి ఎద్దడిని తట్టుకునేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టలేదని మణి మండిపడ్డారు. గ్రామం నడిబొడ్డున ఉన్న ఓ చేతి పంపు శిథిలావస్థకు చేరి పిల్లల పాలిట ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో తాగి నీటి పైపులైన్లు, కొళాయిలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. అధికారులు సత్వరమే స్పందించి చేతి పంపును వినియోగంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాడిపేటలో శ్రీ నాగాలమ్మ అమ్మవారికి వైభవంగా అభిషేకం -- భక్తులతో కిక్కిరిసిన గ్రామం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి రూరల్ మండలం పాడిపేట గ్రామంలో వెలసిన అతి పురాతన శ్రీ నాగాలమ్మ అమ్మవారికి శుక్రవారం ఘనంగా అభిషేకం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఉదయం వేళ నుంచే ఆలయంలో భక్తుల రద్దీ నెలకొని, గ్రామం మొత్తం భక్తి వాతావరణంలో మునిగిపోయింది.అమ్మవారికి పాలు, పన్నీరు, పుష్పాలు, పండ్లతో అభిషేకాలు నిర్వహించి, అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహామంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామస్థులు కలిసి ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం తమకు ఎంతో గర్వకారణమని, గ్రామ ఐక్యతకు ఇది ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో శాంతి, సుభిక్షం నెలకొనాలని కోరుతూ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో గ్రామ యువకులు, మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాయి.

# నేతన్నల జీవితాలల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## - సత్యవేడు నియోజకవర్గం టిడిపి ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

చేనేత, మరమగ్గల కార్మికుల జీవితాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతల గుండెల్లో స్థిర స్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నారాయణవనంలో మరమగ్గ కార్మికులు ఏర్పాటుచేసిన సమావేశంలో సత్యవేడు టిడిపి ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడి సంక్షేమమే లక్ష్యంగా గతంలో ఎన్నడు లేని విధంగా చేనేత కార్మికుల కష్టాలను గుర్తించి వారికి ఆర్థికంగా వెనుదన్ను గా నిలిచేందుకు కుటుంబ ప్రభుత్వం 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రకటించడంతో వేలాది నేతన్నల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. కుటుంబ ప్రభుత్వం నేతన్నల ఎ క్కువ ప్రాతి గా మరమగాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు. టిడిపి ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పి గిరిబాబు, కే వి బి పురం మండల అధ్యక్షులు పి మునుస్వామి యాదవ్, సింగల్ విండో చైర్మన్ టి షణ్ముగం టిడిపి నాయకులు కార్యకర్తలు చేనేత మరమగ్గ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# జి పాలెం తేజవతి ఆధ్వర్యంలో అమరావతి రాజధాని సంబరాలు.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



అమరావతి రాజధాని బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడం-ఇది ప్రజల విజ యం, ఇది రైతుల త్యాగాల ఫలితం! మన అమరావతి రైతులు వాళ్ళు కేవలం భూ మి ఇవ్వలేదు... వాళ్లు తమ భవిష్యత్తు, తమ పిల్లల ఆశలు, తమ కష్టార్జిత సంపదను ఇచ్చారు. 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చి ప్రపంచ స్థాయి రాజధాని కోసం త్యాగం చేశారు. అలాంటి రైతులకు మనం శిరస్సు వంచి వందనం చేద్దాం!వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అమరావతి రైతులను మోసం చేశారు! రాజధానిని మూడు ముక్కలు చేయాలని కుట్ర పన్నారు! రైతులపై కేసులు పెట్టి, వారిని అవమానించారు! ఈ కార్యక్రమంలో, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, బీడీ బాలాజీ, ప్రేమ్ రెడ్డి, బొమ్మిశ్రీకాంత్,చిన్నారెడ్డి, పుష్పనాథన్, ఖాయం హరినాథ్ రెడ్డి,మైనార్టీ నాకు నవాబ్, ఉదయ్ రెడ్డి, కుర్ర కాలువ వేణు, సొంగా పురుషోత్తం, జనసేన మండలాధ్యక్షుడు, నాగరాజు, భాగ్యలక్ష్మి ముఖేష్, గాజుల మండలం శివారెడ్డి,తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం వ్యాపారుల నిలువు దోపిడిని నివారించాలి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈ దినం శ్రీ కాళహస్తి రూరల్ మండలంలో పర్యటించిన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు గారు, అక్కుర్తి గ్రామంలో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్న పద్ధతిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సరైన పర్యవేక్షణలేక పోవడం, అదే విధంగా ఆర్భాటంగా ప్రకటించే దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయటం మీద సవతి తల్లి ప్రేమ ప్రభుత్వం చూపించడంతో రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఎండబెట్టి నిల్వ చేసుకునే సౌకర్యం కోత కోసిన వెంటనే అమ్మి వేస్తుండడంతో దాన్ని వ్యాపారులు దీన్ని అదునుగా తీసుకుని తేమ, తాలు, తరక పేరుతో దాదాపు 10 కేజీలకు పైగా రైతు నుండి మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎలక్ట్రానిక్ కాటాలతో కూడా మోసం చేస్తున్నారని రైతులని ఇన్ని విధాల మోసం చేస్తుంటే వారిని ఆదుకోవాల్సిన సంబంధిత అధికారులు మిల్లర్లు వ్యాపారులు ఇచ్చు లంచాల మధ్యలో తూగుచున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ప్రకటించిన కనీస మద్దతు ధరలకు కూడా కొనుగోలు చేయడం లేదని రైతుల వద్ద నుండి 80 కేజీల ధాన్యాన్ని బస్తాగాలెక్కించి 1700 రూపాయలు మాత్రమే వారికి ధర చెల్లించడం దుర్మార్గమని ఆయన తెలిపారు. ధాన్యం రైతాంగం దోపిడీకి గురికాకుండా నివారించుటకు, రైతాంగం తాము పండించిన పంటను ప్రభుత్వ గిడ్డంగులలో నిలవ ఉంచుకుంటే తగిన విధంగా రుణ సాయం అందించి వారి నాదుకోవాలని అదేవిధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని తాము పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకొనుటకు తగినంత కల్లాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ధాన్యం నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి గిట్టుబాటు ధర వచ్చినప్పుడు వారు అమ్ముకునే విధంగా వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బడ్జెట్లో కేటాయించు ధరల స్థిరీకరణ నిధులు ఏమైనాయని వాటి ద్వారా రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొని రైతాంగానికి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి సి. సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జే. గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సి రామాపురం గ్రామ సర్పంచ్ కే . సుబ్రహ్మణ్యం రెడ్డి ఆత్మీయ వీడ్కోలు సభ



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

ఏప్రిల్ రెండవ తేదీతో సర్పంచుల పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా రామచంద్రపురం మండలంలోని సి రామాపురం పంచాయతీ సర్పంచ్ కందప రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి కి గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించి పంచాయతీ లో చేసిన అభివృద్ధి పనులను కొనియాడారు.తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం సి రామాపురం లోని గ్రామ సర్పంచ్ కందప రెడ్డి గారి సుబ్రహ్మణ్యం రెడ్డి పదవి కాలం నిన్నటితో పూర్తి అయిన సందర్భంగా మండల ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు, పంచాయతీ అధికారులు ఘనంగా వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపిపి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధిలో మండలంలో సి రామాపురం పంచాయతీ ఆదర్శంగా నిలిచిందన్నారు. సర్పంచ్ తనయుడు పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా స్మశానం విషయంలో పంచాయతీలో గ్రామస్తులు పడుతున్నా బాధలు తొలగించాలని మొదటి అభివృద్ధి స్మశాన సమస్య పరిష్కారం చేసా అన్నారు, అలాగే ఆలయాలు అభివృద్ధి, త్రాగునీరు సమస్య, సి సి రోడ్డు అభివృద్ధి ఇలా అనేక రకాల అభివృద్ధి పనులు గ్రామస్తులు సహకారంతో చేసాం అన్నారు.సి. రామాపురం పంచాయతీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి , మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి ని, వార్డ్ మెంబర్లు కు, మాజీ గ్రామ వాలంటీర్లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# సి.రామపురంలో పర్యటించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

రామచంద్రాపురం మండలం సి.రామాపురంలో పర్యటించిన వై ఎన్ ఆర్ సీ పీ చంద్రగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి.సి.రామాపురం సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి పదవీ కాలం ముగియడంతో ఆయన ఇంట జరిగిన ఆత్మీయ విందుకు హాజరైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి రాకతో గ్రామంలో ఉత్సాహంగా పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చిన యువత .గ్రామ పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపించడానికి తుడా ఛైర్మన్‌గా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిూ పూర్తిగా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం రెడ్డి.సి.రామాపురం గ్రామ అభివృద్ధి గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగిందని, సర్పంచ్‌గా అవకాశం కల్పించినందుకు గ్రామంలో తనవంతు బాధ్యతగా కష్టపడి పనిచేశానని చెప్పిన సుబ్రమణ్యం రెడ్డి పదవీ కాలం ముగిసేంత వరకు నమ్మిన పార్టీ, నమ్ముకున్న నాయకుని వెంట నడుస్తూ ప్రజలకు సేవ చేసిన సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి, ఆయన కుమారుడు పవన్‌కుమార్ రెడ్డిలను ఘనంగా సత్కరించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. సర్పంచ్‌గా పదవీ కాలం ముగిసినప్పటికీ పనిచేయాల్సిన సమయం చాలా ఉందని, మీరంతా జగనన్న సైనికులుగా ముందుకురావాలని మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు.



# శభాష్ కలెక్టర్ గారు...

## కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ 2 సంవత్సరాల ప్రస్థానం

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం: కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కలెక్టర్ గా 5.4.2024 తేదీన బాధ్యతలు స్వీకరించి నేటికీ 2 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వారు తనదైన శైలిలో వలు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి జిల్లాపై చెరగని ముద్ర వేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ కలెక్టరు చేయని విధంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ శభాష్ అనిపించుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.. ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రత్యేకించి ఉద్యోగులకు యోగా శిక్షణ తరగతులను నిర్వహించి తాను స్వయంగా ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగాసనాలు వేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా. నిర్వహించారు. జిల్లాలోని మొవ్వ మండలం ప్రముఖ నాట్య క్షేత్రమైన కూచిపూడిలో కూచిపూడి నృత్య భంగిమలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినందుకు రాష్ట్రస్థాయిలో లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా స్వీకరించారు. జిల్లాలో 2024 సాధారణ ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా ప్రశాంతంగా నిర్వహించి అందరి మన్ననలు పొందారు. ఒకానొక సందర్భంలో కృత్తివెన్ను మండలంలోని నిడమర్రు పంచాయతీలోని గౌడు పాలెం ఎస్సీ కాలనీలో ఎన్నికలు బహిష్కరించాలని అక్కడి ప్రజలు నిర్ణయించినప్పుడు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా ఎస్పీ తో కలిసి అక్కడికి వెళ్లి ప్రజలతో మమేకమై కుటుంబ సభ్యులుగా వారితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చి, ఎన్నికల్లో ఓటు వేసేందుకు అంగీకరించేలా ఎంతగానో కృషి చేయడం చెప్పుకోదగ్గ విషయం. 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో అనుసంధానం చేసే ప్రక్రియలో అగ్రస్థానంలో నిలవడంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయ ఆనంద్ చేతులమీదుగా అవార్డు, ప్రశంసా పత్రములను అందుకున్నారు. మచిలీపట్నం నగరంలోని కలెక్టరేట్లో ప్లాస్టిక్ వాడకం నిషేధించి కఠినంగా అమలుపరిచారు. ఇందులో భాగంగా ఒక పేద మహిళల జీవామృతం కు బ్యాంకు ద్వారా పిఎంఈజీపి కింద 15 లక్షల రూపాయల రుణం మంజూరు చేయించి, " అమృత కృష్ణ" పేరుతో ప్రత్యేకించి గాజు సీసాలతో ఒక మంచినీటి శుద్ధి కేంద్రాన్ని" ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారమే కాకుండా కలెక్టరేట్ లో అన్ని శనివారాలలో ప్రత్యేకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టి చెత్తాచెదారాలు లేని పరిశుభ్ర వాతావరణానికి శ్రీకారం చుట్టారు. స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాల విభాగంలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డు 2025 ను పొందే విధంగా కలెక్టర్ విశేషంగా కృషి చేశారు. అంతేకాకుండా మచిలీపట్నం నగరంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు అగ్రస్థానంలో నిలిచి అవార్డుతో ప్రత్యేక గుర్తింపు సాధించారు. ప్రతి శనివారం కలెక్టరు కార్యాలయ ప్రాంగణంలోకి కాలినడకన గాని, సైకిల్ పైన గాని రావాలని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని గత కొన్ని నెలలుగా పకడ్బందీగా అమలు చేస్తున్నారు. తద్వారా శబ్ద కాలుష్యము, వాయు కాలుష్యము నివారించి పర్యావరణ పరిరక్షణకు తనవంతు తీవ్రమైన కృషి చేస్తూ అందరికీ ఆదర్శనీయులుగా నిలుస్తున్నారు. జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా తల్లిదండ్రులు లేని పిల్లలు అనాధలుగా మిగిలిపోకూడదని సత్సంకల్పంతో 23 మంది పిల్లల దత్తత ఇచ్చే కార్యక్రమానికి ఎంతగానో కృషి చేశారు. ప్రతి కుటుంబంలో ఒకరు వ్యాపారవేత్తగా తయారు కావాలని ఉద్దేశంతో 300 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు ఎంతగానో ప్రోత్సాహం ఇచ్చి, బ్యాంకు రుణాలు మంజూరు చేయించి, వారు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా పెద్ద పెద్ద వ్యాపారస్తులు, హోటల్ల యజమానులతో ప్రత్యేక కొనుగోలుదారులు.. అమ్మకందారుల సమ్మేళనాలు నిర్వహించారు. ఆ క్రమంలో చాలామందికి హోటల్ యజమానులతో వ్యాపార లావాదేవీలు అనుసంధానం చేయించారు. పంట కాలువల్లో వృధాగా పెరుగుతున్న గుర్రపుడెక్కతో వివిధ రకాల బుట్టలు, చాపలు, టోపీలు వంటి హస్త కళాకృతులను తయారు చేయుటలో డి ఆర్ డి ఏ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్రంలోనే తొలిసారిగా మచిలీపట్నం మండలం చిన్నాపురంలో ప్రత్యేక శిక్షణ ఇప్పించి వారి వస్తువులకు హయలూమ్స్ బ్రాండింగ్ పేరుతో 10 లక్షల రూపాయల మార్కెటింగ్ సౌకర్యం కల్పించి పెద్ద ఎత్తున జీవనోపాదులు పెంపొందించారు. ఇటీవల రాష్ట్రానికి విచ్చేసిన మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ కు గన్నవరం విమానాశ్రయం లో జిల్లా కలెక్టర్ గుర్రపు డెక్క తో తయారు చేసిన పెట్టెను అందజేసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఈ (ఎలక్ట్రానిక్) సైకిల్ లను ప్రవేశపెట్టి దాదాపు 500 ఎలక్ట్రానిక్ సైకిల్లను దాదాపు 11 వేల రూపాయల రాయితీ ధర తో స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేశారు. ఆయిల్ ఫామ్ ద్వారా అధిక ఆదాయం పొందవచ్చనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా రైతులకు పలు అవగాహన సదస్సులు నిర్వహించి వారిని చైతన్య పరిచారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని, పీఎండిఎస్ ద్వారా 32 రకాల విత్తనాలతో తొలకరి జల్లులు కురవకముందే పంట పొలాల్లో వేసుకుంటే వ్యవసాయం లాభసాటి అవుతుందని రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుడమేరు వరదల సందర్భంగా జిల్లా యంత్రాంగంతో సహా ప్రజలందరిని అప్రమత్తం చేసి కంట్రోల్ విభాగం ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాత్రింబవళ్లు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా విజయవాడలో బుడమేరు వరదల కారణంగా అక్కడి ప్రజలు అవస్థలు పడుతుంటే వివిధ రకాల సేవలు అందించే నిమిత్తం రాత్రింబవళ్లు కష్టపడి మత్స్యకారులను ఒప్పించి మచిలీపట్నం నుండి 150 మంది మత్స్యకారులు, 75 పడవలను సిద్ధం చేసి అక్కడికి పంపించారు. రాష్ట్రంలో ఈ (ఎలక్ట్రానిక్)కార్యాలయ దస్త్రాలను వేగవంతంగా పరిష్కరించడంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అగ్రస్థానంలో నిలిచి రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ప్రశంసలు అందుకున్నారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని బాలికలకు శానీటరీ ఇన్సినీరేటర్లు లేకపోవడంతో ఇబ్బంది పడుతుంటే గుర్తించి ఈసారి 2026 నూతన సంవత్సరం రోజున ప్రభుత్వ అధికారులు ఎవరూ కూడా పుష్పగుచ్ఛాలు గాని, మిఠాయిలు గాని తీసుకుని రావద్దని స్పష్టంగా తెలియజేసి బాలికలకు అవసరమైన శానిటరీ ఇన్సెనేరేటర్లు తోపాటు సంక్షేమ వసతి గృహాల్లో నేలపై కూర్చొని చదువుకుంటున్న విద్యార్థులకు అవసరమైన చిన్నపాటి బల్లలను తీసుకొని రావాలని" కృష్ణ సంకల్పం " అనే పేరుతో పిలుపునిచ్చారు. దీంతో జిల్లా అధికారులందరీ నుండి అనూహ్య స్పందన వచ్చి వాటిని తీసుకొని రావడంతో సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్ ని ఎంతగానో అభినందించారు. జిల్లాలో 150 మందికి కారుణ్య నియామకాలను, 132 మందికి వివిధ హోదాలలో పదోన్నతులు కల్పించారు. సమాజంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యం పి...4 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తూ జిల్లాలో ఇప్పటివరకు 78 వేలకు పైగా బంగారు కుటుంబాలను గుర్తించి అందులో 44,270 బంగారు కుటుంబాలను 2,903 మార్గదర్శియులకు దత్తత కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారు. జిల్లాలో ప్రతి సోమవారం జరిగే మీకోసం కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని ఎప్పటికప్పుడు సూచించడం జరుగుతున్నది. ఆ ప్రకారం జిల్లాలో ఇప్పటివరకు 41,578 అర్జీలు రాగా అందులో 81 శాతం 33,653 అర్జీలను పరిష్కరించారు. మిగిలినవి వివిధ దశలో పురోగతిలో ఉన్నాయి. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కనీస అభ్యసనంలో వెనుకబడి ఉండటం గమనించి వారికి ఆయా గ్రామాల్లో దగ్గరుండి శ్రద్ధ వహించి చదువు చెప్పడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన 1800 మంది నిర్మాణ వాలంటీర్లను ప్రత్యేకంగా నియమించి ఫౌండేషనల్ లిటరసీ న్యూమరసి (ఎఫ్ ఎల్ ఎన్ )ప్రాథమిక విద్య బోధించేందుకు కృషి చేస్తున్నారు. జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా పారిశ్రామిక వార్డులలో యూనిట్లు మంజూరై వివిధ కారణాల వలన ఆగిపోయిన దాదాపు 300 పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక అధికారులను నియమించి త్వరితగతిన నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించే విధంగా ఎంతగానో కృషి చేస్తున్నారు. జిల్లాలో 22ఋ భూముల నిషేధిత జాబితాలో పెద్ద ఎత్తున ఉన్న ప్రజల భూములను తొలగించి వారినీ అన్ని విధాల ఆదుకున్నారు. జిల్లా అధికారులకు ఎంతటి పెద్ద సమస్య వచ్చినా దాన్ని లోతుగా అధ్యయనం చేసి చాకచక్యంగా పరిష్కార మార్గం చూసి అధికారులకు ఎంతగానో మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర సలహాలు సూచనలతో జిల్లాను వివిధ రంగాలలో ప్రగతి ప్రధాన నడిపిస్తున్నారు.




















### భారత దేశం మొత్తంలో ఉత్తమ ఐఎఎస్ అధికారి అవార్డు సాధించిన కృష్ణా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ కి ఘన సన్మానం.

ఇటీవల ముస్సోరి లో ఐఎఎస్ అధికారులకు నాలుగు వారాల పాటు శిక్షణా కార్యక్రమాలు జరిగాయి. ఆ శిక్షణా కార్యక్రమాల లో అన్ని విభాగాల్లో ఓవరాల్ గా విజయం సాధించిన కృష్ణా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ కి ఉత్తమ ఐఎఎస్ అధికారి గా అవార్డు లభించింది. కలెక్టర్ మాట్లాడుతూ నిరంతర యోగా సాధనతో ఈ అవార్డు సాధించగలిగానని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు గురునాధబాబు , మహాలక్ష్మీ తేజస్వీ కుమార్, మద్దాల చింతయ్య, వడ్డి శ్రీనివాస్, శీలం రమేష్, మానేపల్లి శ్రీనివాస్, రేఖా రంజిత, మరియు సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాదు, ఫైర్ ఆఫీసర్ జగన్మోహన్ రావు, అశోక్ మాస్టారు, మాటూరి విజయ భాస్కర్ మరియు యోగా సభ్యులు అందరూ సంయుక్తంగా కలెక్టర్ ని ఘనంగా సన్మానించారు.

## అన్నవరం బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

### -అధికారులతో ఈఓ సమీక్షా సమావేశం



ప్రజాభూమి, అన్నవరం: కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, దేవస్థానం సిబ్బంది మరియు వివిధ విభాగాల అధికారులతో కార్యనిర్వహణాధికారి వెంద్ర త్రినాధరావు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించడమే లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తుల కోసం చలువ పందిళ్లు, తాగునీరు మరియు క్యూ లైన్లలో తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్వామివారి దర్శనం కోసం వచ్చే సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తూ, రద్దీని నియంత్రించేందుకు పటిష్టమైన ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ఉత్సవాల సమయంలో కొండపై పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా అదనపు సిబ్బందిని నియమించి, ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రత: పోలీస్ శాఖ సమన్వయంతో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని, కొండపైకి వచ్చే వాహనాల నియంత్రణ మరియు పార్కింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చర్చించారు. భక్తులందరికీ స్వామివారి ప్రసాదం అందుబాటులో ఉండేలా తగిన నిల్వలను సిద్ధం చేయాలని ప్రసాదం విభాగానికి సూచించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలలో సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి, దేవస్థానానికి మంచి పేరు తీసుకురావాలని ఈఓ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దేవస్థానం ఏఈఓలు, సూపరింటెండెంట్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధతపై తునిలో ఘనంగా విజయోత్సవ వేడుకలు...



(తుని): ప్రజా భూమి ప్రతినిధి

ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై తుని నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పార్లమెంటు ఉభయ సభలు అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని స్వాగతిస్తూ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల దివ్య తేటగుంటలోని తన క్యాంప్ కార్యాలయంలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్‌లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పరిపూర్ణ మద్దతుతోనే ఇది సాధ్యమైందని కొనియాడారు. అమరావతికి చట్టబద్ధత లభించిన నేపథ్యంలో ఎమ్మెల్యే యనమల దివ్య సారథ్యంలో తుని పట్టణంలో అమరావతి సంబరాలు అంబరాన్నంటాయి. కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత తుని కూటమి కార్యాలయం వద్ద శ్రేణులు ఆమెకు "జై అమరావతి" ప్లకార్డులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, సీనియర్ నేత యనమల రాజేష్‌లతో కలిసి సాయినగర్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి ప్రారంభమైన అమరావతి సంబరాల్లో భాగంగా ఎమ్మెల్యే దివ్య స్వయంగా స్కూటర్ నడిపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. వేలాది ద్విచక్ర వాహనాలతో సాగిన ఈ ర్యాలీ గణపతి నగర్, ఎం.ఆర్. పేట, ఎస్. అన్నవరం, ఆంజనేయ స్వామి టెంపుల్, బాలాజీ రోడ్డు మీదుగా గొల్ల అప్పారావు సెంటర్ వరకు సాగింది. అక్కడ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఎన్టీ రామారావు విగ్రహాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో చెక్కుచెదరని రీతిలో అమరావతిని అభివృద్ధి చేసేందుకు ఈ చట్టబద్ధత ఎంతో దోహదపడుతుందన్నారు. పట్టణమంతా అమరావతి నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, సుర్ల లోవరాజు, మల్ల గణేష్, కుసుమంచి సత్యనారాయణ, సూరంపూడి చంద్రశేఖర్, పరవాడ తాతబాబు, చోడిశెట్టి గణేష్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైన్ షాపులపై తనిఖీలు

### - సీసీ కెమెరాల పరిశీలన - బ్యాకప్ ఏర్పాట్లపై సూచనలు - సీఐ. నరసింహులు




ప్రజాభూమి, వేంపల్లె జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పరిధిలోని వైన్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు సీఐ. నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి వైన్ షాపులో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరును పరిశీలించినట్లు చెప్పారు. షాపు నిర్వాహకులకు సూచనలు చేస్తూ, సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, రికార్డింగ్ డేటా భద్రపరచడానికి తగిన బ్యాకప్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. తనిఖీల అనంతరం అవసరమైన మార్పులు చేయించామని, అన్ని వైన్ షాపుల్లో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు సీఐ.నరసింహులు తెలిపారు.

## మంత్రిని కలిసిన జిల్లా పరిషత్ సిఇవో



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం కలటూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన "మీ భూమి––మీ హక్కు" కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని జిల్లా పరిషత్ సిఇవో, నూజివీడు నియోజకవర్గ ప్రత్యేక అధి కారి పి. జగదాంబ మర్యాదపూర్వకంగా కలి సి పూలమొక్కను అందజేశారు. అనంత˘రం జరిగిన కార్యక్రమంలో రైతులకు రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.

## పాపులకోసం తన ప్రాణాన్ని ఫణంగా పెట్టిన కరుణామయుడు జీసస్

- విఆర్ పురంలో ఘనంగా గుడ్ ఫ్రైడే
- ఉపవాస దీక్షలతో చర్చిలలో ప్రార్ధనలు



ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.

పొరుగువారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ, తాను భూమిపై జీవించిన రోజుల్లో ఏసు ప్రభువు బోధనలు చేశారని, సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు ఫణంగా పెట్టిన కరుణామయుడు జీసస్ అని, విఆర్ పురం సంత పాకాల వద్ద గల షాలోమ్ ప్రేయర్ హౌస్ చర్చి పాస్టర్ బి. డేవిడ్ లివింగ్ స్టన్ అన్నారు. క్రైస్తవ సోదరులు జరుపుకొనే ముఖ్యమైన పండుగలలో ఒకటి గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం). ఈ గుడ్ ఫ్రైడే పండుగను మండలంలోని క్రైస్తవ భక్తులు శుక్రవారం గ్రామ గ్రామాన వాడవాడల ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ భక్తులు వేకువ జామునే నిద్రలేచి పవిత్ర స్నానాలు చేసి, ఉపవాసం చేస్తూ, వారి సమీపంలోని చర్చిల్లో ప్రార్ధనలు, ఏసు ప్రభువు భక్తి పాటలు పాడుతూ రోజంతా గడిపారు. గుడ్ ఫ్రైడే శుభశుక్రవారం అంటే మానవాళి చేసిన పాపాల కోసం, తన ప్రాణాలను జీసస్ సిలువపై పణంగా పెట్టారని చెబుతారు. జీసస్‌ను సిలువపై వ్రేలాడదీసిన రోజును పవిత్ర శుక్రవారం, లేదా గుడ్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు. యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుస్తారు. ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటూ ప్రార్థనలో గడపటం అనాదిగా వస్తున్న క్రైస్తవ భక్తుల ఆచారం.

## అమరావతికి చట్టబద్ధత - కొత్త ఉత్సాహం

### లోక్‌సభ ఆమోదంతో రాజధాని అంశానికి క్లారిటీ

### ఆగిరిపల్లిలో బైక్ ర్యాలీలు, సంబరాలు



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించడం శుభపరిణామమని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లిలో కూటమి నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం మంత్రి మాట్లాడుతూ, రాజధాని అంశంపై ఉన్న అనుమానాలు తొలగి రాష్ట్ర అభివృద్ధికి బిల్లు దోహదపడుతుందని తెలిపారు. రైతుల పోరాటానికి ఇది ఫలితమని పేర్కొన్నారు.

# రబీ ధాన్యం సేకరణకు సర్వం సిద్ధం

- 23 లక్షల మెట్రిక్ టన్నులు ప్రభుత్వ లక్ష్యం
- మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్
- రేపటి నుండే రబీ సీజన్ ధాన్యం సేకరణను ప్రారంభిస్తున్నామని వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా 1,917 సేకరణ కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని వెల్లడి..రైతుల కోసం 5.40 కోట్ల గన్ని బ్యాగులు, రవాణాకు 17,262 వాహనాలను సిద్ధం చేశాము.
- రైతు ఖాతాల్లో 48 గంటల్లోనే నగదు జమ ..దళారులను నమ్మి మోసపోవద్దు.. నిబంధనలు అతిక్రమిస్తే మిల్లర్లపై కఠిన చర్యలు
- గ్యాస్ సరఫరాలో సాధారణ స్థితి.. తగ్గుతున్న బ్యాక్‌లాగ్ బుకింగ్స్
- నిడదవోలు ప్రాంత అభివృద్ధికి మంత్రి దుర్గేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడిన మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాభూమి ప్రతినిధి – నిడదవోలు

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రబీ ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సంయుక్తంగా ప్రకటించారు. శుక్రవారం నిడదవోలులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

**ఖరీఫ్ విజయవంతం – రికార్డు స్థాయిలో సేకరణ:** ఖరీఫ్ సీజన్‌ను కూటమి ప్రభుత్వం అత్యంత విజయవంతంగా ముగించిందని మంత్రులు తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వంటి ప్రాంతాల్లో సాగు ఆలస్యమైనప్పటికీ, అక్కడ రికార్డు స్థాయిలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించబోతున్నామని వెల్లడించారు. ఇదే ఉత్సాహంతో రబీ సీజన్‌లోనూ అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రేపటి నుండే ధాన్యం సేకరణ ప్రారంభించబోతున్నామన్నారు.

**రైతు పక్షపాతి ప్రభుత్వం – గత గణాంకాలతో పోలిక :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2022–23లో 14.12 లక్షలు, 2023–24లో కేవలం 12.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారని.. కానీ కూటమి ప్రభుత్వం గత రబీలో 22 లక్షల లక్ష్యానికి గానూ 19.84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రికార్డు సృష్టించిందని గుర్తు చేశారు. 2.01 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 4,575 కోట్లు కేవలం 48 గంటల్లోనే జమ చేసి రైతులకు అండగా నిలిచామన్నారు.. ఈ ఏడాది 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం



సేకరణ చేపట్టి రూ.11,300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో కేవలం 24 గంటల్లోనే జమ చేశామని గుర్తుచేశారు.అందులో సుమారు రూ.7300 కోట్ల రూపాయలు కేవలం 8 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతులు హర్షించడం తమకు సంతోషం కలిగించిందన్నారు.

**రబీ సేకరణకు పక్కా ప్రణాళిక:** ఈ రబీలో 23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతుల కోసం 5.40 కోట్ల గన్ని బ్యాగులు, రవాణాకు 17,262 వాహనాలను సిద్ధం చేశామని ప్రకటించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కల్లాల వద్దే, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గోదాలు అందిస్తామన్నారు. 24 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

**రైతులకు నూతన సౌకర్యాలు:** రైతులు తమకు ఇష్టమైన మూడు రైస్ మిల్లుల్లో ఏదో ఒకదానిని ఎంచుకునే వెసులుబాటు కల్పించామని, వాట్సప్ ద్వారా కూడా ఈ ఏర్పాట్లు చేసుకోవచ్చని మంత్రులు వివరించారు. మిల్లుల వద్ద రైతులు వేచి ఉండే అవసరం లేకుండా పర్యవేక్షణ ఉంటుందన్నారు. "రైతు తెచ్చిన పెట్టుబడికి వడ్డీ భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతోనే 48 గంటల్లో నగదు జమ చేస్తున్నాం. 98 శాతం మంది రైతులు ఈ విషయంలో సంతోషంగా ఉన్నారు" అని వారు తెలిపారు.

**గ్యాస్ సరఫరాపై స్పష్టత:** రాష్ట్రంలో గ్యాస్ కొరత క్రమంగా తొలుగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మార్చి రెండో వారంలో రోజుకు 5 లక్షల వరకు పెరిగిన బుకింగ్స్, ఏప్రిల్ 2 నాటికి 2.97 లక్షలకు తగ్గాయని వివరించారు.

**మంత్రి దుర్గేష్ పై మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశంసల జల్లు :** ధాన్యం కొనుగోలు, గ్యాస్ సరఫరా, నిత్యావసర వస్తువుల సరఫరాలో వినూత్న మార్పులు తీసుకొచ్చిన మంత్రిగా నాదెండ్ల మనోహర్ పేరు గడించారని మంత్రి దుర్గేష్ అన్నారు. నిడదవోలులో పత్రికా సమావేశం నిర్వహించి రైతాంగానికి సంబంధించిన అంశాలపై ప్రధానాంశాలు వివరించడం సంతోషకరమన్నారు. నిడదవోలు ప్రజానీకం తరపున సాదరస్వాగతం పలికారు. మంత్రి దుర్గేష్‌తో తనకు రెండు దశాబ్దాల సాన్నిహిత్యం ఉందని, నిడదవోలు ప్రాంత అభివృద్ధికి మంత్రి దుర్గేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ కొని యాడారు. గతంలో ఇరువురం కలిసి అనేక ప్రజా సమస్యలపై పోరాటం చేశామన్నారు. గతంలో మంత్రి దుర్గేష్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా అనేక పోరాటాలు చేసి ప్రజల కోసం మంచి పనులు చేశారన్నారు. అంతకు ముందు నిడదవోలు విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు మంత్రి కందుల దుర్గేష్ ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గ కూటమి నాయకులతో కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పలు ప్రాంతీయ అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కూట మి నాయకులు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు తక్షణమే రక్షణ చట్టం అమలు చేయాలి..బిసివై పార్టీ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం

బిసిలకు తక్షణమే నేటి ప్రభుత్వం రక్షణ చట్టం అమలు చేయాలని బిసివై పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్టా వీరబాబు గౌడ డిమాండ్ చేసారు. శుక్రవారం అమలాపు రంలో ఆయన మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విజయవాడలో భారీ సమావేశం నిర్వహించడం జరిగిందని, ఆ సమావే శంలో 5 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందనన్నారు. బిసి రక్షణ చట్టం అమలు, రాజధాని ప్రాంతంలో బిసిలకు 1000ఎకరాల కేటాయింపు, బిసి కులాల అన్ని కార్పొరే షన్లకు నిధులు,సమగ్ర కుల గణన, విద్యా– ఉద్యోగ– స్థానిక సంస్థలు–చట్ట సభలలో 44 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రభుత్వం ఏప్రిల్ 10 నాటికి స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ఏప్రిల్ 11న విజయవాడలో బిసివై పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారదీక్ష చేయడం జరుగు తుందని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసారు. బిసి నాయకులు మట్టపర్తి సూర్య చంద్రరావు దాడులకు గురై బానిసలుగా బిసి కులస్తులు అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.

## ఏలేశ్వరం మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే



ప్రజాభూమి ప్రతినిధి – ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లోని పలు చర్చిలలో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకల శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్ సి ఎం చర్చి ఆధ్వర్యంలో సిలువ ర్యాలీగా మెయిన్ రోడ్ లో బాలాజీ చౌక్ మీదుగా మేరీ మాత కొండ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్సీఎం ఫాదర్ ఎం.రాయప్ప మాట్లాడుతూ ప్రపంచంలో సర్వ మానవాళి శాంతి సహనం సామరస్యంతో మెలగాలన్న ఏసుక్రీస్తు శాంతి బోధనలను విశ్వాసులంతా ఆత్మతోనూ సత్యంతో ఆచరించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఏసుక్రీస్తు తనని తాను మానవులు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా తానే సిలువపై బలియాగం అయ్యాడని ఆ రోజునే గుడ్ ఫ్రైడేగా జరుపుకోవడం పూర్వం నుంచి సంప్రదాయంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రైస్తవ సోదర సోదరీ మణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చేదువాడ బ్రిడ్జి వద్ద పొంచి ఉన్న ప్రమాదం!

- అధికారులు దృష్టి పెట్టాలి
- జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది

ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు

కాజులూరు మండలం చేదువాడ బ్రిడ్జి వద్ద అప్రోచ్ పనులు పూర్తి కాకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని వీటికి వెంటనే పరిష్కారం చూపాలని కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సంబంధిత శాఖ అధికారులను కోరారు. ఈ మేరకు మన ఊరు మన జెండా, కార్యక్రమంలో భాగంగా, కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీతో పాటు పలువురు మండల బిజెపి శ్రేణులు మండల పరిధిలో గ్రామాల్లో పర్యటించిచారు. పర్యటనలో భాగంగా చేదువాడ బ్రిడ్జి వద్దకు చేరుకున్న బిజెపి శ్రేణులు ఇక్కడ ఇటీవల జరిగిన రహదారి నిర్మాణం పనులు కారణంగా రోడ్డుకు సంబంధించిన ఇరువైపులా ఉండూరు, మంజేరు, వెళ్లే రహదారిలో అప్రోచ్లుప్రమాదకరంగా ఉండడానికి గమనించారు.



దీంతో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లోనూ భారతీయ జనతా పార్టీ స్థూపాలు వేసే దిశగా కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు, ఈ పర్యటనలో భాగంగా చేదువాడ బ్రిడ్జి దగ్గర, సింగిల్ రోడ్డు హైట్ ఉండి, ఇటు ఉండూరు వైపుకు, అటు మంజేరు వైపుకు, అప్రోచ్, చాలా ప్రమాదకరంగా ఉండడాన్ని గమనించామన్నారు, వెంటనే అధికారులు అప్రమత్తం అవ్వాలని, ఈ అప్రోచ్ పనులు వెంటనే పూర్తి చేసి ప్రమాదరహిత రవాణా సౌకర్యం, వాహనాలకు ప్రజలకు మెరుగుపరచాలని అధికారులను ఆయన కోరారు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రోడ్ల విషయంలో చాలా స్పష్టత వైఖరి వ్యవహరించి, నాణ్యతతో కూడిన వేగవంతమైన రవాణా సౌకర్యం అందేలా చర్యలు చేపట్టి ప్రజలకు సౌకర్యం కల్పించడంలో సఫలీకృతం అయ్యారని అన్నారు.అయితే అధికారులు దీనిని నిర్లక్ష్యం చేస్తే చూస్తుంటే ఊరుకునేది లేదని, ఈ విషయం మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు, వాసంశెట్టి రామకృష్ణ నిమ్మన రాజేష్, పెందుర్తి సత్యనారాయణ పెంకే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యు టి ఎఫ్ ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్

ప్రజాభూమి ప్రతినిధి – ఏలేశ్వరం

ఏలేశ్వరం మండల కేంద్రంలో యుటిఎఫ్ కార్యాలయంలో ఈనెల ఆరో తేదీ నుండి ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి జట్ల సోమ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎం.డి.ఓ కార్యాలయం వెనక నూతనంగా నిర్మించిన యు.టి.ఎఫ్ కార్యాలయంలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు అనుబ యజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన, ఉచిత స్టడీ మెటీరియల్ డైలీ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈనెల ఆరవ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని మరిన్ని వివరాల కోసం 80195 21021, 6301233897, 94915 75119, నంబర్లను సంప్రదిం చవలసిందిగా ఆయన తెలిపారు.

## ప్రభుత్వ సేవలు అందరికీ సమానంగా అందాలి

### ఫిర్యాదుదారులను పదేపదే రప్పిస్తే కఠిన చర్యలు



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం కలుటూరు గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొని ప్రజల వినతులను స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ పరిష్కారం చేయాలని ఆదేశించారు. రెవెన్యూ, గృహ స్థలాలు, పింఛన్లు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకోవాలని తెలిపారు. సమస్యలను త్వరగా పరిష్కరించకుండా ఫిర్యాదుదారులను పదేపదే కార్యాలయాలకు రప్పిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిష్కారం ఆలస్యమైతే కారణాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గనుల ముప్పు తొలగిద్దాం... సురక్షిత భవిష్యత్తు సాధిద్దాం

### నేడు గనుల అవగాహన దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి – తొండూరు

ప్రపంచవ్యాప్తంగా గనుల వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4న గనుల అవగాహన దినోత్సవాన్ని నిర్వహిస్తారు. యుద్ధాలు, ఘర్షణల సమయంలో భూగర్భంలో అమర్చిన ల్యాండ్ మైన్స్ అనేక సంవత్సరాల తర్వాత కూడా ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. గనుల వల్ల ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, చిన్నపిల్లలు, పశువులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రమాదాలను నివారించేందుకు ప్రజలకు గనుల గుర్తింపు, వాటి నుండి దూరంగా ఉండే విధానాలు, అప్రమత్తతపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంలో ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, గనుల తొలగింపు చర్యలను వేగవంతం చేస్తున్నాయి. అలాగే గనుల బాధితులకు సహాయం అందించేందుకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నారు. "సురక్షితమైన భవిష్యత్తు కోసం గనుల ముప్పును తొలగిద్దాం" అనే సందేశంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో జాగ్రుతి కల్పిస్తున్నారు.

## కోనసీమ భగీరధుడు ఎమ్మెల్యే బండారు అంటూ నినాదాలు చేసిన రైతులు నాయకులు

- లొల్ల లాకుల పునరుద్ధరణకు రూ.74.20 కోట్ల మంజూరు
- ఆత్రేయపురంలో హర్షాతిరేకాలు, భారీ ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

ఆత్రేయపురం మండలంలో కీలకమైన లొల్ల లాకుల పునరుద్ధరణకు ప్రభుత్వం రూ.74 కోట్ల 20 లక్షల నిధులను మంజూరు చేయడంతో మండల వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, రైతులు కలిసి గోదావరి నీటి పారుదల అభివృద్ధికి విశేష సేవలు అందించిన సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే బండారు



సత్యానందరావు కృషి ఫలితంగా ఈ నిధులు మంజూరైనట్లు పేర్కొంటూ ఆయనను "కోనసీమ భగీరధుడు"గా కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఫ్లెక్సీని ఏర్పాటు చేసి, పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు "కోనసీమ భగీరధుడు బండారు" అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొ న్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. అనంతరం లొల్ల లాకుల నుండి భారీ ర్యాలీగా బయలుదే రిన నాయకులు, రైతులు, కార్యకర్తలు రావులపాలెం క్యాంప్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడం గమనార్హం. మార్గమంతా నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, లొల్ల లాకుల పునరుద్ధరణతో ఆత్రేయపురం మండలం సహా పరిసర ప్రాంతాల్లో వ్యవసా యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. నీటి పారుదల సౌకర్యం మెరుగుపడటంతో పంటల దిగుబడి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. కోనసీమ ప్రాంత అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన అడు గని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

ప్రజాభూమి





# బీసీల రిజర్వేషన్ల కోసం 'బీసీవై' ఆమరణ నిరాహార దీక్ష

- ఏప్రిల్ 11న మంగళగిరిలో బోడె రామచంద్ర యాదవ్ దీక్ష
- చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లే మా లక్ష్యం
- కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే ఈ నిర్ణయం: కోన నాగార్జున

కృష్ణాజిల్లా మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో):
జనాభా ప్రాతిపదికన బీసీలకు చట్టసభల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఇతర ప్రధాన డిమాండ్ల సాధన కోసం భారత చైతన్య యువజన పార్టీ (BCY) అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమయ్యారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 11న మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ దీక్ష ప్రారంభం కానుంది. ఈ మేరకు బీసీవై పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు కోన నాగార్జున శుక్రవారం మచిలీపట్నం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పాలకుల నిర్లక్ష్యమే కారణంకోన నాగార్జున మాట్లాడుతూ, గత ఫిబ్రవరిలో నిర్వహించిన 'బీసీ మహాగర్జన' సభ ద్వారా బీసీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీల సమస్యల పరిష్కారానికి ఆశించిన రీతిలో స్పందించలేదని విమర్శించారు. బీసీల అభివృద్ధి కేవలం నినాదాలకే పరిమితం కాకూడదని, ఆచరణలో వారికి దక్కాల్సిన వాటా దక్కాలని స్పష్టం చేశారు.రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలపండిరామచంద్ర యాదవ్ చేపట్టబోయే ఈ ఆమరణ నిరాహార దీక్ష బీసీల ఆత్మగౌరవ పోరాటమని, అందుకే అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బీసీ నాయకులు, కార్యకర్తలు, కుల సంఘా ల ప్రతినిధులు పార్టీలకు అతీతంగా తరలివచ్చి మద్దతు తెలపాలని నాగార్జున విజ్ఞప్తి చేశారు. బీసీల ఐక్యతతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బీసీవై పార్టీ అవనిగడ్డ కన్వీనర్ బోల్లా ఫణిబాబు, కృష్ణా జిల్లా యూత్ కోఆర్డినేటర్ గన్నే రవిశంకర్, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అనగాని రాంప్రసాద్, పెనమలూరు నియోజకవర్గం కన్వీనర్ తోకల రామకృష్ణ తదితరులు పాల్గొని బీసీల హక్కుల కోసం గళమెత్తారు.

## మోపిదేవి పంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ హరనాథ్



అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి మండల కేంద్రమైన మోపిదేవి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా తాహశీల్దార్ ముప్పిరిశెట్టి హరి హరనాథ్ బాధ్యతలు చేపట్టారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ ల పదవీ కాలం ఏప్రిల్ రెండవ తేదీ గురువారంతో ముగిసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం సాయంత్రం కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లాలోని పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులను విడుదల చేశారు. మోపిదేవి మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల వివరాలను ఎండిఓ జంగం స్వర్ణభారతి వెల్లడించారు.మండల కేంద్రమైన మోపిదేవి పంచాయతీ ప్రత్యేక అధికారిగా తాహశీల్దార్ హరినాథ్ శుక్రవారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. మోపిదేవి లోని గ్రామ సచివాలయం - 1 కార్యాలయంలో హరినాథ్ బాధ్యతలు తీసుకున్నారు.పారిశుద్ధ్యం, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించనున్నట్లు హరనాథ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన మోపిదేవిలో కొలువుతీరిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ ప్రాశస్త్యానికి శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ సూచనలతో తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. పంచాయతీ సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు తదితర సిబ్బందితో పంచా యతీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తహశీల్దార్ హరనాథ్ చెప్పారు.ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు హరనాథ్ కు పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు. కాగా ఇప్పటి వరకు నందిగం మేరీరాణి సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించారు.

## అమరావతి 'అజేయం'.. జగన్ రెడ్డికి ప్రజలే నేర్పారు గుణపాఠం

- పార్లమెంట్‌లో రాజధాని ఆమోదం చారిత్రాత్మకం కొత్త నాగబాబు
- 151 నుండి 11 సీట్లకు పడిపోయినా జగన్ రెడ్డిలో మార్పు లేదు
- 'మావిగన్' అంటూ కొత్త డ్రామాలు.. ఊసరవెల్లి కూడా ఉలిక్కిపడేలా వైసీపీ తీరు
- చంద్రబాబు శ్రమ ఫలించింది.. ఏపీకి ఇక తిరుగులేదు




కృష్ణాజిల్లా మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతి అజేయంగా నిలుస్తుందని, దీనిని అడ్డుకోవడం ఎవరి తరమూ కాదని రాష్ట్ర పార్టీ కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్ (నాగబాబు) స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత వైకాపా ప్రభుత్వంపై, మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వైఖరిపై నిప్పులు చెరిగారు.మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారుఅమరావతి రాజధానిని ఎడారిగా, స్మశానంగా మార్చిన వ్యక్తి జగన్ రెడ్డి అని నాగబాబు ధ్వజమెత్తారు. "మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి ప్రజలను అయోమయానికి గురిచేశారు. భారతదేశ చరిత్రలో రాజధాని లేని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఏకైక వ్యక్తి జగన్ రెడ్డి మాత్రమే" అని ఎద్దేవా చేశారు. దేవతల రాజధాని అయిన అమరావతిని 'మావిగన్' అంటూ హేళన చేయడంపై రాష్ట్ర ప్రజలు ఛీదరించుకుంటున్నారని మండిపడ్డారు.అమరావతి రైతుల పోరాటం.. జగన్ పతనంజగన్ రెడ్డి రాక్షస పాలనకు విసిగిపోయిన ప్రజలు 151 సీట్ల నుండి 11 సీట్లకు తగ్గించారని, అయినా ఆయనలో మార్పు రాలేదని నాగబాబు విమర్శించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను నాడు పెట్టిన ఇబ్బందులను దేశమంతా చూసిందని, ఆ రైతుల పోరాటమే నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి, జగన్ పతనానికి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.పార్లమెంట్ తీర్మానం.. చారిత్రాత్మక విజయం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కేంద్రం సానుకూలంగా స్పందించిందని నాగబాబు హర్షం వ్యక్తం చేశారు. "భారత పార్లమెంటు ఉభయ సభల్లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఆమోదించడం ఒక అద్భుత ఘట్టం. త్వరలోనే రాష్ట్రపతి ఆమోదముద్రతో రాజధానిగా నోటిఫై కానుంది. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల విజయం" అని కొనియాడారు. వైసీపీ ఎంపీల వాకౌట్ పై ధ్వజంఅమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకిస్తూ వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో వాకౌట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వైసీపీ నాయకుల అసలు రంగు మరోసారి బయటపడిందని, జగన్ రెడ్డి కొత్తగా 'మావిగన్' అనే సినిమాకు తెరతీశారని విమర్శించారు. ఇకముందు ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీకి పుట్టగతులు ఉండవని ఆయన హెచ్చరించారు. అమరావతి సృష్టికర్త చంద్రబాబు పడిన కష్టం నేడు ఫలించిందని, రాష్ట్ర అభివృద్ధి ఇక వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇరిగేషన్ పనుల అంచనాల తయారీలో అధికారుల అలసత్వం

**అధికారులు తీరు మార్చుకోవాలన్న మంత్రి నిమ్మల**
**ఆదివారంలోగా అంచనాలు సమర్పించాలని ఆదేశం**
**సిఈలతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి నిమ్మల రామానాయుడు**



అమరావతి ప్రజా భూమి ప్రతినిధి
గతంలో ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా కాకుండా, ఇరిగేషన్ అధికారులు తీరు మార్చు కోవాలని హెచ్చరించారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈలతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన మంత్రి నిమ్మల నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత, వంటి పనులకు సంబందించిన అంచనాల తయారీపై సమీక్ష నిర్వహించారు. ఆయా పనులకు సంబందించి మార్చి 25వ తేదీలోపు నియోజకవర్గాల వారీగా అంచనాలు రూపొందించి పంపించాలని ఆదేశించినా, ఇప్పటి వరకు కొంత మంది చీఫ్ ఇంజనీర్లు సరిగా అంచనాలు సమర్పించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారాయన. కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, మట్టి పూడిక తీత వంటి పనులు చేయడానికి ఏప్రియల్, మే, నెలలో మాత్రమే అవకాశం ఉంటుంది. ఆతరువాత ఖరీఫ్ సీజన్ మొదలైతే పనులు చేయడానికి అవకాశం ఉండదని, గతంలో ఏప్రియల్, మే నెలలో చేయాల్సిన పనులకు జూన్ లో అనుమతులు ఇచ్చేవారని, పనులు మొదలుపెట్టిన వెంటనే కాలువలకు నీళ్ళు వదిలేవారని, దీంతో పనులు సగంలోనే వదిలేయాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ఇలా చేయడం వల్ల ఆయకట్టు చివరన ఉన్న పొలాలకు సాగు నీరందక రైతులు ఇబ్బందిపడాల్సి వస్తుందని, ఇలా గతంలో వ్యవహరించిన తీరులో కాకుండా ముందుగానే అంచనాలు రూపొందించి, ఆర్ధిక శాఖ అనుమతులు పొందితే సీజన్ మొదలయ్యేలోగా పనులు కూడా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కావున నియోజకవర్గాల వారీగా పనులకు సంబందించిన అంచనాలను ఆదివారం సాయంత్రం లోగా పంపాలని సిఈలను ఆదేశించారు. గడువులోగా అంచనాలను పంపని అధికారులు సోమ వారం అమరావతి సచివాలయంకు వచ్చి అంచనాలు ఎందుకు పంపలేకపోయారో సంజాయిషీ ఇచ్చుకోవలసి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు మంత్రి నిమ్మల రామానాయుడు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యవసర పనుల కింద నిధులు విడుదల చేసి, కాలవల్లో పూడిక తీత, తూడు, గుర్రపుడెక్క తొలగింపు వంటి పనులను చేయడం ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరందించగలిగామని తెలిపారు. గత 5ఏళ్ళ వైసిపి ప్రభుత్వ పాలనలో కనీస నిర్వహణ పనులు సైతం పట్టించుకోకపోవడంతో ఆయకట్టు చివరి ఎకరం వరకు నీరందక రైతులు ఇబ్బంది పడ్డారని, నేడు కూటమి ప్రభుత్వం ప్రతి ఎకరాకు సాగు నీరందించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామని స్పష్టం చేశారు. కావున అధికారులు నిర్లక్ష్యం వదిలి గడువులోగా ఇరిగేషన్ పనులకు సంబందించిన అంచనాలు సమర్పించి, సీజన్ మొదలయ్యేలోగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## 10వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థుల పట్ల ఇప్పటినుండే ప్రత్యేక శ్రద్ధ వహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు



### విద్యాధికారులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచన

మచిలీపట్నం/ప్రజాభూమి
శుక్రవారం జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యా ధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రత్యేక అధికారులతో విద్యార్థులకు చదువు నేర్పే విషయమై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను ఇదివరకు 9 వ తరగతి నుండి పదవ తరగతికి చేరుకుంటున్న విద్యార్థులకు ప్రత్యేకించి ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చామన్నారు.ఆ ప్రకారంగా పాఠశాలల ప్రత్యేక అధికారులు ప్రధానోపాధ్యాయులతో కలిసి ఈనెల నాలుగో తేదీన గ్రామాల్లో పర్యటించి 10 లేదా 20 ఇళ్లు తిరిగి అక్కడ 9వ తరగతి నుండి 10వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థులు ఉదయాన్నే 5 గంటలకు లేచి చదువుకుంటున్నారా లేదా విచారించాలని అవసరమైతే వారి తల్లిదండ్రులతో కూడా మాట్లాడి చదువుకునేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతిరోజు ఆ విద్యార్థి ఉదయమే పాఠశాలలో జరిగే పాఠాన్ని ముందుగానే చదువుకొని పాఠశాలకు వెళ్లాలని ఆ తర్వాత ఇంటికి వచ్చాక అదే పాఠాన్ని మరల ఒకసారి చదువు కుంటే బాగా అర్థమవుతుందన్నారు. ఆ విధంగా విద్యార్థులు చదువుకుంటున్నారా లేదా విచారించాలన్నారు. ఇలా ఒక నెల రోజుల పాటు విద్యార్థులు ఉదయమే లేచే అలవాటు చేసుకుంటే ఆ తర్వాత వారు అలానే చదువు కొనసాగిస్తూ ఫలితాలు బాగా వస్తాయన్నారు.ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టరేట్ నుండి సందేశాలు పంపించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఇప్పటికే 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల నుండి వారి పాఠ్యపుస్తకాలను తీసుకొని ప్రస్తుతం పదవ తరగతికి వచ్చిన విద్యార్థులకు అందజేసి వారు చదువుకునేలా చూడాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుని దగ్గర వారి తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థుల జాబితా ఉంటుందని, ఆ విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఇప్పటి నుండే సంప్రదించి చదువుకునేలా ప్రేరేపించాలన్నారు. అలా చేస్తే ఆ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులు చెందే అవకాశం ఉందన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో చదువులో వెనుకబడిన విద్యార్థులకు కనీస అభ్యాసం చెప్పేందుకు గ్రామాల్లో కొందరు వాలంటీర్లు ముందుకు వచ్చారని, వారిని మండల ప్రత్యేక అధికారులు సంప్రదించి అభినందించాలని, అటువంటి మూడవ గ్రేడ్ లో ఉన్న ఆ విద్యార్థులను మొదటి గ్రేడులోకి తీసుకుని వచ్చే విధంగా కృషి చేయాలని వాలంటీర్లను కోరాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో జిల్లా విద్యాధికారి సుబ్బారావు, ఎంఈఓ లు, మండల ప్రత్యేక అధికారులు ఉన్నత పాఠశాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## అమరావతికి కేంద్ర ఆమోదం ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు

**రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా దొరికింది: పినిశెట్టి నాగ చాయాదేవి**
**కూటమి ప్రభుత్వ కృషితోనే సాధ్యమైందని హర్షం**



కృష్ణా జిల్లా మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించడం పట్ల జనసేన పార్టీ నాయకురాలు పినిశెట్టి నాగ చాయాదేవి హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు గాను భారత ప్రధాని నరేంద్ర మోదీ కి, రాష్ట్ర పునర్నిర్మాణానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాగ చాయాదేవి మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా అమరావతి విషయంలో నెలకొన్న అనిశ్చితికి నేటితో తెరపడిందని పేర్కొన్నారు. ఐదు కోట్ల మంది ఆంధ్రుల కలల రాజధానిగా అమరావతిని నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం చూపిస్తున్న చొరవ అభినందనీయమన్నారు."అమరావతి అంటే కేవలం ఒక ప్రాంతం కాదు, అది మన రాష్ట్ర భవిష్యత్తు. రాజధానిగా అమరావతికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన గుర్తింపు ఇవ్వడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి మార్గం సుగమమైంది. పవన్ కళ్యాణ్ మొదటి నుండి అమరావతి కోసం చేసిన పోరాటం నేడు ఫలితాన్ని ఇచ్చింది."— పినిశెట్టి నాగ చాయాదేవి, జనసేన నాయకురాలురాష్ట్ర భవిష్యత్తు అయిన అమరావతి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అభివృద్ధి బాటలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ప్రకటన ముగింపులో ఆమె "జై జనసేన.. జైహింద్" అంటూ నినదించారు.

## లక్ష ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

6 న కలక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు
- RYSF రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తలు



విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :
లక్ష ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ(DYFI - RYSF- pdsu- ysr విద్యార్థి విభాగం -NSUI-ysr యువజన విభాగం-UYFI-USFI-AISA-RSU) సమితి నేతలు డిమాండ్ చేశారు.6 న కలక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలకు పిలుపునిచ్చారు.రైట్స్ ఫర్ యూత్ అండ్ స్టూడెంట్స్ ఫోరం RYSF ఆధ్వర్యంలో లక్ష ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని కోరుతూ విజయవాడ గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ నందు విద్యార్థి యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామల లక్ష్మారెడ్డి స్వాగతం పలకగా రాష్ట్ర నాయకులు పడమట నరేష్ వందన సమ ర్పణ చేశారు.ఈ సందర్భంగా ఆర్ వై ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర, ఎన్ ఎస్ యు వై రాష్ట్ర కార్యదర్శి వేముల శ్రీనివాస్, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి ఇంజారపు రాజేష్ యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు కాసాని గణేష్, సిడిపిఓ అభ్యర్థులు వసుంధర, మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో రెండు లక్షల యాభై వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేయండి. గెలిపించండి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాము. కాళీ పోస్టులను భర్తీ చేస్తామని నారా లోకేష్ గారు యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చి. మరీ లోకేష్ గారు మాట నిలబెట్టుకున్నారా..? అని ప్రశ్నించారు. అధికారం లోకి వచ్చి 22 నెలల తర్వాత ఉగాది రోజున 10,060 ఉద్యోగాలతో (జాబులు లేని) జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ట్విట్టర్ X వేదికగా ప్రకటించారు.పండుగ చేసుకోమని చెప్పడం న్యాయమా...? అన్నారు రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఎన్ని ఖాళీలు ఉన్నాయో ఎందుకు ప్రకటించడం లేదు అనీ ప్రశ్నించారు.ప్రతి ఏటా డీఎస్సీ విడుదల చేస్తామని నిరుద్యోగ యువత చదువుకోవాలని ముఖ్యమంత్రి గారు డీఎస్సీ సభలో ఘనంగా ప్రకటించారనీ, ఇప్పుడు ఫిబ్రవరి అని, మార్చి అని ఇప్పుడేమో ఏకంగా అక్టోబర్లో డీఎస్సీ నోటిఫికేషన్ అని 2,260 పోస్టులు చూపించడం ఎంతవరకూ సమంజసం అన్నారు.ఇందులో కూడా ఒక్క పిఈటీ పోస్టు లేదు, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల పరిస్థితి దయనీయం.డీఎస్సీ పోస్టులు పెంచాలి.పిఈటీ, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల పెంచాలి. స్పెషల్ డీఎస్సీ 2,260 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ పద్ధతిలో భర్తీ చేస్తామని క్యాబినెట్ ఆమోదించి జీఓ నెంబర్ 13ను విడుదల చేసింది. సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం తక్షణమే విటిని భర్తీ చేయాలి. జాబ్ క్యాలెండర్ లో మాత్రం 713 పోస్టులు చూపించారు. దీంతో నిరుద్యోగ అభ్యర్థులు గందరగోళానికి, భయాందోళనకు గురౌతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన 2260 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. లైబ్రేరియన్ పోస్టులు గత 18 సంవత్సరాల నుంచి భర్తీ చేయడం లేదు. రాష్ట్రంలో CLISC BLISc, MLISC కోర్సులు చదివిన వారు రెండు లక్షల మంది నిరుద్యోగులు లైబ్రేరియన్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నరనీ. జాబ్ క్యా లెండర్ లో 100 పోస్టులు మాత్రమే చూపించడం అభ్యర్థులను నిరాశకు గురిచేయడం కాదా.. అన్నా రు లైబ్రేరియన్ పోస్టులు పెంచాలనీ పోలీస్ శాఖలో 19,999పోస్టులు ఖాళీగా ఉన్నాయని హోంమంత్రి గారు శాసనసభలో ప్రకటించారు. జాబ్ క్యాలెండర్ లో మాత్రం కేవలం 1970 పోస్టులు చూపడం అన్యాయం. గ్రూప్ 1,2 ఉద్యోగాలు 5000 పైగా ఖాళీలు ఉంటే కేవలం 841 పోస్టులు జాబ్ క్యాలెం డర్లో పేర్కొన్నారన్నారు యూనివర్సిటీలో 4 వేలకు పైగా ఖాళీలు ఉన్నాయని విద్యాశాఖ మంత్రిగారే స్వయంగా ప్రకటించారు, జాబ్ క్యాలెండర్లో మాత్రం 1500 పోస్టులను మాత్రమే చూపటం దారు ణం, యానిమల్ హసేందరి అసిస్టెంట్, వెటర్నరీ, అసిస్టెంట్, వ్యవసాయ శాఖలో పోస్టుల ఊసే లేదు. గత ప్రభుత్వ హయాంలో, మహిళ శిశు సంక్షేమ శాఖ (CDPO ) లో ఖాళీ పోస్టుల భర్తీకి ఫైనాన్స్ క్లియ రెన్స్ వచ్చినేటి వరకు ఉద్యోగాల భర్తీ ఊసే లేదనీ అన్నారు జాబ్ క్యాలెండర్లో లో ఇంజనీరింగ్ ఉద్యో గాలు 503 చూపించారు. ఖాళీలు మాత్రం 3వేలకు పైగా ఉన్నాయి. విద్యుత్ శాఖలో ఎపి జెన్కో ట్రా న్స్కో డిస్కాం ఒక్క పోస్టు చూపించలేదు. ఏడు సంవత్సరాల నుండి నోటిఫికేషన్ కోసం అభ్యర్థులు ఎదురు చూస్తున్న పరిస్థితి. పక్క రాష్ట్రం తెలంగాణలో 46 సంవత్సరాలు వయోపరిమితి ఉన్నది. ఆంధ్ర ప్రదేశ్లో గత నాలుగు ఐదు సంవత్సరాలుగా నోటిఫికేషన్లు లేని నేపథ్యంలో నెలల వయసు తేడా తో వేలాది మంది ఉద్యోగాలకు అర్హత కోల్పోతున్నటువంటి ఘటనలు అనేకం. వయోపరిమితి అన్ని రకా ల గ్రూప్స్ పరీక్షలకు 47 సంవత్సరాలకు పెంచాలనీ అన్నారు. డీఎస్సీ కు 49 సంవత్సరాలకు పోలీస్ కానిస్టేబుల్ 35 సంవత్సరాలకు పెంచాలి. రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున వయోపరిమితి సడలింపు ఇవ్వాలి. రాష్ట్రంలో లక్షలాదిమంది నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్ కోసం ఎదురు చూశారనీ కానీ వారి ఆశలను అడిఆశలు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. కూటమి ప్రభుత్వం పై నమ్మకంతో జాబుల కోసం అప్పులు చేసి, పుస్తెలను తాకట్టు పెట్టి, తిని తినక పస్తులుండి కోచింగ్ సెంటర్లలో మగ్గిపోతున్నారు. వారికి న్యాయం జరగాలనీ అన్నారు. ఏప్రియల్ 6 న జిల్లా కలెక్టర్ కార్యాలయల వద్ద జరిగే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరారు. వైయస్సార్ యువజన విభా గం జిల్లా అధ్య క్షులు కొరివి వరా చైతన్య కుమార్, వైఎస్ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్, తూర్పు నియో జక వర్గం అధ్యక్షులు ధనుష్, sk ఇర్ఫాన్, బొడ్డు అశోక్, మణికంఠ రెడ్డి, షేక్ బాజీ, శివారెడ్డి, పడమట నరే ష్, రేమల్లి రవీంద్ర, బి.శివ నాగేంద్రబాబు,ఎన్ నవదీప్ లతోపాటు నిరుద్యోగ నాయకులు పాల్గొన్నారు.

# మందుబాబులకు భారీ షాక్..



## తాగాలంటే భయపడాల్సిందే!



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
త్వరలో మీ ఫేవరెట్ బ్రాండ్ల ధరలు చుక్కలు చూపించబోతున్నాయి. మద్యం తయారీ కంటే ప్యాకేజింగ్ ఖర్చులు తడిసి మోపెడవ్వడమే దీనికి ప్రధాన కారణంముఖ్యంగా బీర్ బాటిళ్లు, విస్కీ సీసాల తయారీకి వాడే గ్యాస్ ధరలు పెరగడంతో కంపెనీలు బెంబేలెత్తిపోతున్నాయి. ఎండలు ముదురుతున్న వేళ బీర్ల కొరత ఏర్పడే ఛాన్స్ కూడా ఉంది. అసలు ఈ ధరల పెరుగుదల వెనుక ఉన్న కారణాలు చూద్దాం..ప్యాకేజింగ్ సెగ.. గ్యాస్ కొరత సెగ:మద్యం తయారీలో ముడిసరుకు కంటే ఇప్పుడు ప్యాకేజింగ్ ఖర్చే కంపెనీలకు పెద్ద భారంగా మారింది. విస్కీ, బ్రాందీ లాంటి స్పిరిట్స్ ప్యాకేజింగ్ ఖర్చు 20% ఉంటే, బీర్ల విషయంలో ఇది ఏకంగా 40% వరకు ఉంటోంది. ఈ బాటిళ్లను తయారు చేసే గ్లాస్ ఫర్నేస్‌లు (కొలిమి) నిరంతరం మండాలంటే సహజ వాయువు (గ్యాస్) తప్పనిసరి. మన దేశం తన గ్యాస్ అవసరాల కోసం 40% వరకు ఖతార్‌పైనే ఆధారపడుతోంది. ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల గ్యాస్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడి, అది నేరుగా గాజు బాటిళ్ల ఉత్పత్తిపై దెబ్బకొడుతోంది. ఫలితంగా బాటిళ్ల తయారీ ఖర్చు భారీగా పెరిగిపోయింది.

పెరగనున్న ధరలు.. కంపెనీల డిమాండ్:ఇండియన్ మాల్ట్ విస్కీ అసోసియేషన్ అంచనా ప్రకారం, కేవలం గ్యాస్ ధరల పెరుగుదల వల్లే గాజు బాటిళ్ల ధర 15-20% పెరిగింది. దీనికి తోడు అంతర్జాతీయంగా షిప్పింగ్ ఛార్జీలు కూడా భారంగా మారాయి. దీంతో లాభాలు తగ్గకుండా చూసుకోవడానికి మద్యం కంపెనీలు ఒక్కో బ్రాండ్ మీద 10-15% ధరల పెంపును కోరుతున్నాయి. ఇక ముఖ్యంగా ప్రీమియం సెగ్మెంట్ మద్యం ధరల్లో ఈ మార్పు తక్షణమే కనిపించే అవకాశం ఉంది. అంటే, ఇకపై మీరు కొనే ప్రతి బాటిల్ లేదా పెగ్గు మీద అదనపు భారం పడటం ఖాయమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

వేసవిలో బీర్ల కొరత ముప్పు:సాధారణంగా ఏప్రిల్ నుంచి జూన్ మధ్య వేసవి తాపానికి బీర్లకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. అయితే ఈసారి గ్యాస్ లభ్యత తగ్గితే గాజు ఫర్నేస్‌లు పూర్తి సామర్థ్యంతో పని చేయలేవు. దీనివల్ల మార్కెట్‌లో బాటిళ్ల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రస్తుతం పరిశ్రమలో ఏడాదికి సుమారు 12 నుంచి 13 కోట్ల బాటిళ్ల కొరత ఇప్పటికే ఉంది. అదనంగా అల్యూమినియం ధరలు కూడా 15% పెరగడంతో బీర్ క్యాన్ల ధరలు కూడా పెరగవచ్చు. ఇక డిమాండ్ ఎక్కువగా ఉన్న పీక్ సీజన్‌లో సరఫరా తగ్గితే వినియోగదారులు తమకు నచ్చిన బ్రాండ్లు దొరక్క ఇబ్బంది పడక తప్పదు.ఈ గండం నుంచి గట్టెక్కేందుకు కొన్ని కంపెనీలు ముందస్తుగా ప్లాన్ చేస్తున్నాయి. ఉదాహరణకు 'రాడికో ఖైతాన్' వంటి కంపెనీలకు సొంత పవ ర్ ప్లాంట్లు ఉండటం వల్ల ఇంధన ధరల అస్థిరత నుంచి కొంత ఊరట లభిస్తోంది. అలాగే 'అలైడ్ బ్లెండర్స్' తమ వద్ద ఒకటిన్నర నెలలకు సరిపడా బాటిళ్ల స్టాక్ ఉందని చెబుతోంది. ఇక ఏదేమై నా, అంతర్జాతీయ పరిణామాలు చక్కబడకపోతే మాత్రం సామాన్యుడి జేబుకు చిల్లు పడటం ఖాయం. ఒకవైపు పెరుగుతున్న ఎండలు, మరోవైపు మండుతున్న మద్యం ధరలతో ఈ వేసవి మందుబాబులకు కాస్త గట్టి పరీక్షే పెట్టబోతోంది. ఏది ఏమైనా పెరుగుతున్న ధరల కారణంగా మందుబాబులు ఇప్పుడు మద్యం తాగాలం టేనే భయపడే స్టేజికి వచ్చేస్తున్నారు అనడంలో సందేహం లేదు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# ప్రజాభూమి

## జనరల్ 13

శనివారం 4, ఏప్రిల్ 2026


# భక్తిశ్రద్ధలతో క్రీస్తు శ్రమల స్మరణ.. శిలువ యాత్రలో పాల్గొన్న పేర్ని కిట్టు

- **లోకరక్షణ కోసం ప్రాణాలర్పించిన క్రీస్తు త్యాగం అజరామరం**
- **ఆర్.సి.యం చర్చిల ఆధ్వర్యంలో మిన్నంటిన ఆధ్యాత్మిక శోభ**
- **హోలీ క్రాస్ చర్చ్ నుండి పరాసుపేట వరకూ సాగిన 'వే ఆఫ్ ది క్రాస్'**

**ప్రజాభూమి బ్యూరో-కృష్ణాజిల్లా మచిలీపట్నం**

మానవాళి విమోచన కోసం ఏసుక్రీస్తు కల్వరి గిరిపై చేసిన మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ మచిలీపట్నంలో 'గుడ్ ఫ్రైడే' వేడుకలను క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని హోలీ క్రాస్ ఆర్.సి.యం చర్చ్ మరియు శారదానగర్ ఆర్.సి.యం చర్చిల ఆధ్వర్యంలో జరిగిన భారీ 'శిలువ యాత్ర'లో మచిలీపట్నం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పాల్గొని క్రీస్తుకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ, ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, క్షమాగుణం నేటి సమాజానికి దిక్సూచి అని కొనియాడారు. లోక పాపాలను కడిగివేయడానికి ఆయన పడిన శ్రమలు, చేసిన ప్రాణత్యాగం అజరామరమని పేర్కొన్నారు. ఈ శిలువ యాత్ర ఆధ్యాత్మిక చింతనతో పాటు శాంతియుత సహజీవనాన్ని చాటిచెబుతుందని ఆయన అన్నారు.పట్టణ ప్రధాన వీధుల గుండా ఘనంగా యాత్రహోలీ క్రాస్ ఆర్.సి.యం చర్చ్ ఫాదర్ బొద్దు యోహాను, శారదానగర్ ఆర్.సి.యం చర్చ్



ఫాదర్ జానీ డిక్రూజ్ నేతృత్వంలో ఈ యాత్ర అత్యంత క్రమశిక్షణతో సాగింది. భక్తులు భారీ శిలువను మోస్తూ క్రీస్తు పాటలను పాడుతూ, కన్నీటి ప్రార్థనలతో శ్రమ దినాన్ని పాటించారు.యాత్ర సాగిన మార్గం హోలీ క్రాస్ చర్చ్ నుండి ప్రారంభమైన ఈ యాత్ర కోనేరు సెంటర్, కోటవారి తోట సెంటర్, రామానాయుడు పేట, పరాసుపేట మీదుగా సాగి తిరిగి హోలీ క్రాస్ చర్చ్ వద్దకు చేరుకుంది. మార్గమధ్యంలో క్రీస్తు శిలువ వేయబడిన ఘట్టాలను భక్తులు భక్తిశ్రద్ధలతో స్మరించుకున్నారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పేర్ని కిట్టుతో పాటు వైయస్సార్సీపీ జిల్లా కోశాధికారి బందెల థామస్, నోబుల్ బేతపూడి రవి, గాజుల భగవాన్, యంద్రపాటి నాగేశ్వరరావు, కొక్కిలిగడ్డ శరత్ తదితరులు పాల్గొన్నారు. యాత్ర పొడవునా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్చి నిర్వాహకులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన క్రైస్తవ సోదరులతో బందరు వీధులన్నీ ఆధ్యాత్మిక మార్మోగాయి.

## సూక్ష్మ సేద్యంలో అగ్రస్థానంలో ఏపీ

**రాష్ట్రంలో 1.26 లక్షల హెక్టార్ల పరిధిలో సూక్ష్మ సేద్యం**

**రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపినందుకు అధికారులకు సీఎం చంద్రబాబు అభినందనలు**

**ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి**

మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించి, రికార్డు స్థాయిలో 1,26,057 హెక్టార్లను సూక్ష్మ సేద్యం పరిధిలోకి తీసుకువచ్చిన అధికారులను, సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఏపీ తర్వాత 1.05 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ సాగుతో గుజరాత్ రెండో స్థానంలో ఉందన్నారు. ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు చేసిన కృషిని కొనియాడారు. ఈ పథకాన్ని వినియోగించుకుంటున్న 1,08,143 మంది రైతులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆధునిక సాగు పద్ధతుల ద్వారా వారికి నాణ్యమైన దిగుబడి, అధిక లాభాలు రావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ముఖ్యంగా డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను అవలంభిస్తున్న రైతులకు నీటి పొదుపుతో పాటు సాగు ఖర్చు తగ్గి, ఆర్థికంగా నిలదొక్కుకుంటారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. టమాటా, ఆయిల్ పామ్, మిర్చి వంటి పంటల నుంచి పప్పు ధాన్యాల వరకు వైవిధ్యమైన పంటలు సాగు చేస్తున్న రైతాంగానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్టు అమలులో భాగంగా రూ. 1030 కోట్ల మేర సబ్సిడీని రైతులకు అందించామన్నారు. మైక్రో ఇరిగేషన్‌ను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ.. అర్హులైన ప్రతి రైతుకూ సకాలంలో సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాబోయే రోజుల్లో మరిన్ని వేల హెక్టార్లను సాగులోకి తెచ్చి, ఏపీని గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే...
## మానవాళి పాప విమోచనకు యేసు త్యాగం...



**ప్రజాభూమి ప్రతినిధి-తొండూరు**

తొండూరు మండలం బోడివారిపల్లి గ్రామంలోని చర్చిలో ఫాస్టర్ జయపాల్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వాసులకు గుడ్ ఫ్రైడే యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు.క్రైస్తవ మతంలో ఈస్టర్‌కు ముందు వచ్చే శుక్రవారం "గుడ్ ఫ్రైడే"గా పాటిస్తారు. ఈ రోజు యేసుక్రీస్తు శిలువ వేయబడి కల్వరి పర్వతంపై మరణించిన దినంగా గుర్తుంచుకుంటారు. క్రైస్తవ చరిత్ర ప్రకారం ఇది సంతోషకరమైన రోజు కాకుండా ఒక సంతాప దినంగా భావించబడుతుంది."గుడ్" అనే పదానికి మంచి అనే అర్థం ఉంది. యేసుక్రీస్తు చేసిన పవిత్ర త్యాగం ద్వారా మానవాళికి మేలు జరిగిందనే భావనతో ఈ రోజును "గుడ్ ఫ్రైడే"గా పిలుస్తారు. దీనిని హోలీ ఫ్రైడే, గ్రేట్ ఫ్రైడే, గ్రేట్ అండ్ హోలీ ఫ్రైడే, బ్లాక్ ఫ్రైడే అనే పేర్లతో కూడా పిలుస్తారు.క్రిస్మస్, ఈస్టర్‌ల మాదిరిగా ఈ రోజు ఎలాంటి సంబరాలు జరుపుకోరు. విశ్వాసులు మౌనం పాటిస్తూ చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేస్తారు. కొందరు ఉపవాసం పాటిస్తూ యేసుక్రీస్తు చేసిన త్యాగాన్ని స్మరించుకుంటారు. ఇది మానవాళి పాప విమోచన కోసం యేసు తన ప్రాణాలను అర్పించిన పవిత్ర దినంగా భావిస్తారు.ఫాస్టర్ జయపాల్ వివరించిన ప్రకారం, యేసుక్రీస్తును ఆయన శిష్యుల్లో ఒకరైన జుడాస్ ఇస్కారియోట్ మోసం చేయడంతో ఆయన అరెస్టుకు దారి తీసింది. తరువాత రోమన్ అధికారులు ఆయనను తీవ్రంగా హింసించి, తలకు ముళ్ల కిరీటం పెట్టి, కల్వరి పర్వతంపై శిలువ వేసి మరణానికి గురి చేశారు. ఈ త్యాగం ద్వారా మానవాళి పాపాలను కడిగినవాడిగా యేసును క్రైస్తవులు విశ్వసిస్తారు.గుడ్ ఫ్రైడే ఒక విషాద దినం కావడంతో "హ్యాపీ గుడ్ ఫ్రైడే" వంటి శుభాకాంక్షలు చెప్పడం కంటే మౌనంగా స్మరణ చేయడం, సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ఉత్తమమని మతపెద్దలు సూచిస్తున్నారు.

# పెదపట్నం పంచాయతీ పాలనలో ముగిసిన ఐదేళ్ల ప్రస్థానం

- **చివరి రోజూ ప్రజా సేవలోనే సర్పంచ్ గడిదేశి అనుష రాజ్**
- **సచివాలయ సిబ్బంది, గ్రామస్తులతో కలిసి పెన్షన్ల పంపిణీ**

**ప్రజాభూమి రూరల్-మచిలీపట్నం**

పెదపట్నం గ్రామ పంచాయతీ సర్పంచ్ గడిదేశి అనూష ఐదేళ్ల పరిపాలన కాలం నేటితో విజయవంతంగా ముగిసింది. తన పదవీ కాలం చివరి రోజున కూడా ఆమె అంకితభావంతో ప్రజా సేవలో గడిపారు. గురువారం గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ సొమ్మును అందజేశారు. గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా గ్రామ ప్రజల



నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేర్చగలిగానని తృప్తి వ్యక్తం చేశారు.పదవిలో ఉన్న చివరి నిమిషం వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ, పెన్షన్ పంపిణీని పర్యవేక్షించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ సిబ్బందితో కలిసి సాఫీగా పెన్షన్ల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నారు.తనకు సహకరించిన గ్రామ ప్రజలకు, వార్డు మెంబర్లకు మరియు అధికారులకు అనూష రాజ్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.కృతజ్ఞతతో సర్పంచ్ చేసిన అభివృద్ధిని శ్వేత పత్రాన్ని స్వీట్ బాక్స్ ని ప్రతి గడపకు వెళ్లి స్వయంగా ఇచ్చారు. సర్పంచ్ గత ఐదేళ్లుగా గ్రామ అభివృద్ధికి చేసిన కృషిని, ముఖ్యంగా పేదల సంక్షేమం పట్ల ఆమె చూపిన చొరవను గ్రామస్తులు కొనియాడారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, వాలంటీర్లు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర రోడ్లు, రవాణా, హైవే శాఖ సెక్రటరీతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భేటీ

- **రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణకు సహకరించాలని కోరిన మంత్రి**
- **ప్రాజెక్టుల అభివృద్ధి, విస్తరణ, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చ**
- **2025-26 సంవత్సరంలో రాష్ట్రంలో ముఖ్యమైన ప్రాజెక్టుల మంజూరు, అమలును వేగవంతం చేయాలని కోరిన మంత్రి**
- **నూతన ప్రతిపాదనలకు అనుమతులు, పెండింగ్ సమస్యలపై సానుకూలంగా స్పందించిన MoRTH సెక్రటరీ**



**ప్రజాభూమి ప్రతినిధి- ఢిల్లీ**

కేంద్రంలోని మోడీ ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం - రాష్ట్రంలోని చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సమన్వయంతో ఏపీలో ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని ఆర్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.. ఏపీలో ప్రస్తుతం జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టుల మంజూరు, విస్తరణ పనుల అమలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కేంద్ర రోడ్లు, రవాణా ం హైవే శాఖ సెక్రటరీ ఉమాశంకర్‌ను కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరడం జరిగింది.. ఢిల్లీలో కేంద్ర రోడ్లు, రవాణా మరియు హైవే శాఖ (వీసీ=ు) కార్యాలయంలో ఆ శాఖ సెక్రటరీ ఉమాశంకర్ టీ.. ఆర్ బి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం. టి. కృష్ణ బాబుతో కలిసి సమావేశం కావడం జరిగింది.. అనంతరం ఆయనకు తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేసి రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణకు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ పనులు, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సెక్రటరీతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చర్చించడం జరిగింది.. ఈ సందర్భంగా ఏపీలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని మంత్రి కోరారు.. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ఒక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి జాతీయ రహదారుల పనుల పెండింగ్ సమస్యలైన భూసేకరణ, అటవీ క్లియరెన్స్, రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తూ జాతీయ ప్రాజెక్టుల పనులు వేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తున్నామని తెలిపారు.

నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో 2 లేన్ల రహదారిని రూ. 60 కోట్లతో 4 లేన్లగా మార్చే ప్రతిపా దనకు ఆమోదం తెలపాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.. నూతన ప్రతిపాదనలకు అనుమత లు, పెండింగ్ సమస్యల పరిష్కారంపై సెక్రటరీ సానుకూలంగా స్పందించడం జరిగింది.. అదే సమయంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన పలు ముఖ్యమైన జాతీయ రహదారి ప్రాజెక్టుల మంజూరు, అమలును వేగవంతం చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబు ప్రోద్భలంతోనే రాజ్యసభలో రేణుకా చౌదరి కమరావతి వ్యాఖ్యలు

**మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**ప్రజాభూమి ప్రతినిధి-కడప**

అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలని భావించి మావిగన్ తో గ్రోత్ ఇంజిన్‌గా మార్చాలని సూచించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గురించి నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని వైయస్సార్సీపీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. కడప లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీ రీఆర్గనైజేషన్ యాక్టుకి చట్టసవరణ సందర్భంగా రాజ్యసభలో ఎంపీ రేణుకా చౌదరితో అమరావతిని కమరావతి అని మాట్లాడించడం ద్వారా చంద్రబాబు కులాల కుంపట్లు రాజేసి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నాడని, కాబట్టే ఇంతవరకు ఆ పార్టీ నాయకులు ఆమె మాటలను ఖండించలేదని స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రయోజనాల కోసం కులాలు, ప్రాంతాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్న చంద్రబాబే పెద్ద సైకో అని మండిపడ్డారు. వ్యక్తిగత స్వార్థంతో, దోపిడీ ఆలోచనలతో పనిచేస్తున్న చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనికిరాడని చెప్పారు. అమరావతి కోసం వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను పణంగా పెడుతున్న చంద్రబాబుకి మా ప్రాంత మనోభావాలతో పనిలేదా అని ప్రశ్నించారు. గతంలో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌తో ఇప్పుడు మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరుతో సంపదను దోచుకుతింటున్నాడని వివరించారు. చదరపు అడుగు నిర్మాణానికి రూ.14 వేలు ఖర్చు చేస్తూ వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమరావతి బిల్లును పార్లమెంట్‌లో పెట్టగానే రాష్ట్ర ప్రజల తలరాతలు మారిపోయినట్టే కూటమి నాయకులు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. ఇన్నాళ్లు గ్రాఫిక్స్ చూపించి అమరావతి రాజధాని టోక్యో, సింగపూర్, కొలంబో, న్యూయార్క్, లండన్ ల మాదిరిగా ప్రపంచ గుర్తింపు తెచ్చుకుంటుందని ప్రచారం చేశాడు. జిల్లాకో ఎయిర్‌పోర్టు వస్తుందని భ్రమలు కల్పించాడు. కానీ ఇప్పుడు ఇది నిరంతర ప్రక్రియ అంటూ మాటమార్చాడు.

# రాజ్యసభలో వైయస్సార్సీపీ గొంతు నొక్కే కుట్ర

- **5 నిమిషాలకే మైకు కట్ చేయడంపై చైర్మన్‌కి ఫిర్యాదు**
- **విచారణ జరపాలని కోరిన వైయస్సార్సీపీ ఎంపీల బృందం**
- **రాజధానిగా విశాఖ వద్దన్నారు.. మావిగన్‌ను పరిశీలించాలి**
- **మావిగన్ రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్ అవుతుంది**
- **తక్కువ ఖర్చుతో సత్వర అభివృద్ధి సాధ్యం**
- **ఆచరణ సాధ్యం కాని కార్యక్రమాలతో ప్రజలను మభ్యపెట్టడం ఆపాలి**
- **వేల కోట్ల అవినీతికి కేరాఫ్‌గా అమరావతిని మార్చేశాడు**
- **ఢిల్లీలో మీడియాతో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి**

**ప్రజాభూమి ప్రతినిధి- ఢిల్లీ**

రాజ్యసభ వేదికగా అమరావతికి వైయస్సార్సీపీ వ్యతిరేకం అనే తప్పుడు సందేశం పంపించే కుట్ర జరిగిందని, సభలో తాను మాట్లాడుతుండగా టైం అయిపోయిందని 5 నిమిషాలకే మైకు కట్ చేయడంపై విచారణ జరిపించాలని పార్టీ ఎంపీలతో కలిసి ఆయన రాజ్యసభ చైర్మన్‌ని కలిసి ఫిర్యాదు చేశారు. బిల్లులపై చర్చ సందర్భంగా 11 మంది సభ్యులున్న తమ పార్టీకి కనీసం 20 నిమిషాల సమయం వచ్చేదని, ఆ ప్రకారం తన స్పీచ్ ని రికార్డుల్లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. అమరావతికి వైయస్సార్సీపీ వ్యతిరేకం కాదని బిల్లులో ప్రత్యేక హోదా అంశాన్ని ఎందుకు చేర్చలేదని ప్రశ్నిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా అమరావతికి భూములిచ్చిన రైతులకు జరుగుతున్న అన్యాయాలకు సమాధానం చెప్పకుండా బిల్లును ప్రవేశపెట్టడంపైనే తాము వ్యతిరేకించామని స్పష్టం చేశారు.

అమరావతి రాజధాని నిర్మాణానికి వైయస్సార్సీపీ వ్యతిరేకం కాదు. రాజధాని ముసుగులో జరుగుతున్న విచ్చలవిడి దోపిడీకే వైయస్సార్సీపీ వ్యతిరేకం. బిల్లులో ప్రత్యేక హోదా అంశాన్ని ఎందుకు చేర్చలేదని ప్రశ్నిస్తున్నాం. అర్థవంతంగా లేని బిల్లుకే మేము వ్యతిరేకమని లోక్ సభలో చెప్పాం, రాజ్యసభలో కూడా అదే చెబుతున్నాం. రాజ్యసభలో ఏపీ రాజధాని చట్టసవరణ బిల్లుపై చర్చ సందర్భంగా వైయస్సార్సీపీ గొంతు నొక్కే కుట్ర జరిగింది. రాజ్యసభలో ఏడుగురు, లోక్‌సభలో నలుగురు సభ్యుల బలమున్న వైయస్సార్సీపీకి కేవలం 5 నిమిషాల సమయమే కేటాయించి ఇద్దరు సభ్యులే ఉన్న టీడీపీకి మాత్రం ఒక్కొక్కరు పది నిమిషాల చొప్పున మాట్లాడే అవకాశం ఇచ్చారు. అమరావతి రాజధానికి వైయస్సార్సీపీ వ్యతిరేకమనే తప్పుడు సందేశాన్ని ప్రజలకు పంపే విధంగా జరిగిన ఈ కుట్రను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. దీనిపై రాజ్యసభ చైర్మన్ గారికి వివరించడం జరిగింది. ప్రతి బిల్లుపై చర్చ జరిగేటప్పుడు మాకు కనీసం 20 నిమిషాలు సమయం ఇస్తారు. నిన్న నేను మా పార్టీ తరపున 5 నిమిషాలు మాట్లాడిన తర్వాత వెంటనే మైక్ కట్ చేసి టైం అయిపోయిందని చెప్పడం జరిగింది. ఇది చాలా దుర్మార్గం. కొందరి ప్రోద్భలంతోనే కావాలని చేశారని మాకు అనుమానాలున్నాయి. ఈ విషయాన్ని రాజ్యసభ చైర్మన్‌కి వివరించడం జరిగింది. మాకన్నా తక్కువ సభ్యులున్న బీఆర్ఎస్ పార్టీకి ఒక్కొక్కరికి 10 నిమిషాలు మాట్లాడే సమయం ఇచ్చారు. అదే విధంగా రాజ్యసభలో ఇద్దరే సభ్యులున్న తెలుగుదేశం పార్టీకి కూడా ఇద్దరూ 10 నిమిషాలు చొప్పున మాట్లాడే అవకాశం ఇచ్చారు. ప్రజల దృష్టిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అమరావతికి వ్యతిరేకమని చిత్రీకరించే కుట్రకు రాజ్యసభను వాడుకున్నారని అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో నేను మాట్లాడాల్సిన బ్యాలెన్స్ స్పీచ్ కూడా రికార్డుల్లోకి ఎక్కే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ స్పీచ్ కాపీని ఆయనకు అందజేయడం జరిగింది. దానికి ఆయన సానుకూలంగా స్పందించి అంతా టేబుల్ పై రికార్డు చేయించి అది రికార్డ్ అయ్యేటట్టుగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన రైతులకు ఇంతవరకు న్యాయం జరగలేదు. ఏడేళ్లయినా డెవలప్ చేసిన ప్లాట్లు ఇవ్వలేదు. అరకొరగా ఇచ్చినా, అవి గుంతల్లో, శ్మశానాల్లో ఉంటున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లుగా రైతులు రోజూ సీఆర్డీఏ ఆఫీసు చుట్టూ తిరిగినా వారికి న్యాయం జరగడం లేదు. ఇటీవల ఒకరైతు తన ఆవేదన చెప్పుకుంటూ మంత్రి ముందే గుండెపోటుకి గురై చనిపోయాడు. అమరావతికి భూములిచ్చిన రైతులకు రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో ఈ బిల్లులో పెట్టలేదు. దాని గురించి కొట్లాడుతున్నాం.అదేవిధంగా అమరావతి రాజధానికి ముంపు భయం ఉంది. చిన్నపాటి వర్షాలకే ఆ ప్రాంతం మునిగిపోతోంది. దానికి ఏ విధంగా పరిష్కారం చూపుతారో స్పష్టత ఇవ్వడం లేదు. దాన్ని కూడా బిల్లులో పొందు పరచాలని డిమాండ్ చేస్తున్నాం. దీంతోపాటు అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో భారీ ఎత్తున అవినీతి జరుగుతోంది. గత రెండేళ్లలో రూ. 47 వేల కోట్ల టెండర్లు ఫైనలైజ్ చేశారు. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో చదరపు అడుగు నిర్మాణం రూ. 4వేల నుంచి రూ.5 వేలకు పూర్తవుతుంటే, ఇక్కడ మాత్రం ఒక చదరపు అడుగు నిర్మాణానికి రూ. 12 వేల నుంచి రూ.14 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి పోతుందో తేలాలి. టెండర్లు పారదర్శకంగా జరగడం లేదు. ఈ అంశాలను కూడా బిల్లులో పొందుపరచాలని వైయస్సార్సీపీ డిమాండ్ చేస్తోంది. ఎంత ఏరియాలో రాజధాని నిర్మాణం చేయాలన్నది మరో ప్రధాన అంశం. భారతదేశంలో పెద్ద నగరం కలకత్తా 50 వేల ఎకరాల్లో ఉంది. దానికి సుమారు 200 సంవత్సరాలు పట్టింది. ఢిల్లీ - ఎన్సీఆర్ మొత్తం కలుపుకొంటే కూడా సుమారు 10 వేల ఎకరాల్లో ఉంది. అలాంటిది అమరావతిని లక్ష ఎకరాల్లో నిర్మించాలంటే ఆచరణ సాధ్యమేనా అని ఈ ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదు? మొదటి విడతలో భూములిచ్చిన రైతులకే ఇంతవరకు న్యాయం జరగలేదు. ఇప్పుడు మళ్లీ రెండో విడత భూసమీకరణ అంటున్నారు. ఇటువంటి అంశాలపై చర్చ జరగాలి. కల్లబొల్లి మాటలతో ప్రజలను మాయ చేసే కుట్ర జరుగుతోంది. ప్రజలకు వాస్తవాలు తెలియాలి అన్నదే వైయస్సార్సీపీ ఉద్దేశం. లోక్ సభలో ఏ విధంగా మా పార్టీ గొంతు వినిపించామో అదేవిధంగా రాజ్యసభలో ఇంకా కూలంకషంగా చెప్పాలనుకుంటే మా గొంతు నొక్కే కార్యక్రమం చేశారు. ఈ అంశాలన్నీ కూడా రాజ్యసభ చైర్మన్ గారికి చెప్పడం జరిగింది.గ్యాలరీలో కూర్చున్న సభ్యుల ఫోటోలు టెలికాస్ట్ చేసే పద్ధతి ఇది వరకు ఎక్కడా లేదు. గ్యాలరీలో ఉన్న ఎవరినీ సభ జరుగుతుండగా చూపించరు. కానీ గ్యాలరీలో కూర్చున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, మంత్రులు, ఎంపీలను చూపించారు. ఒక తెలుగు పేపర్ లో వారంతా కూర్చున్న ఫోటో బ్యానర్ ఐటమ్ గా పబ్లిష్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ కార్యక్రమంపై కూడా విచారణ చేయాలని, అలా టెలికాస్ట్ చేయడానికి నిబంధనలుంటే తెలియజేయాలని కోరడం జరిగింది.

అధికారంలో ఉన్న ఏడేళ్లలో చంద్రబాబు రాజధానిని సరిగ్గా మొదలు పెట్టనే లేదు. లక్ష ఎకరాల డెవలప్‌మెంట్‌కే రూ. 2 లక్షల కోట్లు కావాలంటున్నారు. అన్ని నిధులు వెచ్చించే స్థోమత రాష్ట్రానికి ఉందా అని ఎందుకు ఆలోచించడం లేదు? విశాఖ రాజధానికి కూటమి ప్రభుత్వం సానుకూలంగా లేదు కాబట్టి మరో ప్రత్యామ్నాయం సూచించాం. లక్షల కోట్లు వెచ్చించే కన్నా మావిగన్ ప్రపోజల్‌ను పరిశీలించాలని వైయస్ జగన్ గారు ప్రభుత్వానికి సూచించారు. కేవలం రూ. 5 వేల నుంచి రూ.10 వేల కోట్లతోనే సత్వర అభివృద్ధి చేయొచ్చని చెప్పారు. మావిగన్ రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్ అవుతుందని చెబుతుంటే పరిశీలించకుండా ఆచరణ సాధ్యం కాని కార్యక్రమాలతో రాష్ట్రానికి రాజధానే లేకుండా చేస్తున్నారు. అమరావతి రాజధాని కారణంగానే వైయస్సార్సీపీ గత ఎన్నికల్లో ఓడిపోయిందనే ప్రచారం సిగ్గుచేటు. ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును రాజధానికి ముడిపెట్టడం సమంజసం కాదు. 2019 ఎన్నికల్లో అమరావతి నినాదంతో ఎన్నికలకు వెళ్లిన లోకేష్ ఓడిపోలేదా.

కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకి ఇచ్చిన అఫిడవిట్‌లో రాజధాని అనేది రాష్ట్ర పరిధిలోని అంశమని స్పష్టంగా చెప్పిన తర్వాత కూడా ఉన్నట్టుండి చట్టం చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? అమరావతి రాజధాని పేరుతో జరుగుతున్న విచ్చలవిడి దోపిడీ గురించి ప్రజల్లో అనుమానాలున్నాయి. భూములిచ్చిన రైతులకు ఒక్కరికీ కూడా అభివృద్ధి చేసిన ప్లాట్లు పంపిణీ చేయలేదు. వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే చట్టబద్ధత అంశాన్ని తెరపైకి తెచ్చారు. కానీ ఇందులో ప్రత్యేక హోదా అంశం ఎందుకు చేర్చలేదో సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలి. అసెంబ్లీ తీర్మానం పేరిట వైయస్ జగన్ ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. కానీ మండలిలో వైయస్సార్సీపీ సభ్యులున్నారన్న భయంతో చర్చకు ముందుకు రాలేదు. విజనరీనని చెప్పుకునే చంద్రబాబు అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి గురించి ఆలోచించకుండా అమరావతి కోసం మిగతా ప్రాంతాలపై వివక్ష చూపుతున్నారని"వైసీపీ ఎంపీలు పలువురు అన్నారు.